# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 24 | సంచిక : 56 | ది.26-4-2025 | విజయవాడ | శనివారం | పేజీలు : 8 | వెల : రూ.1/-














ఇచ్చిన హామీ నిలబెట్టుకుంటూ....



## మత్స్యకారుల సేవలో

**వేట నిషేధకాల భృతి రూ.10,000 నుంచి రూ.20,000లకు పెంపు**

## గంగపుత్రులకు వేట నిషేధకాల భృతి పంపిణీ కార్యక్రమం

## 'మత్స్యకారుల సేవలో' పథకానికి

గౌరవ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి

## శ్రీ నారా చంద్రబాబునాయుడు గారిచే శ్రీకారం

**తేదీ**
26/04/2025

**వేదిక :** బుడగట్లపాలెం బీచ్,
ఎచ్చెర్ల మండలం, శ్రీకాకుళం జిల్లా

ప్రతి ఏటా 2 నెలల పాటు ఉండే చేపల వేట నిషేధ కాలంలో మత్స్యకార కుటుంబాల జీవనం కోసం ఇచ్చే భృతిని రెట్టింపు చేస్తానని శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు మాటిచ్చారు. ఆ మాటను నిలబెట్టుకుంటూ రూ. 10 వేల నుంచి రూ. 20 వేలకు పెంచిన భృతిని స్వయంగా పంపిణీ చేస్తారు.

రూ.258.356 కోట్లు నిధులు ముందుగానే విడుదల

నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో రూ.20 వేలు చొప్పున జమ

మొత్తంగా 1,29,178 మంది మత్స్యకారులకు లబ్ధి





# మలేరియా అంతం మనతోనే..




**కాకినాడ,ఏప్రిల్ 25 (వార్తాప్రభ) :** శ్రీ పద్మారామ్ ఎల్ఎంఎఫ్ క్లబ్ అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ శ్రీ పద్మారావు ఎల్ ఎంఎఫ్ క్లబ్ అధ్యక్షులు తెలగాని వీరభద్రరావు అధ్యక్షతన శుక్రవారం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా ప్రజల్లో మలేరియా మీద అవగాహన కల్పించడం కోసం స్థానిక రామారావు పేట కుళాయి చెరువు వద్ద ర్యాలీ నిర్వహించారు.మలేయా మీద అవగాహన కూడా కల్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెంకే గోవిందరరాజు జిల్లా గవర్నర్ 106 విశిష్ట అతిథులుగా ఐ పి డి ,దక్షిణాది రాష్ట్రాల కోశాధికారి ఆలయ వనుం శ్రీనివాసరావు విచ్చేసిన మాట్లాడుతూ మలేరియా పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఇంటి చుట్టూ దోమలు పెరగకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.సౌత్ మల్టిపుల్ కౌన్సిల్ ట్రెజరర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ మలేరియా వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని మలేరియా దోమల వల్ల ఎక్కువగా వ్యాపించే అవకాశం ఉంది కాబట్టి ప్రతి ఒక్కరు దోమ తెరలు వాడాలి అని ఇంటి చుట్టూ శుభ్రంగా ఉంచుకోవాలని ముఖ్యంగా దోమలు వ్యాప్తి చెందకుండా చూసుకున్నప్పుడే మలేరియా అంతం మనతోనే అనే అంతం నినాదంతో అందరిలోనూ మార్పు వస్తే మలేరియా అంతమవుతుందన్నారు. ప్రెసిడెంట్ తెలంగాణ వీరభద్ర రావు మాట్లాడుతూ మలేరియా ఆడ అనాఫిలిస్ దోమ వల్ల వచ్చే అవకాశం ఉంది కాబట్టి ముందుగా దోమల్ని లార్వా దేశంలోనే మనం అదుపు చేయగలిగితే మలేరియాను అదుపు చేయవచ్చు.ముఖ్యంగా నీరు నిల్వ ఉండకుండా చూడాలి చెరువుల్లోను గంబుజా ఫిష్ చేపలను పెంచాలన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పెంకే గోవింద రాజులు విశిష్ట అధితులుగా వనుం శ్రీనివాసరావు, డిస్టిక్ క్యాబినెట్ సెక్రటరీ పెంకే శివకుమార్, డిస్ట్రిక్ట్ క్యాబినెట్ ట్రెజరర్ వై ఏ కిరణ్ కుమార్, డిస్ట్రిక్ట్ మన్యం దుర్గా సుభద్ర ,క్లబ్ పద్మారావు వైస్ ప్రెసిడెంట్ కాకరాపల్లి వెంకట శ్రీనివాస్ ,మేం సైతం మీకోసం ప్రెసిడెంట్ ఎం వి వి.గణేష్ తదితర క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# ఈఏపీసెట్ కు 3,58,017 దరఖాస్తులు



**కాకినాడ, ఏప్రిల్ 25 (వార్తాప్రభ) :** రాష్ట్ర ఉన్నత విద్యామండలి నేతృత్వంలో జెఎన్టియుకె ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఆంధ్రప్రదేశ్ ఇంజనీరింగ్, అగ్రికల్చర్ , ఫార్మశీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఏపి ఈఏపి సెట్)-2025 ఆన్లైన్ ప్రవేశ పరీక్షకు అపరాధ రుసుం లేకుండా ఈనెల 24వ తేదీ గురువారంతో దరఖాస్తు చేసుకునేందుకు గడువు ముగిసిందని ఏపి ఈఏపి సెట్-2025 ఛైర్మన్, జెఎన్టియుకె ఉపకులపతి సిఎస్ఆర్కె ప్రసాద్ తెలిపారు. ఈ ప్రవేశ పరీక్షకు అపరాధ రుసుం లేకుండా గురువారం వరకు 3,58,017 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నట్లు ఆయన వివరించారు. ఇంజనీరింగ్ విభాగానికి 2,77,507 మంది దరఖాస్తు చేసుకోగా, అగ్రికల్చర్, ఫార్మశీ విభాగానికి 79,610 మంది దరఖాస్తు చేసుకున్నారని, రెండు విభాగాలకు 900మంది దరఖాస్తు చేసుకున్నారన్నారు. ఈఏపి సెట్ పరీక్షకు దరఖాస్తు చేసుకోని విద్యార్థులు https://cets.apsche.ap.gov.in వెబ్సైట్ ద్వారా ఆన్లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలని, విద్యార్థులు రూ.1000 అపరాధ రుసుంతో మే 1వ తేదీ వరకు, రూ.2000 అపరాధ రుసుంతో మే 7వ తేదీ వరకు, రూ.4వేలు అపరాధ రుసుంతో మే 12వ తేదీ వరకు, రూ.10వేలు అపరాధ రుసుంతో మే 16వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చునని కన్వీనర్ వీవీ సుబ్బారావు తెలిపారు. విద్యార్థులు తమ దరఖాస్తులో ఏదైనా సమాచారాన్ని తప్పుగా పూరించినట్లయితే వారు ఈఏపి సెట్ హెల్ప్ లైన్ సెంటర్ను సంప్రదిస్తే మే 6వ తేదీ నుండి మే 8వ తేదీ వరకు సవరించుకునేందుకు అవకాశం కల్పిస్తామన్నారు. విద్యార్థులు తమ హాల్ టికెట్లను మే 12వ తేదీ నుండి ఏపి ఈఏపి సెట్ వెబ్సైట్ తోపాటు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన 'మనమిత్ర' వాట్సాప్ ద్వారా డౌన్లోడ్ చేసుకోవచ్చునన్నారు. విద్యార్థులకు ఎటువంటి సందేహాలు ఉన్నా 0884-2359599, 0884-2342499 ఫోన్ నెంబర్ల ద్వారా గాని,హెల్ప్ డెస్క్ మెయిల్ ఐడి ద్వారా సంప్రదించవచ్చునని కన్వీనర్ తెలిపారు.

# మంత్రి సేవలు ఆనందదాయకం



**నూజివీడు,ఏప్రిల్ 25 (వార్తాప్రభ) :** యనమండల గ్రామపంచాయతీ నుండి రేగుంట మీదగా బోరవంచ వరకు వేసిన తారు రోడ్డు కు సంబంధించి ఎన్ఎస్పి కెనాల్ వంతెనలు ఏర్పాటు చేయకపోవడంతో అటువైపుగా ప్రయాణం చేస్తున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్న విషయాన్ని మంత్రి పార్థసారథి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన మంత్రి ఎన్ఎస్పి కెనాల్ వంతెనలు ఏర్పాటుకు మూడు కోట్ల పై చిలుకతో శంకుస్థాపన చేశారు. ప్రజల క్షేమమే తన క్షేమంగా భావించి ఎటువంటి వివక్షత చూపించకుండా వెంటనే శాంక్షన్ చేయించి శంకుస్థాపన చేయటం చాలా ఆనందదాయకమని యనమండల గ్రామ ప్రజలు రేగుంట గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు రానున్న తరాలకు మంత్రి సారథి ఆదర్శంగా నిలుస్తారని రేగుంట గ్రామ జనసేన నాయకులు మోచర్ల ఎలీషా రావు మండల పార్టీ అధ్యక్షులు యర్రం శెట్టి రాము తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామం ఏర్పడి తరాలు గడుస్తున్న ఎవరు గ్రామాన్ని పట్టించుకున్న పరిస్థితి లేదు అని అన్నారు మంత్రి పార్థసారథి వచ్చాక గ్రామాల్లో అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని సారథి సారథ్యంలోనే గ్రామ అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఈ ప్రజా దర్బార్.... కాగిత కృష్ణ ప్రసాద్....





**కృత్తివెన్ను,ఏప్రిల్ 25 (వార్తాప్రభ) :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఈ ప్రజా దర్బార్ అని స్థానిక ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. పెడన నియోజకవర్గం లోని కృత్తివెన్ను మండలంలో టిడిపి గ్రీవెన్స్ డే సందర్భంగా బంటుమిల్లి మార్కెట్ యార్డ్ చైర్మన్ ఒడుగు తులసీరావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా ఎమ్మెల్యే పాల్గొని అర్జీదారుల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... నియోజకవర్గంలో ఉండే సమస్యలను తక్షణ పరిష్కారం కోసం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. ప్రతి సమస్యను జిల్లా అధికారుల సమక్షంలో పరిష్కరిస్తామని, గత ప్రభుత్వంలో భూసమస్యలు విపరీతంగా పెరిగిపోయాయని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజావేదికలో ఎక్కువగా భూసమస్యలు, ఇళ్ల పట్టాలు, పింఛన్లు, టిడ్కో గృహాలు, రహదారులు, తాగునీరు తదితర సమస్యలకు చెందిన అర్జీలు వచ్చాయని ఆయన తెలిపారు. వచ్చిన అర్జీల్లో కొందరి సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ ఒడుగు తులసిరావు టిడిపి ప్రధాన కార్యదర్శి పిన్నింటి రత్తయ్య జిల్లా కార్యదర్శి కూనసాని చిన్న డీసీ చైర్మన్ నెక్కంటి విజయ భాస్కరరావు, చేకూరి వెంకట్రావు మాజీ నీటి సంఘం అధ్యక్షుడు నడకుదుటి ఆంజనేయులు జనసేన మండల అధ్యక్షుడు తిరుమని రామాంజనేయులు కొమల్లపూడి నీటి సంఘం అధ్యక్షులు కు నసాని శ్రీను కొండ కొల్లాటి సత్యనారాయణ, సురగాని బ్రహ్మం పెదబాబు మరియు కూటమి నాయకులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు....

# మడక గ్రామంలో మట్టి పరీక్ష వారోత్సవాలు



**పెడన,ఏప్రిల్ 25 (వార్తాప్రభ) :** కృష్ణా జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మనోహర్ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ సేంద్రియ వ్యవసాయ అధికారి కె పార్థసారథి తో కలిసి పెడన మండల పరిధిలోని మడక గ్రామంలో రైతుల పొలంలో మట్టి నమూనాల సేకరణ పైశుక్రవారం అవగాహన కార్యక్రమం జరిగింది. మట్టి నమూనాల సేకరణ విధానాన్ని పరిశీలించడం జరిగినది. ఈసందర్భంగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మాట్లాడుతూ పెడన మండలంలోని 18 రైతు సేవ కేంద్రాల పరిధిలోని రైతుల పొలంలోని 1172 మట్టి నమూనాలను సేకరించి పరీక్షించి ఫలితాలను జూన్ నెల నాటికి అందజేసి రైతులకు తగు సాయ సూచనలు అందజేయడం జరుగుతుందని ప్రతి రైతు విధిగా భూసార పరీక్షలు చేయించుకొని ప్రయోగశాల ఫలితములు ఆధారంగా పోషక ఎరువులు వాడటం ద్వారా సాగు ఖర్చులు తగ్గించుకోవచ్చని తెలిపారు, ఈ కార్యక్రమంలో మచిలీపట్నం ఏ డి ఏ ఎన్ రమా దేవి డి ఆర్ సి ఏ డి ఏ కె శ్రీనివాసరావు టెక్నికల్ ఏవో గీత దేవి పెడన ఏ వో నూరున్నిసా ఏఈవో లు వీఏఏ లు మడక గ్రామ రైతులు పాల్గొన్నారు..

# ఎంపీ ని కలిసిన గరిమెళ్ళ



**విస్సన్నపేట,ఏప్రిల్ 25 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో కొన్ని సమస్యలపై టిడిపి సీనియర్ నాయకులు తిరువూరు ఏఎంసీ మాజీ డైరెక్టర్ గరిమెళ్ళ లోకేశ్వరరావు ఎంపి కేసినేని (చిన్ని) శివనాద్ ను కలవటం జరిగింది.

# పదో పరీక్ష ఫలితాల్లో మెరిసిన విద్యార్థులకు 20,232 నగదు ప్రోత్సాహం...



**హనుమాన్ జంక్షన్,ఏప్రిల్ 25 (వార్తాప్రభ) :** పదో తరగతి (ఎస్ ఎస్ సి-2025 ) పరీక్ష ఫలితాల్లో గన్నవరం నియోజకవర్గ స్థాయిలో మొదటి రెండు స్థానాలు సాధించిన వాణి విద్యానికేతన్ స్కూల్ విద్యార్థులకు వీరవల్లి గ్రామ నాయకులు కలపాల శ్రీధర్ (రాజబాబు) శ్రీ శైలజ దంపతులు ఘనంగా సత్కారించారు. 590/600 మార్కులు సాధించి నియోజవర్గ మొదటి స్థానం సాధించిన షేక్ జలీలహ్, 569/600 మార్కులు సాధించి నియోజకవర్గ ద్వితీయ స్థానం సాధించిన శ్రావ్యశ్రీ లను వారి తల్లిదండ్రులను పుష్పగుచ్చాలు అందజేసి శాలువాలతో ఘనంగా సత్కారించారు. ఇద్దరు విద్యార్థులకు ఒక్కరికి రూ. 10,116/- నగదు మొత్తం 20,232 రూపాయలు అందజేశారు. విద్యార్థులు ఇంతటి ఘన విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించిన స్కూల్ కరస్పాండెంట్ నందిగం రవికుమార్ ను సత్కారించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గ్రామ అభివృద్ధి కమీటి ఛైర్మన్ గుండపనేని ఉమావరప్రసాద్ , మాజీ సర్పంచులు నందమూరి కృష్ణప్రసాద్, పిల్లా రామరావు , ఉప సర్పంచ్ లంక అజయ్ ఎంపిటీసీ అమృతపల్లి సూర్యనారాయణ, మండాది రవీంద్ర కలపాల నాని బాబు లంక వెంకటేశ్వరరావు పలువురు ప్రముఖులు హాజరై విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గ్రామప్రముఖలతో కలిసి విద్యార్థులు , కరస్పాండెంట్ కలిసి కేక్ కట్ చేశారు . అనంతరం కలపాల శ్రీధర్ మాట్లాడుతూ ఇటీవల వెల్లడించిన పదో తరగతి ఫలితాల్లో గన్నవరం నియోజవర్గ స్థాయిలో చదువుల్లో అత్యుత్తమ ప్రతీభ కనబరిచడం వీరవల్లి గ్రామానికే గర్వకారణం అన్నారు.ఇదే స్ఫూర్తిగా భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు సాధించాలని ఆకాంక్షించారు. గ్రామ ప్రముఖులు మాట్లాడుతూ అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో ఉత్తమమైన బోధన విధానాలను అవలంబించడం ద్వారా ఉత్తమ ఫలితాలు సాధించవచ్చునని వాణి విద్యానికేతన్ స్కూల్ విద్యార్థులు నిరూపించారని కొనియాడారు. అనంతరం వాణి విద్యానికేతన్ కరస్పాండెంట్ నందిగం రవికుమార్ మాట్లాడుత తాము అనుసరిస్తున్న విద్యా ప్రమాణాలే ఇంత మంచి ఫలితాలు సాధించడానికి కారణమని సహకరించిన ఉపాధ్యాయులు, తల్లిదండులు, విద్యార్థులకు ధన్యవాదాలు చెప్పారు. తొలి రోజు నుంచి కష్టపడి చదవడం, ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్ ప్రోత్సాహం, మార్గదర్శకం, ప్రణాళికతో చదవడం వల్లే అత్యధిక మార్కులు సాధించినట్లు విద్యార్థులు తెలిపారు.

# సుంకొల్లు గ్రామంలో ఎక్సైజ్ అధికారుల దాడులు



**నూజివీడు,ఏప్రిల్ 25 (వార్తాప్రభ) :** నూజివీడు మండలం, సుంకొల్లు గ్రామంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ జిల్లా డిప్యూటీ కమిషనర్ బి శ్రీలత, జిల్లా అసిస్టెంట్ కమిషనర్ కె నాగ ప్రభు కుమార్, జిల్లా అధికారి ఏ ఆవులయ్య ఆదేశాల మేరకు దాడులు నిర్వహించినట్లు నూజివీడు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ మస్తానయ్య తెలిపారు. గ్రామంలో నాటు సారా విక్రయిస్తున్న కొనకాల వెంకటరమణ అనే మహిళను అదుపులోకి తీసుకొని ఐదు లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. సదరు మహిళలకు నాటు సారా సరఫరా చేస్తున్న అదే గ్రామానికి చెందిన పామర్తి రమాదేవి అనే మహిళపై కూడా కేసు నమోదు చేసినట్లు మస్తానయ్య తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నాటు సారా నియంత్రణకు నూతనంగా ప్రవేశపెట్టిన నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా నాటు సారా తయారీ, అమ్మకాలు జరుగుతున్న గ్రామాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు నాటు సారాను అరికట్టడానికి ప్రత్యేక దాడులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా నూజివీడు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని చాట్రాయి, ముసునూరు, ఆగిరిపల్లి, నూజివీడు మండలాల్లో బెల్ట్ షాపులు నిర్వహించే వారిపై, నాటు సారా అమ్మకాలు తయారు చేస్తున్న వారిపై ప్రజలు ఈ నెంబర్కు 9440902462 సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. నాటు సారా తయారీ నేరమని, అక్రమంగా నాటు సారా తయారు చేసే వారికి బెల్లం సరఫరా చేసే వారిపై, బెల్లపు ఊట నిల్వ ఉంచిన యజమానుల పైన కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుందని సిఐ మస్తానయ్య హెచ్చరించారు. ఈనాడులో నూజివీడు ప్రొవిషన్ అండ్ ఎక్సైజ్ ఎస్సైలు వై ఈశ్వరరావు, ఎం ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

# కలంకారీ క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రాం అమలు పై సమీక్ష



**పెడన,ఏప్రిల్ 25 (వార్తాప్రభ) :** పెడన పట్టణంలో కలంకారీ క్లస్టర్ ఏర్పాటు కు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ కలెక్టర్ డీకే బాలాజీ సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డువేణుగోపాలరావు పరిశ్రమల అధికారి వెంకట్రావు క్లస్టర్ డెవలప్మెంట్ అధ్యక్షుడు బళ్ల ప్రసాద్ కార్యదర్శి జంపాన దీక్షా శ్రీనివాస్ తదితర అధికారులతో కలిసి కలెక్టర్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఇటీవల క్లస్టర్ డెవలప్మెంట్ సభ్యులు రాజస్థాన్ రాష్ట్రంలో జైపూర్ బగ్రూ తదితర ప్రాంతాల్లో పర్యటించి అక్కడ జరుగుతున్న పనితీరును సాంకేతిక నిపుణులు అశ్వినీ ఖుష్ కుమార్ లు కలెక్టర్ ప్రజెంటేషన్ రూపంలో వివరించారు. ఈ నేపథ్యంలో కలంకారి పరిశ్రమలో యాంత్రికరణ అమలు చేయడం విషయంలో సాధ్యసాధ్యాలను పరిశీలించవలసిందిగా అధికారులకు కలెక్టర్ సూచించారు అలాగే క్లస్టర్ అమలు కోసం కావాల్సిన భవనాలు,స్థలాలు కేటాయింపుల అనుమతులను త్వరగా పూర్తి చెయ్యాలని కలెక్టర్ అధికారులకు సూచించారు

# సింగన్నగూడెంలోని పురాతన శివాలయం పునఃనిర్మాణానికి లక్ష రూపాయలు విరాళం అందజేసిన 'ఆళ్ళ' దంపతులు



**హనుమాన్ జంక్షన్,ఏప్రిల్ 25 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా, బాపులపాడు మండలం, రంగన్నగూడెం శివారు సింగన్నగూడెం గ్రామంలో 300 సంవత్సరాల క్రితం శ్రీ గంగాపార్వతీ సమేత శ్రీ సోమేశ్వర స్వామివార్ల దేవస్థానం (శివాలయం) ఆనాటి జమిందార్లు నిర్మించటం జరిగింది. ఈ దేవాలయం ప్రస్తుతం వీరవల్లి-వట్టిగుడిపాడు ఆర్ & బి రోడ్డు పక్కన శిధిలావస్థలో పల్లపుభూమిలో ఉన్న నేపథ్యంలో సింగన్నగూడెం గ్రామస్థులు రాజకీయాలకు అతీతంగా పునఃనిర్మాణ కమిటీని ఏర్పాటు చేసుకుని దానిని అభివృద్ధి చేయటానికి ఒక సంవత్సరం క్రితం ప్రారంభించి విశేషంగా కృషి చేస్తున్నారు. ఈరోజు ఉదయం రంగన్నగూడెం గ్రామ ప్రముఖులు,ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, మాజీ సర్పంచ్ మణికృష్ణ దంపతులు దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు తీసుకుని అనంతరం లక్ష రూపాయల విరాళాన్ని పునఃనిర్మాణ కమిటీ అధ్యక్షులు కొట్టే రాజకోటేశ్వరరావు, గ్రామ సర్పంచ్ కసుకుర్తి రంగామణి, ఉప సర్పంచ్ బెజవాడ వెంకట కృష్ణారావు, రంగన్నగూడెం నీటి సంఘం ఉపాధ్యక్షులు బత్తులు సాంబశివరావు ల సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా నిర్మాణ కమిటీ సభ్యులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావుతో మాట్లాడుతూ 300 సం.ల క్రితం నిర్మించిన ఈ శివాలయానికి అప్పటి జమిందార్లు 60 సెంట్ల స్థలాన్ని అర్చకులకు య.13.00 ల వ్యవసాయ భూమిని దానంగా ఇచ్చారని, ప్రస్తుతం ఈ దేవాలయాన్ని శ్రీశైలం దేవస్థానం స్థపతిద్వారా పునః నిర్మాణానికి శాస్త్రోక్తంగా ప్లాను ఆమోదించి రు.54 లక్షల ఎస్టిమేట్ తో పనులు మొదలు పెట్టామని ఇప్పటివరకు 40 శాతం మాత్రమే నిర్మాణం పనులు పూర్తయ్యాయని ఈ ప్రాంతంలోని ప్రజా ప్రతినిధులు, దాతలు చాలావరకు సహకారం అందిస్తున్నారని, ఇంకా ఈ నిర్మాణం పూర్తవటానికి దాతలు, పారిశ్రామికవేత్తలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు బత్తుల రామమోహనరావు, పర్వతనేని రాజబాబు, పల్లగాని వీరాంజనేయులు, కసుకుర్తి అర్జునరావు, గాలి రాకడరాజు, మరీదు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన ఎంపీ ఏ ద్వితీయ సంవత్సరం ప్రాయోగిక పరీక్షలు.



**అవనిగడ్డ,ఏప్రిల్ 25 (వార్తాప్రభ) :** పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం శ్రీ సిద్ధేంద్రయోగి కూచిపూడి కళా పీఠం కూచిపూడి నందు ఎం పి ఏ ద్వితీయ సంవత్సరం నాలుగవ సెమిస్టర్ ప్రాయోగిక పరీక్షలు శుక్రవారంతో ముగిశాయి ఈ పరీక్షలకు పరీక్షకులుగా నాట్యాచార్య ఏలేశ్వరుపు వెంకటేశ్వర్లు, డాక్టర్ వేదాంతం రాదేశ్యం వ్యవహరించారు.నృత్య రూపకల్పన మరియు నట్టువాంగం పై పరీక్షలు నిర్వహించగా చీఫ్ సూపరింటెండెంట్ గా డాక్టర్ చింతా రవి బాలక్రిష్ణ వ్యవహరించారు. మొత్తం పదిహేడు మంది విద్యార్థులు హజరయ్యారు.

# మే 14న శ్రీకృష్ణదేవరాయ మహోత్సవం..

- మే 10-14 తేదీల్లో శ్రీకాకుళేశ్వర స్వామి వారి వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవాలు.
- కరపత్రాలు ఆవిష్కరించిన ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్.



**అవనిగడ్డ,ఏప్రిల్ 25 (వార్తాప్రభ) :** శ్రీకృష్ణదేవరాయ మహోత్సవం మే 14వ తేదీ ఆంధ్రుల తొలి రాజధాని శ్రీకాకుళంలో ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. శుక్రవారం అవనిగడ్డలోని తమ కార్యాలయంలో దేవాదాయ శాఖ అధికారులతో కలిసి మహోత్సవాల కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఘంటసాల మండలం శ్రీకాకుళంలో మే నెల 10-14 తేదీల్లో శ్రీకాకుళేశ్వర స్వామి వారి దేవస్థానంలో కళ్యాణ బ్రహ్మోత్సవాలు, 14వ తేదీ శ్రీకృష్ణదేవరాయ మహోత్సవాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆంధ్రుల తొలి రాజధానిగా గుర్తింపు కలిగిన శ్రీకాకుళం గ్రామంలో ఆంధ్ర జాతి పేరుతో శ్రీ ఆంధ్ర మహావిష్ణువు స్వయంభువై వెలసి ఉన్న శ్రీకాకుళేశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రీకృష్ణదేవరాయ ప్రభువు ఆముక్తమాల్యదా గ్రంథ రచన చేయడం ద్వారా ఈ దేవస్థాన ప్రాముఖ్యతను ద్విగుణీకృతం చేశారన్నారు. ఇంతటి మహోన్నత చరిత్ర కలిగిన దేవస్థానంలో జరిగే శ్రీకృష్ణదేవ రాయ మహోత్సవాలను ప్రతి ఒక్కరూ విచ్చేసి విజయవంతం చేయాలని ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ పిలుపునిచ్చారు. ఉత్సవాలను పురస్కరించుకొని దేవస్థానం వద్ద ఆధ్యాత్మిక, సాంస్కృతిక, సాహిత్య కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, దేవదాయ శాఖ డిప్యూటీ కమిషనర్, చల్లపల్లి ఎస్టేట్ దేవాలయాల ఈఓ దాసరి శ్రీరామ వరప్రసాదరావు, ఆలయ సూపరింటెండెంట్ అచ్యుత మధుసూధనరావు, బర్మా ప్రసాద్, తోట చెన్నకేశవ, పయ్యావుల నాగరాజు పాల్గొన్నారు.

# విద్యార్థులను అభినందించిన ఉప ముఖ్యమంత్రి



**పిఠాపురం,ఏప్రిల్ 25 (వార్తాప్రభ) :** కాకినాడ పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన కాకినాడకు చెందిన ఎల్ల నేహాంజని(600), గొల్లప్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన తోట పుష్పాంజలి (594) ను శుక్రవారం పిఠాపురం రథాలపేటలోని అంబేడ్కర్ సామాజిక భవనంలో ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.



ఎన్టీఆర్ జిల్లా, మైలవరం మండల పరిధిలోని పొందుగల, ఆ గ్రామ శివారు పూరగుట్ట ఇంకా తదితర ప్రాంతాలలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో ఏర్పాటు చేసిన నీటి తొట్టెలలో దాహార్తిని తీర్చుకుంటున్న గేదలు, ఆవులు,మేకలు మరియు గొర్రెలు ఇతర జీవాలు. వేసవి ఉష్ణోగ్రతలు పెరిగిపోవడంతో కొన్ని చెరువు లు పూర్తిగా ఎండిపోయాయి. ప్రభుత్వం ఉపాధి హామీ పథకం కింద ఏర్పాటుచేసిన నీటి తొట్టెలు పశువులు, జీవాలకు ఎంతగానో దోహదపడుతున్నాయి.

-మైలవరం,ఏప్రిల్ 25 (వార్తాప్రభ) :

# అగ్ని ప్రమాద బాధితుడు కి దుస్తులు, దుప్పట్లు, వంట సామాగ్రి,నగదు అందజేత



**ఆగిరిపల్లి, ఏప్రిల్ 25 (వార్తాప్రభ) :** శోభనాపురం గ్రామంలో ఇటీవల ఇల్లు దగ్ధమైన మానికల జమలయ్య కి అట్లూరి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఈరోజు రైస్ బ్యాగ్, వంట పాత్రలు, ఆ కుటుంబానికి అవసరమైన దుస్తులు, దుప్పట్లు వితరణ చేయడం జరిగినది. వీటితో పాటు రెండు వేల రూపాయల ఆర్థిక సాయం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో నక్కనబోయిన వేణు , ఉప్పు వెంకటేశ్వరరావు , నలజాల హరిబాబు ,నిమ్మగడ్డ తాత రావు ,దాసరి రాంప్రసాద్ , తదితరులు పాల్గొనడం జరిగినది.



ప్రసిద్ధి గాంచిన విజయవాడ డా. ఎన్.టి.ఆర్.ఆరోగ్య విశ్వ విద్యాలయం నూతన వైస్ ఛాన్సలర్ గా భాధ్యతలు స్వీకరించిన ప్రముఖ కార్డియాలజిస్ట్ డా చంద్ర శేఖర్ యాదవ్ ను కలిసి అభినందనలు తెలిపిన అఖిల భారత యాదవ మహాసభ స్టేట్ జనరల్ సెక్రటరీ పెద్దిబోయిన శ్రీనివాస్ యాదవ్...

-విజయవాడ,ఏప్రిల్ 25 (వార్తాప్రభ) :

## అలరించిన క్రాంతి కిరణ్ శిష్య బృంద కూచిపూడి నృత్య ప్రదర్శన



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 25 (వార్తాప్రభ):**మాదాపూర్ లోని శిల్పారామం లో సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం పద్మావతి ఆర్ట్స్ అకాడమీ మరియు సూత్ర ఇన్స్టిట్యూట్ అఫ్ ఫైన్ ఆర్ట్స్ గురువర్యులు క్రాంతి కిరణ్ శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. వినాయక కౌతం,పుష్పాంజలి, హిమగిరిత నయే,జతిస్వరం,మూషిక వాహన,రామాయణ శబ్దం,బృందావన నిలయేహ్,నమశ్శివాయతే ,చక్కని తల్లికి,దశావత రాలు మొదలైన అంశాలకి సహస్ర,లక్ష్మి అమూల్య,అదితి ,దేవంశీ, చర్విత,పర్ణిక,ప్రద్యుతి,వణ్మయి, వీక్షిత్,వినమ్ర,విశాఖ,క్షిరాజా,ఆరాధ్య మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

## చలో వరంగల్ సభకు ఇంటికొకరు తరలి రానున్నారు

***ఎమ్మెల్సీ కవితతో పూరీ తీరంలో రజతోత్సవ సభకు సంబంధించి ఏర్పాటుచేసిన సైకత శిల్పం ఆవిష్కరింప చేసిన బారాస నేత రవీందర్ యాదవ్***






**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 25 (వార్తాప్రభ):**భారాస నిర్వహిస్తున్న రజతోత్సవ సభకు సంబంధించి పూరీ తీరాన ఏర్పాటు చేసిన సైకత శిల్పాన్ని ఎమ్మెల్సీ కవిత ఆవిష్కరించారు.ఒడిశా రాష్ట్రం పూరీ తీరాన ఛలో వరంగల్ సభ పేరిట శేరిలింగంపల్లికి చెందిన రవీందర్ యాదవ్ సైకత శిల్పాన్ని ఏర్పాటు చేయించారు.అధినేత కేసీఆర్ చిత్రపటంతో పాటుగా ఛలో వరంగల్,25 ఏళ్ల ప్రస్థానంకు సంబంధించిన వివరాలను అందులో పేర్కొన్నారు.తెలంగాణలోని ప్రతి ఒక్కరు సభకు తరలి రావాలని కోరుతూ ఏర్పాటు చేసిన సైకత శిల్పంకు సంబంధించిన వీడియోను రవీందర్ యాదవ్ ఎమ్మెల్సీ కవితను కలిసి వివరించారు. సైకత శిల్పం వీడియోను చూసి చాలా బాగుందని కితాబు ఇచ్చారు.అందుకు సంబంధించిన వీడియోను ఎమ్మెల్సీ కవిత రవీందర్ యాదవ్ తో కలిసి విడుదల చేశారు.ఈ సందర్భంగా పూరీకి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.అలాగే శేరిలింగంపల్లి నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలి రావాలని,వారికి అన్ని దగ్గరుండి చూసుకోవాలని రవీందర్ యాదవ్ కు ఎమ్మెల్సీ కవిత సూచించారు.ఉద్యమ స్ఫూర్తిని చాటేలా శేరిలింగంపల్లి గులాబీ సైన్యం కదిలి రావాలని స్పష్టం చేశారు.భారీ సంఖ్యలో సభకు తరలి వస్తామని రవీందర్ యాదవ్ ఈ సందర్భంగా కవితకు తెలిపారు.ఇంటికి ఒక్కరూ తమ నియోజకవర్గం నుంచి తరలి రానున్నట్లుగా స్పష్టం చేశారు.

## డైమండ్ చెస్ అకాడమీ ప్రారంభించిన మైనంపల్లి

**మల్కాజిగిరి :ఏప్రిల్ 25 : (వార్తాప్రభ ప్రతినిధి)** సైనిక్ పురిలో డైమండ్ చెస్ అకాడమీనీ మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మైనంపల్లి హనుమంతరావు శుక్రవారం ప్రారంభించారు. అంతర్జాతీయ చెస్ క్రీడాకారులైన దివ్య శ్రీ మాశెట్టి,అంకిత గౌడ్ ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చెస్ అకాడమీ ముఖ్య అతిథిగా మైనంపల్లి హనుమంతరావు హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా మైనంపల్లి హనుమంతరావు మాట్లాడుతూ మంచి వాతావరణంలో చెస్ నైపుణ్యతను పెంచుకోవడానికి క్రీడాకారులకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించి క్రీడాకారులకు సౌకర్యాలను కల్పించడంతోపాటు నైపుణ్యాలను నేర్పిస్తూ వారి క్రీడల పట్ల అభివృద్ధికి సహకరిస్తున్న అకాడమీ వారికి అభినందనలు తెలుపుతున్నానన్నారు. ఉత్తమమైన శిక్షణను వీరు అందిస్తున్నారు అనడానికి ఉదాహరణ వీరి ఆధ్వర్యంలో శిక్షణ పొందిన విద్యార్థి ఇటీవల నోబుల్ వరల్డ్ రికార్డును గుండా కార్తికేయ సాధించడం అని చెప్పారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకుల కుటుంబ సభ్యులు పల్లె రామచంద్ర గౌడ్,మేజర్ శివప్రసాద్, శీలం లింగారెడ్డి, నాగేశ్వరరావు,కార్పొరేటర్ లు స్వర్ణ రాజు,వై ప్రేమ్ కుమార్,వెంకటేష్ యాదవ్,ఎస్ఆర్ ప్రసాద్, యాది,చంద్రశేఖర్,ఇందిరా ప్రియదర్శిని,బాబు ,సంతోష్,రామదాస్,పిట్టల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## టూరిస్టులపై టెర్రరిస్టుల అటాక్ హేయమైన చర్య!!

● ముష్కర మూకలకు త్వరలోనే నూకలు చెల్లు ● ఉగ్రదాడిని నిరసిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ ● హిందూ సమాజం ఏకం కావలి ● రామగుండం బిజెపి నేత కందుల సంధ్యారాణి




పెద్దపల్లి/ గోదావరిఖని: ఏప్రిల్ 25 (వార్తాప్రభ ప్రతినిధి)జమ్మూకాశ్మీర్‌లోని పహల్గాం ప్రాంతం బైసరన్ లోయలో 28 మంది టూరిస్టులను ఉగ్రవాదులు ఉన్మాద దాడికి పాల్పడడం అత్యంత హేయమైన చర్యగా రామగుండం బిజెపి నేత కందుల సంధ్యారాణి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం సాయంత్రం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు బిజెపి శ్రేణులు. ఈ సందర్భంగా సంధ్యారాణి మీడియాతో మాట్లాడుతూ...... ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశాలతో ముష్కర మూకలకు త్వరలోనే నూకలు చెల్లు అవుతాయని అన్నారు. పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి భారతదేశంలోని ప్రజలందరినీ కలిచివేసిందన్నారు. ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ నేపథ్యంలో హిందూ సమాజమంతా ఏకం కావలసిన సమయం ఆసన్నమైనదని అన్నారు.

## అభాగ్యులకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి-ఎం.ఎల్. ఏ.గాంధీ

***55 మందికి రూ. 24 లక్షల 16 వేల విలువైన సి.ఎం.సహాయనిధి చెక్కులు పంపిణీ.***



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 25 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని పలువురు వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా 55 మంది లబ్ధిదారులకు (సి.ఎం.ఆర్.ఎఫ్) ద్వారా మంజూరైన 24,16,000/- ఇరవై నాలుగు లక్షల పదహారు వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన సీ.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులను కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్,ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి బాధిత కుటుంబాలకి అందచేసిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పీఏసీ చైర్మన్ గాంధీ పునరుద్ఘాటించారు.అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని,అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు,అభాగ్యులకు అండగా..సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని..పీఏసీ చైర్మన్ గాంధీ ఈ సందర్భంగా తెలియచేశారు.పేద మధ్యతరగతి ప్రజలకు ఆసుపత్రిలో బిల్లులు కట్టలేని పరిస్థితిలో ఉన్న వారికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తూ ఆర్థిక సాయంని అందిస్తుందని దీనిలో భాగంగానే నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు ఎన్నో వందలాది కుటుంబాలను సీ.ఎం.ఆర్.ఎఫ్ ద్వారా ఆదుకున్నామని తెలిపారు.గతంలో ఉన్న బిల్లులకు అనుగుణంగానే ప్రస్తుతం ఆర్థిక సాయం అందిస్తుందని దానిని మరింత పెంచేలా కృషి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి త్వరలోనే కలిసి వినతి పత్రాన్ని అందజేస్తానని,మరింత ఆర్థిక సహాయం పెంచితే పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని పీఏసీ చైర్మన్ గాంధీ అన్నారు.ఈ సందర్భంగా వైద్య చికిత్స కి సహకారం అందించిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము అని బాధితుల కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి,కోనేరు ప్రసాద్ఇబ్రహీం,మారేళ్ల,శ్రీనివాస్,దాత్రి గౌడ్,చంద్రారెడ్డి,చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి,పురెంధర్ రెడ్డి,ఎల్లం నాయుడు,తిరుపతి,సత్య నారాయణ,మరియు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమంపై కేసీఆర్ వైఖరి ప్రకటించాలి



**తొర్రూర్ ఏప్రిల్ 25 (వార్తా ప్రభ)** బిఆర్ఎస్ రజితోత్సవ సభలో తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డుపై కెసిఆర్ తన వైఖరి ప్రకటించాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు ముద్దసాని వెంకన్న, అన్నారు. ఈనెల 27న జరగబోయే బిఆర్ఎస్ రజితోత్సవ సభ లో తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు గురించి తమ స్పష్టమైన వైఖరి ప్రకటించాలనిఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం కోసం సబ్బండ వర్గాల వారు తెలంగాణ ఉద్యమంలో 14 సంవత్సరాలు తమ యొక్క విలువైనటువంటి సమయాన్ని కుటుంబాలను వదిలిపెట్టి తెలంగాణ రాష్ట్ర సాధన ధ్యేయంగా కొట్లాడే సందర్భంలో అనేక మైనటువంటి కేసులు నిర్బంధాలు ఎదుర్కొని తెలంగాణ రాష్ట్రం సిద్ధించే వరకు కొట్లాడినటువంటి చరిత్ర తెలంగాణ ఉద్యమకారులది అన్నారు. ఉద్యమకారులు బిఆర్ఎస్ నేతృతంలో జరిగినటువంటి కార్యక్రమాలను తమ పిలుపును ఉద్యమం ఉదృతం చేస్తున్నటువంటి సందర్భంలో కేసులు నమోదు కావడం జరిగిందని తద్వారా తెలంగాణ ఉద్యమకారుల ఆర్థిక స్థితిగతులు దుర్భారంగా మారాయని, గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బి ఆర్ఎస్ పార్టీ నాయకులను ఎమ్మెల్యేలను మంత్రులకు గతంలో పనిచేసినటువంటి జిల్లా అధ్యక్షులకు అందరికీ మొరపెట్టుకున్న ఏమాత్రం స్పందించని కెసిఆర్ పోయిన ఎలక్షన్లో మాదిరిగా మౌనంగా ఉంటారా తెలంగాణ ఉద్యమకారులను గుర్తిస్తారా సమాధానం చెప్పాలన్నారు. బిఆర్ఎస్ పార్టీలోనే 2001 నుండి నీపిలుపునందుకొని పనిచేసిన నాయకులు ఈనాడు 35 ఏండ్లు ఉన్న యువకుడు నేడు 65 దాటినాడు ఇప్పుడు తను ఏమి చేయాలో కుటుంబాన్ని ఎలా గడుపుకోవాలో తెలియక దిక్కుతోచని స్థితిలో, కెసిఆర్ పుణ్యాన ఉన్నారని ఆయన తెలిపారు. ఇలాంటి వ్యక్తుల ఇంట్లో కనీస పెన్షన్ కూడా రాక కుటుంబ వ్యవహారాలు సరిదిద్దుకోలేక ఆర్థిక ఇబ్బందులతో సతమతమై నలిగిపోతున్నారని ఆయన పేర్కొన్నారు. ఆనాటి ఉద్యమకారుడు తెలంగాణ యువకుడు కాదా నీతో ఉద్యమం చేయలేదా పిలుపునందుకొని రాలేదా ఎందుకు ఇంత ఉద్యమకారుల మీద పగ ఎందుకు నీకు అని కెసిఆర్ ను ప్రశ్నించాడు. మీ ఉద్యమ స్ఫూర్తి లో ఉన్న ఉద్యమకారులను తక్షణమే గుర్తించి ఏప్రిల్ 27న జరగబోయే రజితోత్సవ సభలో ఉద్యమకారుల పట్ల నీ వైఖరిని, బే షరతుగా ప్రకటించాలన్నారు. ఇకనైనా తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పరచుటకు పెన్షన్ అలాంటి, చేస్తామని మీరు సభలో ప్రకటించాలి లేనియెడల ప్రథమంగా ఉద్యమకారుల ఘోష తగిలిఉద్యమ ద్రోహి లాగా మిగులుతారో , లేదా ఉద్యమకారులకు న్యాయం చేసి, ఉద్యమకారుడుగా చరిత్రలో మిగిలిపోతారు,కెసిఆర్ తేల్చుకోవాలన్నారు.

## ప్రపంచంలో పాకిస్తాన్ ని ఏకాకిని చేయాలి

**తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర**




**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 25 : (వార్తాప్రభ ప్రతినిధి)** దేశ సరిహద్దు జమ్మూ కాశ్మీర్ పహల్గాంలో పర్యాటకులపై పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు చేసిన దాడి పిరికిపంద చర్య అని తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర అన్నారు.సగర సంఘం ఆధ్వర్యంలో గచ్చిబౌలి అంజయ్య నగర్ లో ఉగ్ర దాడులను నిరసిస్తూ కొవ్వొత్తుల ప్రదర్శన చేస్తూ ఉగ్రవాదులకు వ్యతిరేకంగా ప్లకార్డులను ప్రదర్శించారు.కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించిన అనంతరం తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర మాట్లాడుతూ నరమేధం సృష్టిస్తున్న ఉగ్రవాద సంస్థలను ప్రోత్సహిస్తున్న పాకిస్తాన్ ను ప్రపంచ దేశాలు ఏకాకిని చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.28 మంది పర్యాటకులను అతి దారుణంగా కాల్చి చంపి నర మేధం సృష్టించిన పాకిస్తాన్ తో భవిష్యత్తులో దౌత్య సంబంధాలను పెట్టుకోవద్దని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు.ఉగ్రవాద సంస్థలను ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్ ప్రభుత్వానికి భారతదేశం ఏ విధంగా కూడా సహకరించకూడదని అభిప్రాయపడ్డారు.ప్యాంట్లు విడిపించి మరీ హిందువులను గుర్తించి చంపడం అనేది ఈ దేశంలో ఉన్న హిందువులందరూ కూడా గ్రహించి ఇప్పటికైనా జాగ్రుతం కావలసిన అవసరం ఉందని తెలియజేశారు.పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థలకు సహకరించే వ్యక్తులను గుర్తించి దేశం నుంచి తరిమేయాలని డిమాండ్ చేశారు.పాకిస్తాన్ ఉగ్రవాదుల పై చేపట్టే ఎలాంటి కఠినమైన చర్యలకైన తమ సమాజం కేంద్ర ప్రభుత్వానికి సంపూర్ణంగా మద్దతు తెలుపుతుందని ప్రకటించారు. అంజయ్య నగర్ సగర సంఘం అధ్యక్షులు చెన్నయ్య సగర ఆధ్వర్యంలో జరిగిన.ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ సగర సంఘం అధ్యక్షులు మోడల రవి సగర,రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆంజనేయులు సగర,గ్రేటర్ హైదరాబాద్ సగర సంఘం ప్రధాన కార్యదర్శి ఆవుల వెంకట్ రాములు సగర,కోశాధికారి దిండి రామస్వామి సగర,గ్రేటర్ యువజన సంఘం అధ్యక్షులు ఎర్రం శెట్టి సీతారాం సగర, సగర సంఘం అంజయ్య నగర్ ప్రధాన కార్యదర్శి గడ్డపార రవీందర్ సగర,కోశాధికారి రవికుమార్ సగర,రాష్ట్ర మహిళా సంఘం కార్యనిర్వాక కార్యదర్శి చంద్రకళ సగర,అంజయ్య నగర్ మహిళా సంఘం అధ్యక్షురాలు సిహెచ్ రాధా సగర,సంఘం సీనియర్ నాయకులు గౌని మన్యంకొండ సగర, అంజయ్య నగర్ యువజన సంఘం అధ్యక్షులు కెపి వెంకటేష్ సగర,ప్రధాన కార్యదర్శి గౌని సత్యం సగర తదితరులు పాల్గొన్నారు.

## సుమిత్రా నగర్, రాందేవ్ రావ్ బస్ స్టాప్ ల వద్ద బస్సులు ఆపండి.

***ఎమ్మెల్యే గాంధీకి రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పురేందర్ రెడ్డి వినతి***



**కూకట్ పల్లి,ఏప్రిల్ 25(వార్తాప్రభ):** సుమిత్రా నగర్, రాందేవ్ రావ్ బస్టాప్ ల వద్ద బస్సులు ఆపకుంటే తాము తమ ప్రాంతాలకు వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వివేకానంద నగర్ లోని ప్రగతి మహిళా కళాశాల విద్యార్థులు ఆవేదన వ్యక్త పరుస్తూ శుక్రవారం యాజమాన్యం సహకారంతో రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జనం పల్లి పురేందర్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా పురేందర్ రెడ్డి, పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ కి సమస్యను వివరించారు. స్పందించిన ఆయన వెంటనే కూకట్పల్లి డిపో మేనేజర్ హరి కి లేఖ వ్రాసి పురేందర్ రెడ్డి ద్వారా అందజేశారు. అనంతరం గాంధీ మేనేజర్ తో ఫోన్లో మాట్లాడి వెంటనే ఈ రెండు బస్ స్టాప్ లలో బస్సులు నిలిపేలా చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. మేనేజర్ హరి స్పందించి వీలైనంత త్వరలోనే అన్ని బస్సులను సుమిత్ర నగర్ లో బస్ స్టాప్ లో బస్సులు ఆగేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యేకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వి. తాండవ కృష్ణ, జి. నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

వార్తా ప్రభ

# హైదరాబాద్

## మాజీ ఎంపీటీసీ కొమ్ము మమత ఆదర్శ మహిళ!!

● అంగన్వాడీలో గర్భిణీలకు సామూహిక శ్రీమంతాలు
● స్టేటస్ కాదు ప్రభుత్వ పథకాల వినియోగం ముఖ్యం
● 19వ డివిజన్ అంగన్వాడీ టీచర్ పూసన స్వప్న



పెద్దపల్లి/ గోదావరిఖని: ఏప్రిల్ 25 (వార్తాప్రభ ప్రతినిధి)మాజీ ఎంపీటీసీ కొమ్ము మమత నేటితరం వివాహితులకు ఆదర్శ మహిళ అని 19వ డివిజన్ అంగన్వాడీ టీచర్ పూసన స్వప్న ప్రశంసించారు. ఈ మేరకు శుక్రవారం అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలకు సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా టీచర్ స్వప్న మాట్లాడుతూ..... ఒక మాజీ ప్రజాప్రతినిధి అయి ఉండి సాధారణ మహిళగా ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవడం శుభ పరిణామం అని అన్నారు. స్టేటస్ కాదు ప్రభుత్వ పథకాల వినియోగం ముఖ్యం అని తెలియజేసిన మాజీ ఎంపీటీసీ కొమ్ము మమతను వివాహితులు ఆదర్శంగా తీసుకుని ప్రభుత్వం అందజేస్తున్న పోషక ఆహార పదార్థాలను, పథకాలను వినియోగించుకోవాలి అని కోరారు. అంగన్వాడి సెంటర్ల ద్వారా అందిస్తున్న పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ అంగన్వాడీ కేంద్రాల టీచర్లు అన్నపూర్ణ, స్వప్న, సునీత, అధిక సంఖ్యలో గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

## భారత్ పై పాకిస్తాన్ తీవ్రవాద ముష్కరుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్. (టీ జె ఏ) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పంతం సురేందర్**



తొర్రూర్ ఏప్రిల్ 25 (వార్తా ప్రభ) జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలో పెహల్గాం వద్ద పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు పర్యాటక హిందువులపై కాల్పులు జరిపి 27 మందిని హతమార్చిన ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ (టీజేఏ) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పంతం సురేందర్ అన్నారు. ఈ దాడి యావత్ భారత దేశ ఆత్మ గౌరవం పై జరిగిన దాడి అని ఆయన అభివర్ణించాడు. పాకిస్తాన్ పిరికిపంద, ముష్కర్ల దాడికి, భారతప్రభుత్వం, ప్రతీకార చర్య చేపట్టి, ఉగ్రవాద పాకిస్తాన్,కు తగినబుద్ధిచెప్పలని,ఆయన కోరారు.ఇలాంటి దాడుల మూలంగా దేశ సమగ్రతకు గొడ్డలి పెట్టు అని, ఆయన పేర్కొన్నారు. ముష్కర్ల దాడిని భారతదేశ ప్రజలందరూ తీవ్రంగా ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు., ఉగ్రవాద పాకిస్తాన్ కు, భారత్ యొక్క, సత్తా ఏందో చూపించే, సమయం ఆసన్నమైందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. భారత ప్రభుత్వం సరైన సమయంలో సరైన రీతిలో పాకిస్తాన్ చేసిన, దాడికి ప్రతి దాడి చేస్తదని ఆశాభావం వ్యక్తం చేశారు. 145 కోట్ల భారత ప్రజలు ఈ పాకిస్తాన్ పిరికిపంద చర్యలకు, ఎవ్వరు కూడా భయపడవలసిన పనిలేదని ఆయన తెలిపారు. భారత ప్రధాని ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణలోకి తీసుకొని, ప్రపంచ దేశాల మద్దతును కూడా కట్టి, పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని కూకటి వేళ్లతో పెగిలించి తీవ్రవాద ముష్కర్లను, మట్టు పెట్టాలని కోరారు.

## గిన్నిస్ బుక్ లో చోటు సంపాదించుకున్న(హైదరాబాద్) నాగారం వాసి.

● ఆనందం వ్యక్తం చేసిన కుటుంబ సభ్యులు, స్థానికులు. ● కుటుంబ సభ్యులు, స్నేహితుల సహకారం మరువలేను. ● గిన్నిస్ బుక్ అవార్డు గ్రహీత మందపాటి వేణు.




**కీసర, నాగారం, ఏప్రిల్ 25:(వార్తా ప్రభ)** కీసర మండలం, నాగారం కు చెందిన మందపాటి వేణు, కుటుంబ సభ్యులు స్నేహితుల సహకారం మరువలేనని గిన్నిస్ బుక్ లో చోటు సంపాదించుకున్న మందపాటి వేణు అన్నారు. 2024 డిసెంబరు 1న 1046 మంది సంగీతకారులు గంట వ్యవధిలో స్వరాలు వాయించి ఆన్ లైన్ లో అప్ లోడ్ చేయగా, మందపాటి వేణు ప్రతిభను గుర్తించి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ గుర్తింపు లభించింది. ఈ ప్రత్యేక ప్రదర్శనలో 18 దేశాల నుండి సంగీత కారులు పాల్గొన్నారు. హైదరాబాద్ లోని లైఫ్ చర్చ్ లో జరిగిన వేడుకలో ఏప్రిల్ 14వ తారీఖు న గిన్నిస్ బుక్ రికార్డ్ ప్రతినిధులు ఆనంద్ రాజేంద్రన్, మరియు బ్రదర్ అనిల్ కుమార్ చేతుల మీదుగా ఈ అవార్డును అందజేశారు. ఈ ఘనత సాధించినందుకు మందపాటి వేణు ను నాగారం మున్సిపాలిటీ పరిసర ప్రాంతాల ప్రముఖులు అభినందించారు.

# ఎడిటోరియల్

## సింధు నదుల నీటిని ఆపడానికి భారత్‌కు ఎంత సమయం పడుతుంది?

పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత, భారత్ పాకిస్తాన్‌కు గట్టిగా బుద్ధి చెప్పేందుకు ఐదు కీలక నిర్ణయాలు తీసుకుంది. భద్రతా వ్యవహారాలపై క్యాబినెట్ కమిటీ ) సమావేశంలో తీసుకున్న కీలక నిర్ణయం సింధు జల ఒప్పందాన్ని నిలిపివేయడం. పాకిస్తాన్ ఉగ్రవాదానికి మద్దతునిస్తూ ఉంటే.. ఈ ఒప్పందాన్ని అమలు చేసేదే లేదని భారత్ తేల్చిచెప్పింది. భారత్ తీసుకున్న ఈ నిర్ణయం పాకిస్తాన్‌కు పెద్ద దెబ్బగా చెప్పొచ్చు. పాకిస్తాన్‌లోని సింధ్, పంజాబ్ ప్రావిన్సుల్లో 90 శాతం సాగు భూమి నీటి అవసరాల కోసం సింధు జల ఒప్పందం ద్వారా లభించే నీటి మీదనే ఆధారపడి ఉంటుంది.ఒకవేళ చీనాబ్, జీలం, సింధు వంటి నదుల నీటిని భారత్ ఆపేస్తే పాకిస్తాన్‌లో తీవ్ర సంక్షోభం ఏర్పడవచ్చు. నీరు నిలిచిపోతే పాకిస్తాన్‌లోని సాగు భూములు ఎండిపోవడమే కాకుండా, తాగునీటికి కటకట ఏర్పడుతుంది. విద్యుత్ ప్రాజెక్టులు కూడా తీవ్రంగా నష్టపోతాయి. భారత్ తీసుకున్న ఈ చర్య పాకిస్తాన్‌ను ఆర్థికంగా మరింత దిగజార్చే అవకాశం ఉంది. అయితే, సింధు జల ఒప్పందాన్ని రద్దు చేయడం అంత ఈజీనా.. భారత్ ఒక్క రాత్రిలో మూడు నదుల నీటిని ఆపగలదా.. ఈ మూడు నదులు నీటిని నిలిపేందుకు భారత్ కు ఎంత సమయం పడుతుంది.. లాంటి ప్రశ్నలకు సమాధానం ఈ కథనంలో తెలుసుకుందాం.వాస్తవానికి భారత్, పాకిస్తాన్ 1960లో సింధు నదీ వ్యవస్థలోని నీటి వినియోగం మీద ఇక ఒప్పందం కుదుర్చున్నాయి. ఈ ఒప్పందం ప్రకారం సట్లెజ్, బియాస్, రావి నదుల నీటిని భారత్ ఉపయోగించుకోవచ్చు. అదే సమయంలో జీలం, చీనాబ్, సింధు నదుల నీటిపై పాకిస్తాన్ వాడుకుంటుంది. సింధు జల ఒప్పందంలో భారత్ పాకిస్తాన్‌తో చేసుకున్న ఒప్పందంలో మొత్తం నదీ నీటిలో కేవలం 20 శాతం మాత్రమే తన వద్ద ఉంచుకుంది. శాంతి కోసం భారత్ 80 శాతం నీటిని పాకిస్తాన్ వినియోగానికే వదిలేసింది.సింధు జల ఒప్పందాన్ని నిలిపివేస్తూ భారత్ తీసుకున్న నిర్ణయం స్పష్టంగా జీలం, చీనాబ్, సింధు నదుల నీటిని పాకిస్తాన్ ఇకపై ఉపయోగించుకోకుండా అడ్డుకోవడమే. అయితే, ఇది అంత సులభమా అంటే ఏమాత్రం కాదు. ఈ నీటిని ఒక్క రాత్రిలో పాకిస్తాన్‌కు చేరకుండా ఆపడానికి అవసరమైన మౌలిక సదుపాయాలు ప్రస్తుతం భారత్ వద్ద లేవు. ఒకవేళ భారత్ డ్యామ్‌లు నిర్మించడం ద్వారా లేదా నీటిని నిల్వ చేయడం ద్వారా అలా చేయడానికి ప్రయత్నించినా జమ్మూ కాశ్మీర్, పంజాబ్ వంటి రాష్ట్రాల్లో తీవ్ర వరదలు వచ్చే ప్రమాదం ఉంది.

## ఉత్తమ ఎంపీటీసీ గా అవార్డు అందుకున్న పామూరు 2 ఎంపీటీసీ సభ్యులు ఆకుపాటి వెంకటేష్






కనిగిరి ఏప్రిల్ 25 వార్తా ప్రభ ప్రతినిధిజాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవములు సందర్భంగా.జిల్లా ఉత్తమ ఎంపీటీసీ గా జిల్లా ఎంపీటీసీ ల సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు . శుక్రవారం ఒంగోలు లో ని మల్లయ్య లింగం భవన్ లో జరిగిన పంచాయతీరాజ్ వేడుకల్లో కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణ రెండవ ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్ పంచాయతీరాజ్ వ్యవస్థాపక జాతీయ ప్రధాన కార్యదర్శి వీరభద్ర చారి చేతులమీదుగా ఉత్తమ ఎంపీటీసీ గా అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమం లో అవార్డు కు ఎంపికైన జిల్లా లోని వివిధ మండలాలకు చెందిన ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

## పి ఎస్ ఆర్ ఇంజనీరింగ్ కళాశాల్లో విలియం షేక్స్పియర్ జన్మదిన వేడుకలు




**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రపంచ ప్రఖ్యాత ఆంగ్ల నాటక రచయిత, కవిశిరోమణి విలియం షేక్స్పియర్ జన్మదినాన్ని పురస్కరించుకునివిజయవాడ వన్ టౌన్ లోని పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్‌టెక్నాలజీ (అటానమస్)లో వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఆంగ్ల విభాగాధిపతిడాక్టర్ ఎ. రమాదేవి నేతృత్వంలో నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాలలోని విద్యార్థుల మధ్య "పోస్టర్ ప్రజెంటేషన్" మరియు "జస్ట్ ఎ మినిట్ (జె ఏ ఎమ్)"పోటీలు నిర్వహించబడ్డాయి.పోస్టర్ ప్రజెంటేషన్ విభాగంలో విజేతలు:ప్రథమ స్థానం – జి. లతా దేవి,ద్వితీయ స్థానం – ఆర్. భావాని,తృతీయ స్థానం .డి. సాయి చరణ్,ఉన్నారు. అలాగే(డేటా సైన్స్ విభాగానికి చెందిన ప్రథమ సంవత్సరం విద్యార్థులు)
**జస్ట్ ఎ మినిట్ విభాగంలో విజేతలు....**ప్రథమ స్థానం – షేక్ సమీరా (సి.ఎస్.ఇ)ద్వితీయ స్థానం – పి. విష్ణు వర్ధన్ (ఐటి విభాగం)తృతీయ స్థానం,కె. కార్తిక్ (సి.ఎ.ఐ విభాగం)
(ప్రథమ సంవత్సరం విద్యార్థులు)విజేతలకు కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ డాక్టర్ సి.ఎ. చిట్టా అమర్ సుదీర్ మరియు ప్రిన్సిపాల్డాక్టర్ యస్. శరవణ కుమార్ నగదు బహుమతులు మరియు ప్రశంసాపత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ శాంతి ,మునీరా బేగం, జి. శిరీషా, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మే 15 నుంచి 19 వరకు నున్నలోని 500 ఏళ్ల నాటి వేణుగోపాల స్వామి ఆలయంలో కుంభాభిషేకం

### ఆలయ అర్చకులతో కలిసి ఆహ్వానపత్రికలను ఆవిష్కరించిన దేవదాయ శాఖ కార్యనిర్వహణాధికారి హేమలతాదేవి



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎన్టీఆర్ జిల్లాలోని విజయవాడ రూరల్ మండలం నున్నలో ఉన్న పవిత్రమైన శ్రీ రుక్మిణీ, సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి వార్ల దేవస్థానంలో మే 15 నుండి 19 వరకు 'అష్టబంధన మహా సంప్రోక్షణ'ను (కుంభాభిషేకం) నిర్వహించనున్నారు. నున్న ఆలయ ప్రాంగణంలో దేవదాయశాఖ కార్యనిర్వహణాధికారి ఎస్ హేమలతా దేవి, ఆలయ అర్చకులతో కలిసి అధికారిక ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు. 500 సంవత్సరాలకు పైగా వారసత్వాన్ని కలిగి ఉన్న ఈ పురాతన ఆలయం, వాస్తవానికి నూజివీడు జమీందార్లు నిర్మించారు. ప్రాంతీయ ఆధ్యాత్మిక చరిత్రలో నెమలిలోని చారిత్రాత్మక శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం తర్వాత రెండవ స్థానంలో ఈ ఆలయం ఉండటం విశేషం. ఈ ఆలయం 2013లో దాని మతపరమైన, నిర్మాణ ప్రాముఖ్యతను కాపాడుతూ పెద్ద పునర్నిర్మాణానికి నోచుకొంది. ఈ సందర్భంగా ఈఓ హేమలతాదేవి మీడియాతో మాట్లాడుతూ ఐదురోజుల పాటు జరిగే ఆధ్యాత్మిక కార్యక్రమాలను వైఖానస ఆగమ సంప్రదాయాన్ని అనుసరించి పంచాహ్నిక దీక్ష, అష్టబంధన, మహా సంప్రోక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) పర్యవేక్షణలోని ధర్మగిరి వేద పాఠశాలకు చెందిన శ్రీమాన్ మాల్యవంతం శ్రీనివాస దీక్షితులు మార్గనిర్దేశం చేస్తూ ఈ వేడుక మొత్తం నిర్వహించనున్నారన్నారు. ప్రముఖ వేద పండితులు రొంపిచర్ల దత్త కుమార్ ఆయన రుత్వికుల బృందం ప్రధాన పూజలు, హెూమాలు నిర్వహిస్తారని ఆమె తెలిపారు. ముగింపు రోజైన మే 19న శ్రీ రుక్మిణీ, సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి వారి దివ్య శాంతి కల్యాణోత్సవం, అనంతరం భక్తులందరికీ అన్న సంతర్పణ (సమాజ విందు) నిర్వహించనున్నారని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఆధ్యాత్మికంగా, చిరస్మరణీయంగా నిర్వహించాలని ఈఓ హేమలతాదేవి విజ్ఞప్తి చేశారు. ఆహ్వాన పత్రికల విడుదల కార్యక్రమంలో ప్రముఖ పండితులు రొంపిచర్ల శేషా చార్యులు, రొంపిచర్ల రాము, జ్యోతిష్య పండితులు డాక్టర్ మామిళ్లపల్లి ఫణికుమార్ పాల్గొన్నారు.

# స్పౌజ్ పింఛన్లకు దరఖాస్తు చేసుకోండి.

### తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్ ఎస్ బేగ్



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం స్పౌజ్ కేటగిరీ కింద కొత్తగా మంజూరు చేసే పింఛన్లకు ఎన్టీఆర్ జిల్లా పశ్చిమ నియోజకవర్గం పరిధిలో అర్హత ఉన్న వారు దరఖాస్తు చేసుకోవాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్ ఎస్ బేగ్ శుక్రవారం ఒక ప్రకటనలో సూచించారు.స్పౌజ్ కేటగిరీ కింద రాష్ట్రంలో కొత్తగా 89,788 మందికి పింఛన్లు మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయించడం శుభపరిణామం అని బేగ్ తెలిపారు.ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా పింఛన్ పొందుతున్న భర్త చనిపోతే భార్యకు తదుపరి నెల నుంచే పింఛన్ అందించేలా ఈ కేటగిరీని ప్రవేశపెట్టి, గత ఏడాది నవంబరు నుంచి అమలు చేస్తూ, లబ్ధిదారులకు రూ.4 వేల చొప్పున పింఛన్ పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. అర్హురాలైన మహిళలు భర్త మరణ ధ్రువీకరణ పత్రంతో పాటు తన ఆధార్ కార్డు వివరాలను సమీపంలోని వార్డు సచివాలయాల్లో అందించాలని అన్నారు. ఏప్రిల్ 25 నుంచి ఈ నెల 30 లోపు వివరాలతో కూడిన దరఖాస్తు సమర్పిస్తే మే 1న పింఛను సొమ్ము పంపిణీ చేస్తారని, గడువు లోపు నమోదు చేసుకోలేని వారికి జూన్ 1 నుంచి చెల్లిస్తారని వెల్లడించారు. పూర్తి వివరాలకు సమీపంలోని వార్డు సచివాలయాలను సంప్రదించాలని ఎం.ఎస్.బేగ్ సూచించారు.

# అన్నార్తులకు ఆత్మీయత పంచే అన్నా క్యాంటీన్

**- నిర్వహణపరంగా లోటుపాట్లు లేకుండా నిరంతర పర్యవేక్షణ - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**





**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 25 :వార్తా ప్రభ ప్రతినిధి**పేదలకు కడుపు నిండా భోజనం పెడుతూ అన్నార్తుల ఆకలి తీరుస్తున్న అన్నా క్యాంటీన్లలో నిర్వహణ పరంగా లోటుపాట్లు లేకుండా నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు.కలెక్టర్ లక్ష్మీశ శుక్రవారం ఉదయం విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని సింగ్‌నగర్ అన్నా క్యాంటీన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆహార పట్టిక, టోకెన్ కౌంటర్, ఆహార పదార్థాలను వడ్డిస్తున్న స్థలం, డైనింగ్ ఏరియాతో పాటు పరిశుభ్రమైన స్వచ్ఛమైన తాగునీరు అందించే ఏర్పాట్లు, చేతులు శుభ్రం చేసుకునేందుకు చేసిన ఏర్పాట్లు, మరుగుదొడ్లు తదితరాలను కూడా పరిశీలించారు. క్యూలైన్లో నిల్చొని స్వయంగా రూ. 5 టోకెన్‌ను కొనుగోలు చేసి అల్పాహారాన్ని రుచి చూశారు. అల్పాహార నాణ్యత ఎలా ఉందో అక్కడికి వచ్చిన వారిని అడిగి తెలుసుకున్నారు. ఆహారం తిన్నాక క్యాంటీన్‌లో కల్పించిన సౌకర్యాలు, ఆహార శుచి, రుచి ఎలా ఉందో లబ్ధిదారుల నుంచి అభిప్రాయాలను తీసుకునే ప్రక్రియను పరిశీలించడంతో పాటు క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి స్వయంగా అభిప్రాయం తెలియజేశారు. క్యాంటీన్‌లో ప్రతిరోజూ పారిశుద్ధ్యం, పరిశుభ్రత ఎలా ఉంది? అహారం నాణ్యత ఎలా ఉంది? సరైన సమయానికే క్యాంటీన్ తెరుస్తున్నారా? వంటి వివరాలు పొందుపరచాలని, దీనివల్ల మరింత మెరుగ్గా సేవలందించేందుకు వీలవుతుందని ఈ సందర్భంగా కలెక్టర్ లబ్ధిదారులకు సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి మార్గనిర్దేశనంతో ఆహ్లాదకర, పరిశుభ్రమైన వాతావరణంలో పేదలు భోజనం చేసేందుకు ప్రభుత్వం ఆవకాశం కల్పించిందన్నారు. ఆకలితో ఉన్నవారికి పట్టెడన్నం పెట్టడం ద్వారా ఎంతో సంతృప్తి సొంతమవుతుందని.. ప్రభుత్వ బృహత్తర కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్లడంలో అధికారులు, సిబ్బంది చిత్తశుద్ధితో సేవలందించాలని సూచించారు. పటిష్ట పర్యవేక్షణతో అన్నా క్యాంటీన్ల ద్వారా పూర్తిస్థాయిలో సంతృప్తికరమైన సేవలు అందించేలా చూస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. ఆకస్మిక తనిఖీ కార్యక్రమంలో విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## శాఖలన్నీ సమన్వయంతో పని చేయ్యాలి

**విజయవాడ నగరపాలక సంస్థ ధ్యానచంద్ర**



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** శాఖలన్ని సమన్వయంతో పని చేస్తేనే విజయవాడ నగరం పరిశుభ్రంగా ఉంటుందని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. శుక్రవారం ఉదయం తన పర్యటనలో భాగంగా క్రాంబే రోడ్, బైపాస్ రోడ్, సితార రోడ్, అంబేద్కర్ రోడ్, సివిఆర్ ఫ్లైఓవర్, జక్కంపూడి ప్రాంతాలని పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజారోగ్యం, పట్టణ ప్రణాళిక, ఇంజనీరింగ్, ఉద్యానవనం శాఖల మధ్య సమన్వయం కచ్చితంగా ఉండాలని ఒకరితో ఒకరు సమస్యను చర్చించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పారిశుధ్య నిర్వహణ సక్రమంగా జరిపించాలని, శానిటరీ సెక్రెటరీలు నిర్మాణ వ్యర్థాలు ఎక్కడైనా కనిపించినచో వెంటనే ప్లానింగ్ సెక్రెటరీ సమన్వయంతో వ్యర్థాలను తొలగించాలని, అలా ప్రతి శాఖతో సమన్వయం పరచుకొని శానిటరీ సెక్రటరీలు ఎక్కడ వ్యర్థాలు ఉన్న రోడ్డుపైన నిలవకుండా చూసుకోవాలని అన్నారు.పారిశుధ్య సిబ్బందితో సమన్వయంతో ప్రతిరోజు రోడ్లు పరిశుభ్రంగా ఉంచాలని అంతర్గత రోడ్లలో ఎటువంటి నిర్లక్ష్యం లేకుండా పరిశుభ్రపరచాలని అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.

## గ్రామాల్లో మలేరియా అవగాహన ర్యాలీలు



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 25 (వార్తా ప్రభ ప్రతినిధి):** ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా గుంటుపల్లి, మూలపాడు గ్రామాల్లో శుక్రవారం అవగాహన ర్యాలీలు నిర్వహించారు. మలేరియా ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కరపత్రాలు పంచారు. గ్రామస్తులకు పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. ప్రత్యేక ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. దోమల వ్యాప్తి నివారణకు డ్రెయినేజీల్లో పూడికలు తీయించారు. మూలపాడులో డ్రెయినేజీల్లో దోమల లార్వా పరీక్షలు చేశారు. దోమల నివారణకు దోమల మందు పిచికారీ చేశారు. కార్యక్రమాల్లో గుంటుపల్లి, మూలపాడు సర్పంచ్ లు భూక్యా కవిత, చింతల భూలక్ష్మి, టీడీపీ మండల అధ్యక్షుడు రామినేని రాజశేఖర్, ఎంపీడీవో సునీత శర్మ, ఇన్ చార్జి ఈవోపీఆర్డీ పి.అనిల్, ఇబ్రహీంపట్నం పీహెచ్ సీ వైద్యాధికారి డాక్టర్ ఫర్వీన్, గుంటుపల్లి కార్యదర్శి జి.మునేశ్వరరావు, సచివాలయ, పశు సంవర్ధక శాఖ, అంగన్ వాడీ సిబ్బంది, ఆశ కార్యకర్తలు, ఎస్ హెచ్ జీ మెంబర్లు పాల్గొన్నారు.

## టెన్త్ పరీక్షల్లో సుందరమ్మ హైస్కూల్ విద్యార్థినుల విజయ కేతనం




**విజయవాడ పశ్చిమఏప్రిల్ 25:** (వార్తా ప్రభ ప్రతినిధి)పదవ తరగతి పరీక్షల్లో వన్ టౌన్ లోని పాదర్తి సుందరమ్మ మున్సిపల్ కార్పొరేషన్ గర్ల్స్ హైస్కూల్ విద్యార్థినులు విజయకేతనం ఎగురవేశారు. ఈ సందర్భంగా హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు డి. రత్నకుమారి మాట్లాడుతూ ఈ ఏడాది జరిగిన 10వ తరగతి పరీక్షలకు తమ స్కూల్ నుంచి 61 మంది విద్యార్థినులు హాజరవగా 51 మంది విద్యార్థినులు ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. టెన్త్ ఫలితాల్లో 84% పాస్ పర్సంటేజ్ తమ స్కూలు సాధించడం జరిగిందని వివరించారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థినిలు సగం మంది ఫస్ట్ క్లాస్ లో పాస్ అవడం విశేషమని చెప్పారు. తాను 2018 వ సంవత్సరంలో ఈ స్కూలుకు ప్రధానోపాధ్యాయురాలుగా రావడం జరిగిందని , నాటినుండి ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ ఏటేటా మంచి ఫలితాలను సాధిస్తున్నామని వివరించారు. అలాగే మంచి మార్కులతో ఉత్తీర్ణులైన విద్యార్థినిలను ఆమె అభినందించారు.

## మన మార్పుతోనే మలేరియా అంతం సాధ్యం

### చేజర్ల పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ మెహతాబ్




**చేజర్ల ఏప్రిల్ 25 (వార్తాప్రభ)** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు వైద్యాధికారి డాక్టర్ మెహతాబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ మలేరియా దినోత్సవం పై ర్యాలీ నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి మాట్లాడుతూ మలేరియా అంతం మనతోనే అందరిలో మార్పు వస్తే మలేరియా అంతం అవుతుంది అనే స్లోగన్ ను ప్రజలకు చేరవేయడం జరిగింది.మలేరియా జ్వరం చలి వనుకుతో కూడిన అధిక జ్వరం రోజు విడిచి రోజు రావచ్చు తెలిపారు.ఈ జబ్బును రక్త పరీక్ష ద్వారా సమీప ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా పరీక్ష చేయించుకోవాలని తెలియజేశారు.అలాగే దోమల పుట్టకుండా దోమల పుట్టకుండా మీ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. రాత్రులు నిద్రపోయే సమయాల్లో దోమతెరలు వాడాలని ప్రజలకు ర్యాలీ ద్వారా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ చంద్రయ్య మరియు చేజర్ల ఆసుపత్రి సిబ్బంది స్టాఫ్ నర్స్ ల్యాబ్ టెక్నీషియన్ ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు పాల్గొనడం జరిగినది.

## భూముల రీ సర్వేలో రైతులు అందుబాటులో ఉండాలి

### - విజయవాడ ఆర్డీవో చైతన్య




**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 25 (వార్తా ప్రభ ప్రతినిధి):** భూముల రీ సర్వే సమయంలో రైతులు అందుబాటులో ఉండి హద్దులు సరిచూసుకోవాలని విజయవాడ ఆర్డీవో కె.చైతన్య తెలిపారు. మండల పరిధిలోని దాములూరులో శుక్రవారం రీ సర్వే అవగాహన ర్యాలీ, గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ తహసీల్దార్, సర్వే ఏడీ సూచనలు పాటించి రీ సర్వేను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. రైతులు తమ డాక్యుమెంట్లను వీఆర్వోలు, వీఎస్ లకు అందజేస్తే ఎఫ్టీఓఎల్ఆర్ చేస్తారన్నారు. దీంతో రికార్డు మార్చుకునే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ వై.వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## జమ్ము కాశ్మీర్ పహల్గం ఉగ్రవాదుల దాడి ఖండిస్తూ కొండపల్లి ముస్లింల ర్యాలీ

### ఉగ్రవాద దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థన

**ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 25(వార్తా ప్రభ ప్రతినిధి):** కొండపల్లి బ్యాంక్ సెంటర్ లో గల జామియా మసీదు వద్ద జమ్మూ కాశ్మీర్ పహల్గం పాకిస్తాన్ ప్రేరిత దాడిని ఖండిస్తూ ముస్లింలు ర్యాలీ నిర్వహించారు.దాడుల్లో మృతులకు ముస్లింలు నివాళులర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మతోన్మాద ఉగ్రవాదం ఏ మతంలో ఉన్నా దేశానికి ప్రమాదకరమని పలువురు ముస్లింలు అన్నారు. దాడిని తీవ్రంగా ఖండించారు.



# బ్రాహ్మణ సామాజికవర్గంపై ప్రభుత్వ దాష్టీకం

**వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త మల్లాది విష్ణు**




**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బ్రాహ్మణ సామాజికవర్గంపై దాష్టీకాలు అధికమయ్యాయని వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు ఆరోపించారు. అటు అధికారుల నుంచి ఇటు అర్చక, పురోహితుల వరకు రక్షణ లేకుండా పోయిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం రాగానే సీనియర్ ఐపీఎస్ అధికారి పీఎస్ఆర్ ఆంజనేయులుపై కక్ష పూరితంగా వ్యవహరించడమే ఇందుకు నిదర్శనమన్నారు. కావాలనే రాజకీయ కక్ష సాధింపులతో కుట్రపూరితంగా అక్రమ కేసులో సస్పెండ్ చేసి.. సంధ్య వందనం చేసుకోవటానికి కూడా సామాన్లు అందించకుండా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలోనూ బాగా పనిచేసిన పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల ఆత్మగౌరవంపైనా.. అప్పటి ప్రభుత్వం దాడి చేసిందని మల్లాది విష్ణు గుర్తు చేశారు. ముఖ్యంగా బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన మాజీ ఐఏఎస్ అధికారి ఐవైఆర్ కృష్ణారావును ఏ విధంగా అవమానపర్చారో చూశామన్నారు. అవశేష ఆంధ్రప్రదేశ్ కు ఆయన మొదటి ప్రధాన కార్యదర్శిగా పనిచేశారని.. పదవీ విరమణ తర్వాత బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ గా ఉచితంగా పనిచేసేందుకు ముందుకొచ్చారని చెప్పారు. అటువంటి వ్యక్తిని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ నుండి బాబు తొలగించారని ఆరోపించారు.

**శారదా పీఠంపై ఎందుకంత కక్ష** విశాఖపట్నం జిల్లా భీమునిపట్నం మండలం కొత్తవలసలో శారదా పీఠంకి గత వైసీపీ సర్కార్ కేటాయించిన 15 ఎకరాలను.. కూటమి ప్రభుత్వం వచ్చాక రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారని మల్లాది విష్ణు పేర్కొన్నారు. వేద పాఠశాల ఏర్పాటుకు భూమి ఇవ్వాలని శారదాపీఠం గత వైసీపీ ప్రభుత్వాన్ని కోరగా.. అప్పటి ప్రభుత్వం స్పందించి కొత్తవలసలో భూమి కేటాయించిందని చెప్పారు. కానీ ప్రభుత్వం మారిన వెంటనే కేటాయింపులను రద్దు చేయటంతో పాటు.. వేరే కంపెనీకీ ఎకరా కేవలం రూపాయికే కేటాయించటం గమనార్హమన్నారు. సనాతన ధర్మాన్ని కాపాడే శారదా పీఠం పైన, స్వరూపానంద స్వామి పైన.. ప్రభుత్వానికి ఎందుకంత కక్ష సాధింపు అని ప్రశ్నించారు. అలాగే తిరుమలలో విశాఖ శారదా పీఠం భవనాన్ని ఖాళీ చేసి తమకి అప్పగించాలని.. టీటీడీ అధికారులు మఠానికి నోటీసులు జారీ చేయటంపై భక్తులు మండిపడుతున్నారన్నారు.

**అర్చకులపై దాడులు హేయం** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అర్చకులు, పురోహితులపై దాడులు అధికమయ్యాయని మల్లాది విష్ణు ఆరోపించారు. కాకినాడ జిల్లా సింగారమ్మ ఆలయంలో అర్చకురాలిపై దాడిని ఆయన తీవ్రంగా స్పందించారు. కూటమి ప్రభుత్వం హిందువుల మనోభావాలతో ఆడుకుంటోందని విష్ణు అన్నారు. ఓ వైపు దేవాలయాలపై దాడులు, మరోవైపు దేవుడి సేవకు అంకితమైన అర్చకులపై దౌర్జన్యాలు ఈ ప్రభుత్వంలో నిత్యకృత్యమయ్యాయని ఆరోపించారు. కాకినాడలో అర్చకురాలి ఇంటిని కూటమి నాయకులు కూల్చివేయటంతో పాటు దాడికి యత్నించటం అమానుషమన్నారు. అర్చకుడంటే దేవుడికి, భక్తుడికి మధ్య అనుసంధాన కర్తగా భావిస్తామని, అర్చకుల కాళ్లకు మొక్కే సంప్రదాయం మనదని పేర్కొన్నారు. కానీ కాకినాడ ఘటన కూటమి నేతల అధికార మదానికి, హిందూ ధర్మం పట్ల ప్రభుత్వానికి ఉన్న చిన్న చూపునకు అద్దం పడుతోందన్నారు. సమాజం బాగుండాలని నిత్యం కైంకర్యాలు, పూజలు నిర్వహించి దైవ దూతలుగా భావించే అర్చకులపై వరుస దాడులు కలచివేస్తున్నాయన్నారు. గత ఏడాది జూలై 28 న చిత్తూరు చెంగల్రాయకొండపై వెలసిన శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆలయ అర్చకుడి కుటుంబంపై టీడీపీ నేత లోకేష్ దాడి చేసినట్లు గుర్తు చేశారు. సెప్టెంబర్ 28 న తెనాలి నాజరుపేటలో కృష్ణ మందిరం నిర్వాహకులపై టీడీపీ నేతలు విచక్షణారహితంగా కర్రలతో దాడి చేసినట్లు పేర్కొన్నారు. తాజాగా బాపట్ల జిల్లా మోదుకూరులోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయ అర్చకులపై ఓ విలేకరి దాడి సభ్యసమాజం తలదించుకునేలా చేసిందన్నారు. అటు బ్రాహ్మణ సామాజికవర్గం, ఇటు హిందుత్వంపై ఈ ప్రభుత్వం పగబట్టిందని.. సనాతన ధర్మ రక్షకులుగా గప్పాలు కొట్టుకునే నాయకులు వీటిపై ఎందుకు స్పందించరని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక వరుసగా దేవతా విగ్రహాలపై దాడులు జరిగాయని, ఒక్క కేసులోనూ నిందితులపై చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని మండిపడ్డారు. సింగారమ్మ ఆలయ అర్చకురాలిపై దాడికి తెగబడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే అర్చకులకు సరైన రక్షణ కల్పించి భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా కఠినమైన చట్టాన్ని రూపొందించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## రాజకీయాలకతీతంగా సీఎంఆర్ఎఫ్,ఎల్ఓసిల పంపిణీ



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎన్డీఏ కూటమి పాలనలో రాజకీయాలకతీతంగా సీఎంఆర్ఎఫ్ నిధులు, ఎల్.ఓ.సిలను విడుదల చేస్తున్నామని ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్ ఎస్ బేగ్ అన్నారు. చిట్టినగర్ కు చెందిన మస్తాన్ బి 64 కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం దరఖాస్తు చేసుకోగా ఎమ్మెల్యే సుజనా చౌదరి సౌజన్యంతో మంజూరైన రూ 2 లక్షల 37 వేల ఎల్ఓసి పత్రాన్ని శుక్రవారం బాధితురాలి కుటుంబ సభ్యులకి భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో అడ్డూరి శ్రీరామ్, ఎం ఎస్ బేగ్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు పశ్చిమ నియోజకవర్గంలోని 127 మందికి రూ 1 కోటి 76 లక్షల 28 వేలను రాజకీయాలకతీతంగా అందించామన్నారు. ప్రజారోగ్య భద్రతే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేసిందని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు దేవిన హరిప్రసాద్ , వేవిన నాగరాజు, సారిపల్లి రాధాకృష్ణ, యేదుపాటి రామయ్య, రెడ్డిపల్లి రాజు, పైలా సురేష్, దుక్కా దుర్గారావు, ఆవుల ఆనంద్, కాకాని తరుణ్, నున్న కృష్ణ, దీటి ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కామినేని సొంత డబ్బులతో విలేకరులకు పోస్టల్ బీమా.




**కైకలూరు ఏప్రిల్ 25 (వార్తా ప్రభ)** ఈరోజు కైకలూరు శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ కైకలూరులో ట్రావెల్స్ బంగ్లా వద్ద విలేకరులకు పోస్టల్ భీమా చేయించారు. ఈ సందర్భంగా కామినేని మాట్లాడుతు అన్ని రంగాలవారిని ఆదుకోవటంలో కూటమి ప్రభుత్వం ముందుంటుందని అన్నారు. సమాజం లో విలేకరుల పాత్ర చాలా కష్టతరమైనదని ప్రతి వార్త ప్రజలకు చేర వేయటంలో విలేకరులు ప్రముఖ పాత్ర పోషిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో వార్తల్లో ఫోటోలకి గాని వీడియో లకి గాని ఎంతో శ్రమించి మనకి అందిస్తారు. ఎలాంటి వాతావరణంలోనైనా కాలాలకు అతీతంగా కష్టపడి వార్తలు చేరవేస్తారు. కాబట్టి అలాంటి విలేకరులకు కూడా ప్రమాద భీమా ఉండాలానే ఆలోచనతో ఈరోజు ఈ పోస్టల్ భీమా చేయించామని చెప్పారు. ఈ సందర్భంగా విలేకరులు తమపై మంచి ఆలోచనతో పోస్టల్ భీమా చేయించినందుకు ఎమ్మెల్యే కామినేని కి కృతజ్ఞతలు తెలిపారు.

## దివ్యాంగులకు ఎంపికేశినేని శివనాథ్ (చిన్ని) ట్రై సైకిళ్లు, వీల్ చైర్ పంపిణీ




**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని 42వ, 46వ, 47వ, 56వ డివిజన్లకి చెందిన నలుగురు దివ్యాంగులు సుమలత, కర్ణాటక చిన్నమ్మాయి, పేరాబత్తుని హేమశ్రీ, ఎన్.దుర్గా ప్రసాద్ లకు విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ ట్రై సైకిళ్లు, వీల్ ఛైర్ ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం గురునానక్ కాలనీలో ని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ దివ్యాంగులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆరువేల రూపాయల పెన్షన్ ఇచ్చి ఆదుకుంటున్నారన్నారు. బడుగు బలహీన వర్గాలకు పేద వారికి సాయం చేయటంలో టిడిపి ముందుంటుందన్నారు. ట్రై సైకిళ్లు, వీల్ చైర్ అందుకున్న లబ్ధిదారులు ఎంపి కేశినేని శివనాథ్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి రాష్ట్ర కార్యదర్శి గన్నే ప్రసాద్ (అన్న), రాష్ట్ర కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు, మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఫతావుల్లాహ్, తెలుగు మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు షేక్ ఆషా, వాణిజ్య విభాగ జిల్లా అధ్యక్షుడు సొలంకి రాజు, టిడిపి సీనియర్ నాయకులు బొప్పన భవకుమార్, మాజీ మేయర్ కోనేరు శ్రీధర్, మాజీ మేయర్ తాడి శకుంతల, ఎన్టీఆర్ జిల్లా ఎమ్.ఎస్.ఎమ్. ఈ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ మాదిగాని గురునాథం, పశ్చిమ నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు సుఖాసి సరిత, పశ్చిమ నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు ఆర్.మాధవ, పశ్చిమ నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షుడు నమ్మిభానుప్రకాష్, బిసి నాయకులు పట్నాల హరిబాబు, క్లస్టర్ ఇన్చార్జ్ ధనేకుల సుబ్బారావు ,లోకేష్, బిసి సెల్ రాష్ట్ర నాయకులు గుర్రం కొండ, డివిజన్ అధ్యక్షులు నాగోతి రామారావు, శివాజీ ముదిరాజు , ఈశ్వరరావు, నాయకులు శ్యామ్, బడేషా, ఆలీ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఇది మన దేశంపై జరిగిన దాడి

**పెహల్గాం తీవ్రవాదుల దాడిని ఖండిస్తూ జనసేన ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ......**






**ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 25(వార్తా ప్రభ ప్రతినిధి):**ఇది మన దేశం మీద జరిగిన దాడి అని ముక్తకంఠంతో నినాదించారు కొండపల్లి ప్రజలు. జమ్మూ కాశ్మీర్ పహల్గం తీవ్రవాదుల దాడిని ఖండిస్తూ జనసేన పార్టీ ఆధ్వర్యంలో కొండపల్లి ప్రధాన రహదారిపై నిరసన ర్యాలీ నిర్వహించారు. మానవహారంగా ఏర్పడి కొవ్వొత్తులు వెలిగించి తీవ్రవాదుల దాడిని ఖండించారు. దాడిలో మరణించిన వారికీ నివాళులర్పించారు. భారత్ మాతాకీ జై, ఉగ్రవాదం డౌన్ డౌన్ అంటూ నినాదించారు. ర్యాలీలో మతాలకు కతీతంగా ప్రజలు, మహిళలు, చిన్నపిల్లలు మేము సైతం అంటూ నినాదించారు. సందర్భంగా జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు మైలవరం నియోజకవర్గ ఇన్చార్జ్ అక్కల రామ్మోహన్రావు (గాంధీ) మాట్లాడుతూ ఇది భారత దేశం మీద జరిగిన దాడి అత్యంత బాధాకరమైన విషయం అన్నారు. దేశంలో మళ్ళీ ఇలాంటి తీవ్రవాద ఘటనలు జరగకుండా బలంగా తిరిగి కొట్టాలని కోరారు. ఇలాంటి సమయంలో ప్రజలందరూ సమన్వయం పాటించాలని, ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు అందరూ ఐక్యమత్యం తో ఎదుర్కొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా ఉపాధ్యక్షులు బోలిశెట్టి శ్రీకాంత్, మున్సిపాలిటీ అధ్యక్షుడు చెరుకుమల్లి సురేష్,నాని, వెంకటేశ్వరరావు,వీర మహిళలు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఉగ్రవాదుల దుశ్చర్యను ఖండిస్తూ.. బిజెపి కొవ్వొత్తుల నిరసన




**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 25 (వార్తా ప్రభ ప్రతినిధి):** జమ్మూ కాశ్మీర్ లో పహల్గామ్ ఉగ్రవాదుల దుశ్చర్యను ఖండిస్తూ బిజెపి ఆధ్వర్యంలో కొండపల్లిలో శుక్రవారం రాత్రి కొండపల్లి అంబేద్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. దేశంలో అశాంతి, అలజడులు సృష్టించాలని తీవ్రవాదులు ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారని, వీటిని భారత ప్రజలందరూ ఖండించాలని బిజెపి మైలవరం నియోజకవర్గ ఇన్చార్జ్ నూతలపాటి బాలకోటేశ్వరరావు పిలుపునిచ్చారు. ఇలాంటి చర్యలకు భయపడేది లేదని... భారత సైన్యం ధీటైన జవాబు చెప్పేందుకు సిద్ధంగా ఉందన్నారు. పాకిస్తానీ తీవ్రవాదులను ఏరి వేసేందుకు భారత ప్రభుత్వం ఘాట్ గా స్పందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మున్సిపాలిటీ అధ్యక్షురాలు తమ్మినేని మాధురి తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదుల దాడిలో మరణించిన వారి ఆత్మలకు శాంతికి నెహ్రూ బొమ్మ సెంటర్ వద్ద టీం పోతిన మహేష్ ఆధ్వర్యంలో కొవ్వొత్తులు వెలిగించి నివాళులు




**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మానవత్వాన్ని మంటగలిపిన మారణకాండ ఇది పర్యాటకులపై జరిగిన దాడి మాత్రమే కాదని, భారతదేశంపై జరిగిన దాడిగా, దేశంలో ప్రజల మధ్య మత విద్వేషాలు రెచ్చగొట్టేలా ఉగ్రవాదులు కుట్రపన్నీ నరమేధం సృష్టించారని ఈ ఘటనను ప్రతి భారతీయుడు ఖండించాలని సీనియర్ రాజకీయ నాయకులు పోతిన వెంకట మహేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం రాత్రి కొత్తపేట నెహ్రూ సెంటర్లో ఉగ్రవాదులు దాడులకు బలైన వారికి కొవ్వత్తులు వెలిగించి నివాళులు అర్పించారు. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ పై ఉదాసీన వైఖరి మంచిది కాదని, పాకిస్తాన్ కుట్రలను తిప్పి కొట్టాలని లేనిపక్షంలో సరిహద్దు దేశాలైన పాకిస్థాన్ ,ఆఫ్ఘనిస్తాన్ ,బంగ్లాదేశ్ చైనా వంటి దేశాలతో దేశ భద్రతకు ముప్పు భవిష్యత్తులో వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. భారతదేశంలోని మన పౌరుల్ని మనమే మతం పేరుతోనో ప్రాంతం పేరుతోనో దూరం చేసుకుంటే ఉగ్రవాదుల అభిమతం నెరవేరినట్టు అవుతుందని నిజానికి వారు కోరుకునేది కూడా ఈ మత విద్వేషాలనేనన్న వాస్తవాన్ని ప్రజలు గ్రహించాలన్నారు. దేశంలో అన్ని పార్టీలు నిన్న జరిగిన ఘటనపై ఏకతాటిపై వచ్చి ఒకే అభిప్రాయాన్ని వెలిబుచ్చాయని దేశ భద్రతపై రాజీ లేదన్న విషయాన్ని తెలియజేశారన్న విషయాన్ని కూడా మర్చిపోయి కొంతమంది రాజకీయ నాయకులు వారి స్వార్ధ రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజల మధ్య మతం పేరుతో గీత గీయాలని చూస్తున్నారు. ఇది చితిమంటల్లో చలి కాచుకోవడమేనన్నారు. ఈ కార్యక్రమంలో వాయిస్ ఆఫ్ మాల మహానాడు అధ్యక్షులు శ్యామ్, పిల్లా శ్రీను న్యాయవాది గంగాధర్, షాహినా, పైల పవన్, సుఖాసి భాను, పిల్లా రవి, తమ్మిన రఘు, సా బిన్కర్ నరేష్, సోమీ మహేష్, రోహిత్, చిన్నారావు, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## మిల్క్ ఫ్యాక్టరీ వద్ద సి వి ఆర్ ఫ్లై ఓవర్ బ్రిడ్జిపై ట్రాఫిక్ జామ్

**పరుగులు తీసిన ట్రాఫిక్ పోలీసులు త్వరితగతిన ట్రాఫిక్ సమస్యకు పరిస్కారం**



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 25 (వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ మిల్క్ ఫ్యాక్టరీ సమీపంలో ఉన్న సి వి ఆర్ ఫ్లై ఓవర్ బ్రిడ్జిపై శుక్రవారం రాత్రి ట్రాఫిక్ జామ్ అయ్యింది. కబేలా సెంటర్ నుండి వై వి రావు సర్కిల్ వైపు బయలుదేరిన కార్గో వాహనం దారిలో మొరాయించింది. దాంతో ట్రాఫిక్ కి అంతరాయం కలిగింది. సమాచారం అందుకున్న భవానిపురం ట్రాఫిక్ విభాగం పోలీసులు ఆ ప్రాంతానికి పరుగులు తీశారు. యుద్ధ ప్రాతిపదికన క్రేన్ ని రప్పించి ఆ కార్గో వాహనాన్ని పక్కకు లాగించారు. నిముషాలు వ్యవధిలో ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెట్టిన ట్రాఫిక్ పోలీసుల పనితీరు పట్ల స్థానికులు, వాహన చోదకులు హర్షం వ్యక్తం చేశారు.



## ప్రజా సమస్య ల పరిష్కారం లో అలసత్వం వద్దు : యార్లగడ్డ




**గన్నవరం : ఏప్రిల్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రజాసమస్యల పరిష్కారం లో అధికారులు అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ అధికారులను హెచ్చరించారు. గన్నవరం జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల ఆవరణలో శుక్రవారం సాయంత్రం గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎమెల్యే యార్లగడ్డ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. నాగార్జునసాగర్ కాలువ అక్రమణల కారణం గా వియన్. పురం కాలనీ ప్రాంతాలతోపాటు, పరిసర ప్రాంతాల్లోని వ్యవసాయభూములు నీట మునుగుతున్నాయని ఆక్రమణలు తొలగించాలని రైతులు కోరారు. దావాజీగూడెం లో రహదారి, మరి కొన్ని అంతర్గత రహదారులను పునర్నిర్మించాలని స్థానికులు కోరగా నెల రోజుల్లో రోడ్ లు నిర్మించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముందుగా పదవతరగతి లో ఉత్తమ మార్కులు సాధించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ను అభినందించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో గన్నవరం నియోజకవర్గం రాష్ట్రంలోనే రెండవస్థానంలో ఉందని ఇదే స్ఫూర్తితో ముందుకుసాగాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గం అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారు. గ్రామాల్లో చిన్నచిన్న సమస్యేలు వెంటనే సరిచేయాలని ఆదేశించారు. ముఖ్యంగా విద్యుత్ వైర్లు కిందకు వేలాడటం వల్ల ప్రాణాలకు ప్రమాదం పొంచి ఉంటుందని నియోజకవర్గంలో విద్యుత్ వైర్లు కిందకు వేలాడకుండా, వంగిపోయిన విద్యుత్ స్తంభాలు నెలరోజుల్లో సరిచేయాలని ఆదేశించారు. నియోజకవర్గం వ్యాప్తంగా విద్యుత్ సమస్యలపై నివేదిక ఇవ్వాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో గన్నవరం గ్రామ సర్పంచ్ నిడమర్తి సౌజన్య,బీజేపీ రైతుమోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి, ప్రాజెక్టు కమిటీ ఉపాధ్యక్షులు ఆళ్ల గోపాలకృష్ణ, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి దొంతు చిన్న, చిరుమామిళ్ల సూర్యం, టీడీపీ నాయకులు జాస్తి శ్రీధర్, కొమ్మరాజు సుధీర్, మద్దినేని వెంకటేశ్వరరావు, వేములపల్లి శ్రీనివాసరావు, గుండపనేని ఉమప్రసాద్, వడ్రాణం హరిబాబు, పాలడుగు నాని, చిమాట రవివర్మ, పడమట రంగారావు, బాపులపాడు, విజయవాడ రూరల్, ఉంగుటూరు మండలపార్టీ అధ్యక్షులు వరుసగా దయాల రాజేశ్వరరావు, గొడ్డళ్ళ చిన్న రామారావు, ఆరుమళ్ళ కృష్ణారెడ్డి, ఎంవియెల్ ప్రసాద్,తహసీల్దార్ శివయ్య, ఎండివో స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల కు ట్రై సైకిళ్ళు యార్లగడ్డ చేతుల మీదుగా పంపిణీ చేశారు.

## ఉండాలి మనిషిగా!



మానసిక సంక్షోభము
జయిస్తే మగధీరులు
పేదోళ్ల సంక్షేమము
ఆశిస్తే మహాత్ములు
గుండెలో భావాలు
గొంతులో రాగాలు
పలికితే హృదయాలు
ఆనంద సాగరాలు
భేదాలతో మనుషులను
మాటలతో మనసులను
చేయరాదు పలు ముక్కలు
సుతిమెత్తని భావాలను
చేతనైతే సాయము
అభాగ్యులకు న్యాయము
చేయాలోయ్! మనిషిగా
ఉండాలోయ్! స్పూర్తిగా

**-గద్వాల సోమన్న,**

ఎమ్మిగనూరు,9966414580

# తెలంగాణ ప్రజల గొంతుకై పుట్టిన పార్టీ బిఆర్ఎస్....

**తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన పార్టీ బిఆర్ఎస్ పార్టీ మాత్రమే**
**బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 25 (వార్తాప్రభ) :** ఈనెల 27వ తేదీన వరంగల్ ఎల్కతుర్తిలో బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ అధ్యక్షతన జరగనున్న "చలో వరంగల్" 25వ రజతోత్సవ వేడుకల ఏర్పాట్లపై శుక్రవారం పెట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అధ్యక్షతన నిర్వహించిన సమీక్ష సమావేశంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని జిహెచ్ఎంసి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, దుండిగల్ మున్సిపాలిటీ, కొంపల్లి మున్సిపాలిటీ లకు చెందిన కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాలు హాజరవగా ఈనెల 27వ తేదీ ఆదివారం రోజున వరంగల్లో నిర్వహించే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకల ఏర్పాట్లపై బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వారికి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... నీళ్లు, నిధులు, నియామకాలలో తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న వివక్షతపై కేసీఆర్ తెలంగాణ స్వరాష్ట్ర సాధన తోనే అభివృద్ధి సాధ్యమని నమ్మి 2001 లో టిఆర్ఎస్ పార్టీని స్థాపించారని. పార్టీ స్థాపించిన నాటి నుంచి ఎన్నో అవమానాలను తట్టుకుంటూ తెలంగాణ వానిని వినిపిస్తూ తెలంగాణ ప్రజల గొంతుకై పాలకులతో కొట్లాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహానేత కెసిఆర్ అని అన్నారు. స్వరాష్ట్రాన్ని సాధించిన 10 ఏళ్లలోనే అభివృద్ధి, సంక్షేమాలతో దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా అభివృద్ధి చేసి సస్యశ్యామలం చేసిన ఘనత బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ కే దక్కుతుందన్నారు. ఇంతటి ఘన చరిత్ర కలిగిన బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుంచి భారీ భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లేలా అందరం సమన్వయం చేసుకుంటూ బయలుదేరి వెళ్లి చలో వరంగల్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, మాజీ డిప్యూటీ మేయర్, చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, పార్టీ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిదులు, అనుబంధ సంఘాల సభ్యులు, మహిళా అధ్యక్షురాలు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మిస్ వరల్డ్ పోటీలను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయాలి.పిఓడబ్ల్యు



**మహబూబాబాద్ ఏప్రిల్ 25 (వార్తా ప్రభ)** 72వ ప్రపంచ సుందరి అందాల పోటీలను వ్యతిరేకిస్తూ, రద్దు చేయాలని కోరుతూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని బట్టు అంజయ్య భవనంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ప్రగతిశీల మహిళా సంఘం (పి ఓ డబ్ల్యు) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తిరుపతమ్మ ఊకె పద్మలు మాట్లాడుతూ.... 'మిస్ వరల్డ్' ప్రపంచ సుందరి పోటీలను రద్దు చేయాలి అప్పుల భారంతో కుటుంబాలకు కుటుంబాలే ఆత్మహత్యలకు పాల్పడుతున్న సంఘటనలు, పసిపిల్లలపై అమానుష అత్యాచారాలు , అస్తవ్యస్తంగా మారిన విద్యా వ్యవస్థ, ఆచార్యులు లేని విశ్వ విద్యాలయాలు, ఎండుతున్న పంట పొలాలు, రైతుల ఆత్మహత్యలు, మహిళా రైతుల కడగండ్లు వంటి అనేక సమస్యల పరిష్కారానికి కనీస చర్యలు తీసుకోవడం లేదు ప్రభుత్వాలు. రోజు, రోజుకీ పెరుగుతున్న కుల దురహంకార హత్యలు నిరోధించలేని పాలకులు అందాల పోటీలు మాత్రం నిర్వహించడం విషాదం అన్నారు. ఉద్యోగులకు జీతాలు, రిటైర్ అయినవాళ్ళకు పెన్షన్లు సకాలంలో చెల్లించడంలేదు. వృద్ధాప్య పెన్షన్లు, డబుల్ బెడ్ రూం ఇండ్లు, ఆరు గ్యారంటీలు లాంటి పథాకాలను అమలుచేయకుండా ప్రజల దృష్టిని మళ్లించడానికి కార్పొరేట్ కంపెనీల లాభాల కొరకు మాత్రమే ఉపయోగపడే యీ ప్రపంచ సుందరి పోటీలకు కోట్లాది రూపాయల కేటాయించటం ప్రజా విద్రోహమే అవుతుందన్నారు.స్త్రీల శరీరాలకు కొలతలు విధించి, అశ్లీల ప్రదర్శనలతో తమ సౌందర్య ఉత్పత్తులను అమ్ముకోవడానికి సాధనాలుగా ఈ అందాల పోటీలను నిర్వహించడం దేశ ప్రతిష్టను ఏ విధంగా పెంచుతుందో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పష్టం చేయాలని కోరుతున్నాం. మహిళల ఆకాంక్షలకు వ్యతిరేకంగా జరిగే ఈ 72వ ప్రపంచ సుందరి పోటీలను తెలంగాణ మహిళా, ప్రజా సంఘాలుగా ఏక కంఠంతో వ్యతిరేకిస్తున్నాం. శ్రమ సామర్థ్యాలు గుర్తిస్తూ, క్రీడా ప్రతిభలు , సాంకేతిక, మేధో నైపుణ్యాలు, వృత్తి సామర్థ్యాలు పెంపొందే శిక్షణలు చేపట్టాలి. పని స్థలాల్లో భద్రత, విద్య, వైద్య సౌకర్యాలు, ఉపాధి కల్పన, గ్రామీణ, కుటీర పరిశ్రమలు ఏర్పాటు తదితర అంశాలపై దృష్టి కేంద్రీకరించి మహిళా సాధికారతకు తోడ్పడాలి. వ్యాయామం, గ్రంథ పఠనం వంటి అలవాట్లవైపు స్త్రీలను, పిల్లలను యువతను ప్రోత్సహించి తగిన సౌకర్యాలను కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే అని గుర్తించాలి. ఆరోగ్యం, పరిశుభ్రత, పోషకాహారం, శారీరక శ్రమ వల్లనే నిజమైన, శ్రమైక సౌందర్యం కలుగుతుంది తప్ప కృత్రిమమైన, అసహజమైన హంగులద్దడం వల్ల కాదనే విషయాన్ని పిల్లలకు నేర్పించాలి. నిరర్థక, అనుత్పాదక కార్యకలాపాల కొరకు ప్రజాధనాన్ని ఖర్చు పెట్టడం దేశాభివృద్ధికి ఆటంకమని పాలకులు గ్రహించాలి. సామ్రాజ్యవాద మార్కెట్ల విస్తరణలో భాగంగా జరిగే యీ ప్రపంచ సుందరి పోటీలు వ్యాపార ఉత్పత్తులను అమ్ముకోవడానికి రూపొందించబడినవిగా గ్రహించాలి. మిస్ వరల్డ్ కిరీటాన్ని ఎరగా చూపి, మొత్తం భారతీయ స్త్రీలను సౌందర్య సాధనాలకు వినియోగదారులుగా మార్చడమే యీ పోటీల వెనక వున్న అసలు కుట్రగా గ్రహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు జిల్లా నాయకులు బట్టు బి, పొన్నంరామ, బొల్లం సోమక్క, చిన్నం లక్ష్మి, కవిత ప్రజా సంఘాల నాయకులు పి వై ఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుడుం వీరభద్రం పి వై ఎల్ జిల్లా కార్యదర్శి బట్టు చైతన్య పిడిఎస్యు జిల్లా కార్యదర్శి బోనగిరి మధు, లాలు, ఊకె శేషు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 24 నుండి 30 వరకు అమర వీరుల, అమర జీవుల సంస్మరణ వారోత్సవాలు.

**ఎం. సి. పి. ఐ. (యు) రాష్ట్ర కమిటీ పిలుపు**




**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 25 (వార్తాప్రభ):** మియాపూర్ డివిజన్ లో నడిగడ్డ తాండ లో యం సి పి ఐ (యు) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఏప్రిల్ 24నుండి 30 వరకు అమరవీరుల –అమర జీవుల సంస్మరణ వారోత్సవాలను జరపాలనే నిర్ణయంలో భాగంగా శుక్రవారం మియాపూర్ డివిజన్ నడిగడ్డ తండాలో పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు దేవనూరి నరసింహ అధ్యక్షతన అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా యం సి పి ఐ (యు )మియాపూర్ డివిజన్ కార్యదర్శి ఇస్లావత్ దశరత్ నాయక్ మాట్లాడుతూ తాడిత పీడిత ప్రజల కోసం,మనిషిని మనిషి దోపిడి చేసే వ్యవస్థ మార్పు కోసం,దొరల దోపిడి దారులకు వ్యతిరేకంగా సాగిన పోరాటంలో అమరులైన వీరులను స్మరిస్తూ ఇండ్లు లేని పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు కావాలని ఉప్పెనల ఉధృతమైన ప్రజా పోరాటాలను చూసిన నాటి పాలకవర్గ పార్టీ అయినా కాంగ్రెస్ అండదండలతో భూస్వాములు,ప్రజా కంఠకులు, పీడిత ప్రజా ఉద్యమాలపై కక్ష కట్టి సాగించిన మారణ హెూమంలో ఆణిముత్యం లాంటి విప్లవ ముద్దుబిడ్డలు నేలకొరిగారని గుర్తు చేశారు.కష్టజీవుల రాజస్థాపన కోసం రాజీలేని పోరాటాలు నిర్మించి,ఈ దోపిడి రాజ్యం సృష్టించిన అనేక నిర్బంధాలను,దాడులను,పోలీస్ చిత్రహింసలను ఎదుర్కొని సుదీర్ఘ పోరాటాలలో ప్రయాణిస్తూ అనారోగ్యాలతో మరణించిన కామ్రేడ్స్ అందరిని స్మరిస్తూ వారు చూపిన బాటలో వాటి నిర్మాణాన్ని బలోపతం చేయడానికి అమరవీరుల త్యాగాలు ముందు తీసుకెళ్లడానికి ఎర్ర జెండాను అంకితమై పనిచేసిన అమరవీరుల ఆశయాల చాలా గొప్పవి పేద ప్రజలకు వైద్యం విద్య ఉచితంగా అందించే వరకు ఈ పాలకవర్గ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలను సమీకరించి ఉద్యమాలు నిర్మించి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి మైదం శెట్టి రమేష్, కార్యవర్గ సభ్యులు కర్ర దానయ్య, కమిటీ సభ్యులు దేవనూరి లక్ష్మి, డివిజన్ నాయకులు ఎస్ కే గౌసియా బేగం,స్థానిక పార్టీ సభ్యులు,ఖైరునిషా బేగం, జేబునిస బేగం,ముఖేశ్వరి మనీషా,సంధ్య పాల్గొన్నారు .

# జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ను సందర్శించిన రాచకొండ పోలీస్ కమిషనర్ జి.సుధీర్ బాబు,




**జవహర్ నగర్, ఏప్రిల్25: (వార్తా ప్రభ)** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ రాచకొండ పోలీస్ కమిషనర్ జి.సుధీర్ బాబు, జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ను శుక్రవారం అకస్మాత్తుగా సందర్శించడం జరిగింది. అనంతరం పోలీస్ స్టేషన్ లోని అన్ని విభాగాలను చెక్ చేసి దానికి సంబంధించిన వివరాలను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పోలీస్ స్టేషన్ లో పోలీసుల పనితీరు మరియు పోలీసులు వాడుతున్న టెక్నాలజీ గురించి సిబ్బంది అందరితో కలిసి అడిగి తెలుసుకోవడం జరిగింది. అదేవిధంగా పోలీసులు ఎల్లప్పుడూ కాలనీలో పర్యటిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకోవడం అదేవిధంగా కాలనీలో జరుగుతున్న సమస్యల గురించి వివరాలు తెలుసుకోవాలని ఎలాంటి సంఘటన ఎదురైన వెంటనే స్పందించాలని ఏ విధంగా మారుతున్న ప్రస్తుత అనుగుణంగా టెక్నాలజీ వాడుకోవాలని పోలీస్ సిబ్బందికి సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి జోన్ ఏడి డి ఎల్ డిసిపి వెంకటరమణ, మరియు కుషాయిగూడ ఏసిపి మహేష్, మరియు ఇన్స్పెక్టర్ జవహర్ నగర్ సైదయ్య, మరియు డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, పోలీస్ స్టేషన్ ఎస్ఐలు, మరియు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# దాడులతో జాతీయ సమైక్యతను దెబ్బతీయలేరు

**ఉగ్రవాదుల చర్యను తిప్పికొట్టాలి**
**జామితే ఉమ్మ హింద్ జిల్లా అధ్యక్షుడు మౌఫ్తి మాజర్ ఖాస్మీ**

**కోరుట్ల, ఏప్రిల్ 25 (వార్తా ప్రభ)** ఉగ్రవాదులు జరిపే దాడులతో భారతీయుల జాతీయ సమైఖ్యత దెబ్బతినదని జామితే ఉమ్మ హింద్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు మౌఫ్తి మాజర్ ఖాస్మీ అన్నారు..కాశ్మీర్ లోని పహల్గవ్ లో ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో మృతిచెందినవారి ఆత్మలు శాంతించాలనికోరుకుంటూ జామితే ఉమ్మ హింద్ పట్టణాధ్యక్షుడు మౌఫ్తి ముజీబుర్ రహ్మాన్ ఆధ్వర్యంలోశుక్రవారం జుమ్మ నమాజ్ అనంతరం పట్టణంలోని కార్గిల్ చౌక్ వద్దమృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి కొవ్వొత్తులు వెలిగించి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జామితే ఉమ్మ హింద్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు మౌఫ్తి మాజర్ ఖాస్మీమాట్లాడుతూ ఉగ్రవాదులు అత్యంత హేయంగా వ్యవహరిస్తూదాడులు జరిపినంత మాత్రాన భారతీయుల మధ్య ఉన్నసోదరభావాన్ని చెరిపి వేయలేరని అన్నారు. ఉగ్రవాదుల దాడిలో ఇతర మతస్థులతో పాటు ముస్లింలు సైతం చనిపోయినవిషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలని కోరారు. ఉగ్రవాదదాడులు జరిగిన ప్రతీసారి వాటిని ఒక మతానికి ఆపాదిస్తూ అసత్య ప్రచారం చేయడం కేవలం రాజకీయ దురుద్దేశమేనని అన్నారు. ఇస్లాం ఎప్పుడు శాంతిని ప్రబోధిస్తుందని అది ఉగ్రవాదన్ని సహించదన్నారు.ఉగ్రవాదుల పిరికిపంద చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని కేంద్ర ప్రభుత్వం వారిపై ఉక్కు పాదం మోపి అంతమోదించల్సిన అవసరం ఉందన్నారు.పహల్గవ్ లో ఉగ్రవాదులు దాడిలో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు తమ సంఘం తరుపున ప్రగాఢ సంతాపం,సానుభూతిని వ్యక్తం చేశారు. మృతి చెందిన కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం అండగా నిలవాలన్నారు.

# బిఆర్ఎస్ రజితోత్సవ సభకు ప్రజలు వేలాదిగా తరలి రావాలి

**తొర్రూర్ మాజీ 11వ వార్డ్ కౌన్సిలర్ కర్నే నాగజ్యోతి నాగరాజు**



**తొర్రూర్ ఏప్రిల్ 25 (వార్తా ప్రభ)** టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో, ఏప్రిల్ 27న వరంగల్ జిల్లా ఎలుకతుర్తి, లో తలపెట్టిన రజితోత్సవ సభకు, తొర్రూర్ పట్టణ పరిధిలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు వేలాదిగా తరలిరావాలని, తొర్రూర్ మున్సిపల్ 11వ వార్డు మాజీ కౌన్సిలర్ కర్నే నాగజ్యోతి నాగరాజ్ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆధ్వర్యంలో 2001 సంవత్సరంలో బిఆర్ఎస్ పార్టీని ఏర్పాటు చేసి, నీళ్ల నిధులు నియమకాలంటూ సాగిన ఉద్యమంలో, కెసిఆర్ పోరాట స్ఫూర్తితో 2014లో తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని, దానిలో భాగంగానే కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉండగా తెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని వారుఈ సందర్భంగా గుర్తు చేశారు. బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 24 సంవత్సరాలు గడిచిందని, దానిలో భాగంగానే పార్టీ రజతోత్సవ వేడుకలు జరపాలని నిర్ణయించి వరంగల్ జిల్లా ఎలుకతుర్తి వేదికగా ఈనెల 27న, సుమారు 10 లక్షల మందితో ఈ సభ జరగబోతుందని, దానికి తొర్రూరు పట్టణ పరిధిలో ఉన్న ఆయా గ్రామాల నుండి వేలాదిగా తరలి ఈ సభను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

# మల్కాజిగిరిలో మూడవ రోజు చెట్టు కిందనే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం



**మల్కాజిగిరి :ఏప్రిల్ 25 : (వార్తాప్రభ ప్రతినిధి)** మల్కాజిగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లేకపోవడం వలన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వానికి తెలియజేయడానికి వినూత్నంగా నిరసన తెలిపారు స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి.
జీహెచ్ఎంసి కార్యాలయం ఎదుట ఉన్న చెట్టు కింద కూర్చొని ప్రజలతో కలిసి ఎమ్మెల్యే ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు అందుబాటులో ఉండేలా ఒక శాశ్వత క్యాంపు కార్యాలయం ఏర్పాటు చేయాలని ఇప్పటికే ఎన్నిసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా, అధికారుల వద్ద విజ్ఞప్తులు చేసినా ఎలాంటి స్పందన లభించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో చెట్టు కిందే తాత్కాలికంగా క్యాంపు కార్యాలయాన్ని ఏర్పాటు చేసి ప్రజల సమస్యలు స్వయంగా విని పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారు. తమ బాధలు చెప్పుకునేందుకు ఎక్కడికి వెళ్లాలో తెలియక సందిగ్ధంలో ఉన్న మల్కాజిగిరి ప్రజలకు ఇది కొంత ఊరట కలిగించిన విషయమైంది.అదేవిధంగా %జవీ=ళీ% చెక్కులు నేరేడ్మెట్ డివిజన్ కు చెందిన ఆరుగురికి రూ.2,00,500 ,వినాయక నగర్ కు చెందిన 9 మందికి రూ.4,01,500, గౌతమ్ నగర్ డివిజన్ కు చెందిన ఏడుగురికి రూ.2,38,500 మొత్తం 22 మంది లబ్ధిదారులకు రూ.8,60,500 విలువ గల %జవీ=ళీ% చెక్కులను ఎమ్మెల్యే గారి చేతుల మీదుగా కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ బి ఆర్ ఎస్ ముఖ్య నాయకులతో కలిసి పంపిణీ చేశారు.ఈ యొక్క కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బద్దం పరశు రాం రెడ్డి, రావుల అంజయ్య, జేపీసీ వెంకన్న , మురుగేష్, జీకే హనుమంతరావు, రాము యాదవ్, అమినుద్దీన్, శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త నినాదంతో పారిశ్రామిక ప్రగతి సాధిద్దాం

**- ప్రతి కుటుంబంలో ఒక మహిళను పారిశ్రామికవేత్తను చేయాలన్నదే లక్ష్యం - స్వయం సహాయక సంఘాల మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి- ఇప్పటికే విజయ పథంలో పయనిస్తున్న వారిని ఆదర్శంగా తీసుకోవాలి - ఆలోచనకు ఆశయం తోడైతే పారిశ్రామికవేత్తగా ఎదిగేందుకు అవకాశం- ప్రతి పారిశ్రామికవేత్తా పది మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలి - స్వర్ణాంధ్ర ఏ 2047, పీ-4 అమల్లో జిల్లాను అగ్రగామిగా, ఆదర్శవంతంగా నిలుపుదాం - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**










**విజయవాడ, ఏప్రిల్ 25 : (వార్తాప్రభ ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పారిశ్రామిక రంగాన్ని ప్రగతి పథంలో పయనింపజేసేందుకు, పెద్దఎత్తున పెట్టుబడులను, వ్యవస్థాపకతను, ఉపాధిని, ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు గౌరవ ముఖ్యమంత్రి దార్శనికతతో ప్రభుత్వ ప్రతిష్టాత్మక ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త నినాదాన్ని గొప్ప ఉద్యమంగా ముందుకు తీసుకెళ్లేందుకు కృషిచేస్తున్నామని, ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త నినాదంతో పారిశ్రామిక ప్రగతి సాధిద్దామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు.శుక్రవారం విజయవాడ రైతు శిక్షణ కేంద్రంలో ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్తపై ఏర్పాటుచేసిన కార్యశాలను కలెక్టర్ లక్ష్మీశ ప్రారంభించారు. మహిళల సారథ్యంలో ఇప్పటికే విజయవంతంగా నడుస్తున్న వివిధ సంస్థలు ఏర్పాటుచేసిన ఉత్పత్తుల స్టాళ్లను పరిశీలించారు. కార్యక్రమంలో భాగంగా ఓ చిన్న ఆలోచనను గొప్ప ప్రాజెక్టుగా మలిచి విజయవంతమైన వ్యాపారంగా తీర్చిదిద్దడంలో మహిళా పారిశ్రామికవేత్తల అసోసియేషన్ (ఏఎల్ఈఏపీ) పోషిస్తున్న కీలకపాత్రను అసోసియేషన్ ప్రతినిధులు వివరించారు. ఇప్పటికే పరిశ్రమలను విజయవంతంగా నిర్వహిస్తున్న ఎనిమిది మంది పారిశ్రామికవేత్తలు తమ కార్యకలాపాలను వివరిస్తూ భవిష్యత్తులో పారిశ్రామికవేత్తలుగా ఎదగాలనుకునే మహిళలను చేయిపట్టి నడిపించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. పునర్భవ శక్తివేల్ (పునర్భవ సస్టైనబుల్ ప్రొడక్ట్స్), సీహెచ్ జితేంద్రియ (ఆకృతి బయోగ్రీన్), కీర్తన (9 నట్జ్), మాధురి (శ్రీ శ్యామలాంబ ఫుడ్ ప్రొడక్ట్స్), శ్రీకాంత్ (శ్రీకాంత్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్), నవీన్ (ట్విల్స్), డి.విజయదుర్గ (శ్రీ సహస్ర ఇండస్ట్రీస్), పార్వతి (మన అర్బన్ బౌల్).. స్వయం సహాయక సంఘాల మహిళలకు విలువైన సూచనలు ఇచ్చారు. చేతిలో చిల్లిగవ్వ లేకున్నా పారిశ్రామికవేత్తగా ఎదిగి తనతో పాటు మరో పదిమందికి ఉపాధి కల్పించాలనే దృఢ సంకల్పం, ఆలోచనకు ఆశయం తోడైతే విజయవంతంగా ముందుకెళ్లొచ్చని పారిశ్రామికవేత్తలు స్పష్టం చేశారు.

**పేదరికం లేని రాష్ట్రం లక్ష్యంగా..** కార్యశాల ఉద్దేశాన్ని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మీడియాకు వివరించారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో సుస్థిర అభివృద్ధికి, పేదరికం లేని రాష్ట్ర ఆవిష్కరణకు ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా స్వర్ణాంధ్ర ఏ 2047 విజన్ డాక్యుమెంట్ను ఆవిష్కరించిందని.. ఈ లక్ష్యాలను చేరుకునే క్రమంలో గౌరవ ముఖ్యమంత్రి వన్ ఫ్యామిలీ-వన్ ఎంట్రప్రెన్యూర్ నినాదంతో ముందుకెళ్తున్నారన్నారు. జిల్లాస్థాయిలో ఈ లక్ష్యాన్ని చేరుకునేందుకు ప్రత్యేక కార్యాచరణతో వెళ్తున్నామని, ఇందులోభాగంగా గ్రామీణ, పట్టణ స్వయం సహాయక సంఘాల మహిళలను ఇప్పటికే విజయవంతంగా పారిశ్రామిక యూనిట్లను నిర్వహిస్తున్న మహిళా పారిశ్రామికవేత్తలను ఒకేవేదికపైకి తీసుకొచ్చేందుకు వర్క్షాప్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇప్పటికే ఎంట్రప్రెన్యూర్గా రాణిస్తున్న వారికి, భవిష్యత్తులో పారిశ్రామికవేత్తలుగా ఎదగాలనే ఆసక్తి ఉన్నవారికి ఈ వర్క్షాప్ మంచి వేదికగా నిలిచిందన్నారు. ఒక మంచి ఆలోచనను వ్యాపార నమూనాగా తీర్చిదిద్దడం, ప్రభుత్వ పరంగా అందుబాటులో ఉన్న పథకాలు, బ్యాంక్ లింకేజీ రుణాలను సద్వినియోగం చేసుకోవడం, సరికొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడం, ఆన్లైన్ మార్కెటింగ్ వంటి అవకాశాలు, శిక్షణ కార్యక్రమాలను అందిపుచ్చుకోవడం వంటివాటిని ఈ కార్యశాలలో జిల్లా స్వయం సహాయక సంఘాల మహిళలకు వివరించడం జరిగిందన్నారు. ఈ ఏడాది స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ. 855 కోట్ల మేర జీవనోపాధి రుణాలు మంజూరు జరుగుతున్నందున వాటిని సద్వినియోగం చేసుకునేలా మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా జిల్లా అధికార యంత్రాంగం.. పారిశ్రామిక సంఘాల భాగస్వామ్యంతో చేయూతనందిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని దాదాపు 4.50 లక్షల స్వయం సహాయక సంఘాల మహిళలకూ అవగాహనకల్పించడం జరుగుతుందని.. ప్రతి మహిళా పారిశ్రామికవేత్తగా ఎదగాలనేదే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. అవసరమైన శిక్షణ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు నిర్వహించనున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

**2047 నాటికి రూ. 55 లక్షల తలసరి ఆదాయం లక్ష్యం:** 2024-25లో ఎన్టీఆర్ జిల్లా తలసరి ఆదాయం రూ. 2.52 లక్షలుగా ఉందని.. 2047 నాటికి రూ. 55 లక్షల తలసరి ఆదాయాన్ని లక్ష్యంగా నిర్దేశించుకోవడం జరిగిందని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. ఈ లక్ష్యాలను చేరుకోవాలంటే ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త సాకారానికి కృషిచేయాల్సిన అవసరముందన్నారు. వయసు, విద్యార్హతలతో సంబంధం లేకుండా ఆలోచన, ఆశయంతో పాటు కష్టపడే మనస్తత్వం ఉన్న వారందరికీ ప్రభుత్వం పరంగా ఆర్థిక సహాయం, అధునాతన శిక్షణ, మార్కెటింగ్ సదుపాయాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. రూ. 2 లక్షల పెట్టుబడితో కోట్లాది రూపాయల టర్నోవర్తో ముందుకెళ్తున్న మహిళా పారిశ్రామికవేత్తలను ఆదర్శకంగా తీసుకోవాలని సూచించారు. ఎన్టీఆర్ జిల్లా స్థూల జిల్లా దేశీయోత్పత్తి (జీడీడీపీ)లో సేవా రంగం వాటా 2024-25లో దాదాపు 68 శాతంగా ఉందని.. ఈ నేపథ్యంలో సేవారంగంలో పారిశ్రామిక అవకాశాలను అందిపుచ్చుకునేందుకు కృషిచేయడం జరుగుతోందని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు.కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ ఏఎన్వీ నాంచారరావు, యూసీడీ పీవో పి.వెంకట నారాయణ, జిల్లా గ్రామీణ సమాఖ్య అధ్యక్షులు కల్పన, అర్బన్ సమాఖ్య అధ్యక్షులు మీనాక్షి, అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్ప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా రాష్ట్ర సారథి కనకదుర్గమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్....



**కృత్తివెన్ను, ఏప్రిల్ 25 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను మండలనికి చెందిన పలువురు నిరుపేద కుటుంబానికి చెందిన వారు పేదలు పలు ఆసుపత్రులలో వివిధ రకాల చికిత్సలు పొందిన వారికి ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ సిఫారసుతో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరు అయిన చెక్కులను లబ్దిదారులకు శుక్రవారం పంపిణి చేశారు. ఈ సందర్భముగా కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ.... ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు ఎంతో ఉపయోగపడుతున్నదని, ఇంటి పెద్ద కొడుకుగా చరిత్రలో నిలిచిపోతారని ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ కొనియాడారు. తమను ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆదుకున్న ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ కి పార్టీ నేతలు లబ్దిదారులు ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి సహాయనిధి లబ్దిదారుల వివరాల లో కి వెలితే .చిల్లిముంత వెంకటేశ్వరరావు=74,497/- బొమ్మిడి సంతోష్ =32,900/-i శీరణం దేవి నాగమణి=1,70,762/- తమ్ము నందిని=17,000/- తమ్ము గణపతి=24,360/- లబ్ది పొందరు ఈ కార్యక్రమం లో కూటమి నాయుకులు తదితరులు పాల్గొన్నారు

## గుడివాడ వాకర్స్ ఆధ్వర్యంలో మలేరియా దినోత్సవం..



**గుడివాడ,ఏప్రిల్ 25 (వార్తాప్రభ) :** ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఉదయం స్థానిక ఎన్టీఆర్ స్టేడియం (గ్రౌండ్స్) నందు ది గుడివాడ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫ్లిప్ కార్డులు ప్రదర్శించి.. మలేరియా మీద అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వాకర్స్ మిత్రులందరికీ మలేరియా నివారణ చర్యలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డి.వి. సత్యనారాయణ, ట్రెజరర్ చలువాది మోహన్‌రావు, జిల్లా గవర్నర్ సనకా సుబ్బారావు, జిల్లా ట్రెజరర్ చిన్నం గంగాధరరావు, పామర్తి కేశవ, సామి రామ్మోహన్ రావు, తాతా భాస్కర్‌రావు, సి.హెచ్ మల్లిక్, వీరశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

**తారకరామా వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో.. :** శుక్రవారం ఎన్టీఆర్ స్టేడియంలో ఉదయం తారకరామా వాకర్స్ క్లబ్ గుడివాడ అధ్యక్షులు మెరుగుమాల బ్రహ్మయ్య ఆధ్వర్యంలో ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా సభ్యులకు మలేరియా వ్యాధి వ్యాప్తి చెందకుండా నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి ఫ్లై కార్డుల ప్రదర్శన చేయడమైనది. ఈ కార్యక్రమంలో వాకర్ ఇంటర్నేషనల్ జిల్లా గవర్నర్ సనక సుబ్బారావు, జిల్లా కార్యదర్శి చిన్నం గంగాధరరావు, పిఆర్వో వీరశేఖర్, సిహెచ్ మల్లిక్, పామర్తి కేశవరావు, సామి రామ మోహన్ రావు, చలువాది మోహనరావు, దర్శి సత్యనారాయణ, జే వి లక్ష్మీనారాయణ, చంద్రశేఖర్ రెడ్డి, సాక్షి రమేష్ మరియు సహ కార్యదర్శి దాసరి సురేష్ తదితర సభ్యులు హాజరయ్యారని కార్యదర్శి బచ్చు రాధాకృష్ణ తెలిపారు.

## కాశ్మీర్ పహల్గామ్ లో ఉగ్రవాదుల దాడికి నిరసనగా కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ




**అమలాపురం,ఏప్రిల్ 25 (వార్తాప్రభ) :** అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్ అయితా బత్తుల సుభాషిణి ఆధ్వర్యంలో అమలాపురం స్థానిక గడియారస్తంభం సెంటర్ వద్ద కాశ్మీర్ పహల్గామ్ లో ఉగ్రవాదుల దాడికి నిరసన తెలియజేస్తూ భగవంతుడు వారి ఆత్మకు శాంతి కలుగు చేయాలని కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ చేయడం జరిగినది. దేశంలో కాశ్మీర్ గొప్ప పర్యాటక కేంద్రం , కాశ్మీర్ అందాలను అ ఆహ్లాదకరమైన వాతావరణం చూడడానికి ప్రపంచ వ్యాప్తంగా పర్యాటకులు, నూతనంగా వివాహం చేసుకున్న ఎన్నో కొత్త జంటలు ప్రతి సంవత్సరము రెండు కోట్లకు పైగా పర్యాటకులు పర్యటించడానికి కాశ్మీర్ వస్తూ ఉంటారు. అటువంటి పరిస్థితులలో కాశ్మీర్ పహల్గామ్ లో ఉగ్రదాడులు జరిగిన సమయంలో ఏ విధమైన సెక్యూరిటీ కాని , భద్రత కాని ,ఆర్మీ వాళ్ళు కాని అక్కడ ఎందుకు లేరు పటిష్టమైన భద్రత ఉంటే పర్యాటకులకు ఏ విధమైన ప్రాణనష్టం కలిగుండేది కాదు. 30 మంది చనిపోవడం కొంత మంది క్షతగాత్రులు కావడం ప్రపంచ వ్యాప్తంగా ఈ ఉగ్రదాడి ప్రతీ ఒక్కరి మనస్సు లను కలిచి వేస్తోంది. కేవలం కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వలనే 30 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయారని, బి జె పి నరేంద్రమోడీ పాలనలో సామాన్యుల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయింది దేశంలో శాంతిభద్రతల కోసం ఎంతో గొప్పగా చెప్పుకునే ప్రధాని నరేంద్ర మోడీ కాశ్మీర్ల్ పహల్గామ్ లో జరిగిన ఉగ్రవాదుల దాడికి కేంద్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించి నరేంద్ర మోడీ,హోం మంత్రి రక్షణ మంత్రి వేంటనే రాజీనామా చేయాలని అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం కో -ఆర్డినేటర్ అయితాబత్తుల సుభాషిణి డిమాండు చేశారు.



శుక్రవారం మున్సిపల్ షాప్స్ అసోసియేషన్ ప్రతినిధులు గుడివాడ మున్సిపల్ కమిషనర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన ఎస్. మనో హర్ ని.. ఆయన చాంబర్ నందు మర్యాదపూర్వకంగా కలసి ఆయ నకు స్వాగతం పలుకుతూ చిరు సన్మానం చేసినారు. ఈ కార్యక్ర మంలో అసోసియేషన్ అధ్యక్షులు యోగమిత్ర శ్రీనివాస్, రాయపల్లి కృష్ణ, సయ్యద్ గఫార్, సప్పా అప్పారావు, మెండం సుధాకర్, చుండి వేణు, మల్లి, శివ, కొత్త సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.
-గుడివాడ,ఏప్రిల్ 25 (వార్తాప్రభ) :

# సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్ : ఎమ్మెల్యే రాము

● ప్రజల నుండి సమస్యల వినతులను స్వీకరించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము..



**గుడివాడ,ఏప్రిల్ 25 (వార్తాప్రభ) :** ప్రజా సమస్యలు పరిష్కారమే ప్రజా దర్బార్ ముఖ్య ఉద్దేశ్యమని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక టిడిపి కార్యాలయం (ప్రజా వేదిక) లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ప్రజా దర్బార్ నిర్వహించి, ప్రజల నుండి సమస్యల వినతులను స్వీకరించారు. ప్రజా సమస్యలను సావధానంగా విన్న ఎమ్మెల్యే పలు సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులకు ఫోన్లు చేసి తక్షణ చర్యలు తీసుకున్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించడానికి అధికారులు, ఉద్యోగులు చొరవ చూపాలని వాటికి పరిష్కారం చూపించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి సూచించారు. కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు గుడివాడ ప్రజావేదిక కార్యాలయం నిరంతరం అందుబాటులో ఉంటుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. ప్రజా శ్రేయస్సే సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఆయన పునరుద్ఘాటించారు. ప్రజా దర్బార్లో గుడివాడ 27, 28, 29 వార్డుల ప్రజలతో పాటుగా నియోజకవర్గంలోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజలు సమస్యల వినతులను ఎమ్మెల్యే రాముకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, గుడివాడ రూరల్ టిడిపి అధ్యక్షుడు వాసే మురళి, నందివాడ మండల అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవి, గుడివాడ పట్టణంలోని పలు ప్రాంతాలకు చెందిన కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాద దాడి ఘటన నిరసిస్తూ.. టిడిపి -జనసేన శ్రేణుల మానవాహారం



**గుడివాడ,ఏప్రిల్ 25 (వార్తాప్రభ) :** జమ్మూ కశ్మీర్ -ఉగ్రవాద దాడి ఘటనపై డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాలు ప్రకారం 3 రోజుల పాటు నిరసన కార్యక్రమాలలో భాగంగా మూడో రోజున గుడివాడ -ఏలూరు రోడ్ నందు ఉదయం జనసేన పార్టీ, తెలుగుదేశం పార్టీలు, ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ లు కలిసి నాయకులతో మానవహారం చేయటం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ భారత దేశంలో ఎన్నడూ జరగని విధంగా టెర్రరిస్ట్ లు యాత్రికులును చంపటం చాలా బాధాకరం, భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీకి అండగా ఉండి టెర్రరిస్టలకు తగిన శిక్ష పడాలి అని ప్రజలు అందరూ ఎకతాటి మీద కుల మతాలకు అతీతంగా ఉండాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చేకూరి జగన్, మాజీ మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసారావు, రూరల్ మండలం అధ్యక్షులు వాసే మురళీ, జనసేన పట్టణ అధ్యక్షులు మజ్జి శ్రీనివాస రావు, ఉపాధ్యక్షులు వేమూరి త్రినాథ్, ప్రధాన కార్యదర్శి సాయన రాజేష్, ఐటి కోఆర్డినేటర్ చింతా రామకృష్ణ, రూరల్ మండల అధ్యక్షుడు ఇంటూరి గజేంద్ర, దుర్గా రావు, షేక్ మీరా షరీఫ్, లంకపల్లి రాజా, గుండు వెంకట్రావు, సుంకర వెంకట. వీరమహిళలు సౌమ్య, భవాని, దుర్గా, తెలుగు మహిళ వీరమాచినేని శైలజ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో త్రాగునీటి ఎద్దడి రానీయొద్దు : ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

● గుడివాడ హెడ్ వాటర్ వర్క్సులో పర్యటించిన ఎమ్మెల్యే.. ● ఎమ్మెల్యే రాము కృషితో.. అందుబాటులోకి వచ్చిన పాత ఎస్.ఎస్ ట్యాంక్ ● గుడివాడలో అభివృద్ధి పనులు, శానిటేషన్ మెరుగుపై అధికారులతో సమావేశమైన ఎమ్మెల్యే..





**గుడివాడ,ఏప్రిల్ 25 (వార్తాప్రభ) :** ప్రస్తుత వేసవి సీజన్లో గుడివాడ ప్రజలు త్రాగునీటి ఎద్దడి ఎదుర్కోకుండా అన్ని విధాల చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. పట్టణంలోని హెడ్ వాటర్ వర్క్స్ ను అధికార యంత్రాంగంతో కలిసి ఎమ్మెల్యే రాము శుక్రవారం ఉదయం సందర్శించారు. ఈ సందర్భంగా కొత్త, పాత సమ్మర్ స్టోరేజి ట్యాంకుల్లో మోటార్ల ద్వారా నీటిని నింపే ప్రక్రియను పరిశీలించారు. అనంతరం పట్టణ అభివృద్ధి, శానిటేషన్ మెరుగు, తదితర ప్రజా సమస్యలపై పురపాలక సంఘ కార్యాలయంలో.. అధికార యంత్రాంగంతో ఎమ్మెల్యే రాము సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై అధికారులతో ఎమ్మెల్యే రాము మాట్లాడారు. శానిటేషన్ మెరుగు, ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించడంపై అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మీడియాతో మాట్లాడుతూ వేసవిలో ప్రజలకు నీటి సమస్య రాకుండా చూడడానికి అనేక రకాల చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. మున్సిపల్ అధికార యంత్రంగామంతా నీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. కొత్త ఎస్ఎస్ ట్యాంకుతో పాటుగా, పాత ఎస్ఎస్ ట్యాంక్ అందుబాటులోకి రావడంతో.. 6.5 మిలియన్ లీటర్ల నీటిని నిల్వ చేసే వేసులుబాటు లభించిందన్నారు. ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించడం, రోడ్ల అభివృద్ధి, పరిసరాల పరిశుభ్రత, డ్రైనేజీల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. త్వరలో గుడివాడలో రోడ్ల అభివృద్ధి పనులు ప్రారంభమవుతాయని ఎమ్మెల్యే రాము తెలిపారు. దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని.. ప్రజల సహకారంతో స్వచ్ఛ గుడివాడ రూపకల్పనకు కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ సింహాద్రి మనోహర్, అసిస్టెంట్ కమిషనర్ పీ. శ్రీనివాసరావు, ఎ.సి.పీ వి.ఏసుబాబు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఏఎస్ఎన్ ప్రసాద్, డీఈలు వరప్రసాద్, సతీష్ చంద్ర, ఎన్.శివాజీ, ఏ.ఈలు షేక్ రఫీ, జె.రాజేష్, మేనేజర్ జీ.టి నాయుడు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## విజయవాడలో అనధికార విదేశీ మద్యం నిల్వలు - ఒకరు అరెస్ట్



**విజయవాడ,ఏప్రిల్ 25 (వార్తాప్రభ) :** విశ్వసనీయ సమాచారం ఆధారంగా, మల్టీ జోన్-II, మంగళగిరికి చెందిన ఎన్ఫోర్స్‌మెంట్ సూపరింటెండ్ సి. మధు బాబు ఆధ్వర్యంలో, విజయవాడ వెస్ట్ ఎక్సైజ్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ, సిబ్బంది సహకారంతో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలో అనేక రాష్ట్రాలు, విదేశీ బ్రాండ్లతో కూడిన స్కాచ్ మద్యం నిల్వలు వెలుగులోకి వచ్చాయి. ఈ దాడిలో 123 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. ఇవి 30 మిల్లీలీటర్ల నుండి 2 లీటర్ల వరకు వివిధ పరిమాణాలలో ఉన్నాయి. స్వాధీనం చేసుకున్న మద్యం బ్రాండ్లు గోవా, కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో పాటు మలేసియా, సింగపూర్ వంటి విదేశాల నుండీ తీసుకువచ్చినవిగా గుర్తించారు. ఈ మద్యం నిల్వను విజయవాడ వెస్ట్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని నున్న రోడ్‌లోని తోటవారి వీధిలోని శ్రీ కృష్ణ రెసిడెన్సీలో ఉన్న ఓ గృహంలో గుర్తించారు. చట్టపరమైన నోటీసు జారీ చేసి ఇంట్లో సోదా నిర్వహించి ఒక మహిళను అరెస్ట్ చేశారు. ప్రాథమిక విచారణలో, ఆమె అనేక ప్రాంతాలు సందర్శించినప్పుడు ఈ మద్యం కొనుగోలు చేసి ఇంట్లో నిల్వ చేసిందని అంగీకరించింది. ఆమె ఒక వివాహాలు, ఇతర ప్రైవేట్ ఈవెంట్లకు ఈవెంట్ మేనేజర్‌గా పని చేస్తూ, అలాంటి సందర్భాల్లో విజయవాడలోని ఎలైట్ వర్గాలకు మద్యం సరఫరా చేస్తుందని వెల్లడించింది. ఎక్సైజ్, జీఏడి ( రాజకీయం) శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా ఆదేశాల మేరకు, ఎక్సైజ్ కమిషనర్ నిషాంత్ కుమార్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ పర్యవేక్షణలో నిర్వహించబడింది. ఈ కేసు విజయవాడ వెస్ట్ ఎక్సైజ్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ ద్వారా మల్టీ జోన్-II, ఎస్.టి.ఎఫ్., మంగళగిరి మార్గదర్శకత్వంలో నమోదు చేయబడింది. మరింత దర్యాప్తు కొనసాగుతోంది.

## ఉపాధ్యాయుల ఉమ్మడి సర్వీస్ రూల్స్ పై దృష్టి సారించాలి...

● ముఖ్య మంత్రి కి విజ్ఞప్తి చేసిన డీ.శ్రీను, మోహన్ రెడ్డి,వెంకట రెడ్డి, వేంకటేశ్వర రావు



**విజయవాడ,ఏప్రిల్ 25 (వార్తాప్రభ) :** రాష్ట్రం లో ప్రభుత్వ, పంచాయతీరాజ్ ఉపాధ్యాయుల కు ప్రయోజనం చేకూర్చే విధంగా ఉమ్మడి సర్వీసు రూల్స్ ఏర్పాటు చేసి అమలు చేసేలా చారిత్రాత్మక ఉత్తర్వులను విడుదల చేయాలని పిఆర్టియు మాతృ సంఘ తెలంగాణ నాయకులు, తెలంగాణ శాసన మండలి మాజీ సభ్యులు బి.మోహన్ రెడ్డి, డెమొక్రటిక్ పిఆర్టియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు,డాక్టర్ డి. శ్రీను ప్రధాన కార్యదర్శి పి. వెంకటేశ్వరరావు తెలంగాణ పి. ఆర్.టి.యు,మాజీ అధ్యక్షులు పి. వెంకటరెడ్డి శుక్రవారం ఉదయం విజయవాడ వెలగ పూడి సెక్రెటేరియట్ లో ముఖ్యమంత్రి ని వారి కార్యాలయం లో కలిసి విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ పి. ఆర్.టి.యు, వ్యవస్థపకుడు మోహన్ రెడ్డి మాట్లాడుతూ గతం లో చంద్రబాబు నాయుడు హయాంలో జి.ఓ,నెం.505,. 538, సాధించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వేలాది మంది ఉపాధ్యాయుల కు పదోన్నతులు కల్పించామని అదే పద్ధతి లో వేలాది మంది ప్రభుత్వ, పంచాయతీ రాజ్ ఉపాధ్యాయులకు ప్రయోజనం కలిగించేలా ఉమ్మడి సర్వీసులు అమలు చేయాలని కోరామన్నారు. డెమొక్రటిక్ పి.ఆర్ టి.యు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు డా. డి.శ్రీను మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయుల పాత బకాయిల్లో 7100 కోట్ల రూపాయలు చెల్లించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ పెండింగ్ డి.ఏ, ల చెల్లింపుకు నూతన పిఆర్సి ఏర్పాటుకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు.రాష్ట్రం లోని ఉపాధ్యాయుల సమస్యల పై ముఖ్య మంత్రి సానుకూల స్పందన వ్యక్తం చేస్తూ ఉపాధ్యాయ ప్రయోజనాలకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడు చెప్పినట్లు డి.శ్రీను తెలియజేశారు.

## గోవులకు వరిగడ్డి వితరణ



**పెనుగంచిప్రోలు, ఏప్రిల్ 25 (వార్తాప్రభ) :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములోని ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలు గ్రామంలో కొలువై ఉన్న శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం గోశాల లోని గోవులకు తెలంగాణ రాష్ట్రం సూర్యాపేట జిల్లా కోదాడ మండలం తమ్మర బండపాలెం గ్రామ రైతు సామినేని వేంకటేశ్వర్లు గోవులకు 65. వరిగడ్డి కట్టలు వారి సొంత ఖర్చులతో గోవులకు దానంగా సమర్పించినారు. వారికి దేవస్థానం డిప్యూటి కమిషనర్ మరియు కార్య నిర్వహణ అధికారి కిశోర్ కుమార్,మరియు చైర్మన్ జంగాల, శ్రీనివాస్ అభినందనలు తెలిపినారు. దాతలకు దర్శనం కల్పించి ప్రసాదాలు అందించడం జరిగినది.

## శ్రీ తిరుపతమ్మ అమ్మవారి సన్నిధిలో ఐ.పీ.ఎస్. సౌమ్య రెడ్డి



**పెనుగంచిప్రోలు, ఏప్రిల్ 25 (వార్తాప్రభ) :** శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానమునకు ట్రైనింగ్ ఐపీఎస్ సౌమ్య రెడ్డి శుక్రవారం శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దర్శనం చేసుకున్నారు. దేవస్థానం తరుపున వారికి దర్శనం ఏర్పాటు చేయడమైనది. అనంతరం ఆశీర్వచనం చేసి శేష వస్త్రాలు, తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ ఐ. అర్జున్, ఆలయ వేదపండితులు, అర్చకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వెనిగండ్లను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన కమిషనర్ మనోహర్..



**గుడివాడ,ఏప్రిల్ 25 (వార్తాప్రభ) :** గుడివాడ మున్సిపల్ కమిషనర్ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన మనోహర్.. ఆయన స్వగృహంలో గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రామును శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు కమిషనర్ మనోహర్ పూల మొక్కను అందించారు. అనంతరం పట్టణ స్థితిగతులపై కొద్దిసేపు కమిషనర్ తో ఎమ్మెల్యే రాము మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ, పట్టణ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని ఈ సందర్భంగా నూతన కమిషనర్ కు ఎమ్మెల్యే రాము సూచించారు. ప్రజలకు మంచి జరిగే కార్యక్రమాలకు తన సంపూర్ణ సహకారం ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు. ప్రభుత్వ సేవలు ప్రజలకు పారదర్శకంగా అందేలా, పురపాలక సంఘం పనిచేయాలని ఎమ్మెల్యే రాము కమీషనర్ తో అన్నారు. ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తూ, మున్సిపల్ అధికారులు, సిబ్బంది సహకారంతో ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ గుడివాడ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఈ సందర్భంగా నూతన కమిషనర్ మనోహర్ పేర్కొన్నారు.

## ఠాగూర్ లైబ్రరీలో వేసవి శిక్షణ శిబిరం

● ఏప్రిల్ 28 నుంచి జూన్ 6 వరకు

● కంచల నాగరాజు వెల్లడి



**విజయవాడ,ఏప్రిల్ 25 (వార్తాప్రభ) :** విజయవాడలోని ఠాగూర్ గ్రంథాలయంలో విద్యార్థులకు వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నామని గ్రేడ్-1 గ్రంథాలయ అధికారి కంచల నాగరాజు తెలిపారు. విద్యార్థులు వేసవి సెలవులను సద్వినియోగం చేసుకోవటానికి ఆంధ్రప్రదేశ్ పౌర గ్రంథాలయ శాఖ ప్రత్యేక కార్యాచరణ రూపొందించిందని ఆయన తెలిపారు. విజయవాడలోని ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో పాఠశాల విద్యార్థులకు వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరాలు ఈనెల 28వ తేదీ నుంచి జూన్ 6వ తేదీ వరకు నిర్వహిస్తున్నామని వివరించారు. ప్రతిరోజు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ శిక్షణ శిబిరం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ శిక్షణ శిబిరంలో పిల్లలకు కథలు చెప్పటం ,పుస్తక సమీక్షలు నిర్వహించటం, పుస్తకాలు చదివించటం, స్పోకెన్ ఇంగ్లీష్ నేర్పటం ,చిత్రలేఖను నేర్పించడం, పెద్దలచే వివిధ విజ్ఞాన దాయకమైన అంశాలపై ప్రసంగాలు ఇప్పించటం పేపర్ ఆర్ట్స్ నేర్పించడం వంటి సృజనాత్మక కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన వివరించారు. ఈ శిక్షా శిబిరంలో ఎక్కువమంది విద్యార్థులు హాజరయ్యి సద్వినియోగం చేసుకోవలసిందిగా నాగరాజు కోరారు.

## కిశోర బాలికలు ఆరోగ్యంగా ఉండాలి



**కృత్తివెన్ను,ఏప్రిల్ 25 (వార్తాప్రభ) :** మండల పరిధిలోని బంటుమిల్లి ప్రాజెక్టు పరిధిలో ప్రాజెక్టు కార్యాలయం నందు మహిళా సంరక్షణ కార్యదర్శులకు మండల స్థాయిలో ' కిశోరి వికాసం ' శిక్షణ కార్యక్రమం (MSK) నిర్వహించారు. ఇందులో భాగంగా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిని సముద్రవేణి మాట్లాడుతూ.. గ్రామాలలో 15-18 సం "ల లోపు పిల్లలకు ఎమ్మెస్ కే, ఏఎన్ఎం,ఆశ,ఏడబ్ల్యు డబ్ల్యు, వివోఏలు, వచ్చేనెల 2వ తేదీ నుంచి జూన్ 10వ తేదీ వరకు వారానికి రెండు రోజులు అనగా మంగళవారం మరియు శుక్రవారం కిషోరి వికాసం కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో నిర్వహించాలని సముద్రవేణి అన్నారు. ఈ కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా బాలికలపై జరుగుతున్న అత్యాచారాలు, బాలికల అక్రమ రవాణా, బాల్య వివాహాలు, భిక్షాటన,మొదలైన వాటిని నిర్మూలించేందుకు బాలికల్లో అవగాహన కలిగించేందుకు ఈ కార్యక్రమం తోడ్పడుతుందని ఆమె అన్నారు. అనంతరం డాక్టర్ పవన్ కుమార్ మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల బాలికలు అవగాహనతో ఉండేలా మహిళా సంరక్షణ కార్యదర్శులు గ్రామంలో జరిగే కిషోరి వికాసం కార్యక్రమంలో ప్రతి బాలికకు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిని సముద్ర వేణి, వైద్యాధికారి డాక్టర్ పవన్ కుమార్,మెప్మా ఏపీఎం దశరథ రామయ్య, సూపర్వైజర్లు ఆర్ నాగలక్ష్మి, కే సుమిత్ర మరియు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## దోమల నియంత్రణకు ఫాగింగ్

గ్రామ సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు



**విస్సన్నపేట,ఏప్రిల్ 25 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో ప్రపంచ మలేరియా నిర్మూలన దినోత్సవం సందర్భంగా బీజేఆర్ నగర్ నందు దోమల నిర్మూలన లక్ష్యంగా ఫ్రాగ్గింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు గ్రామ సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు తెలియజేశారు. దోమల ద్వారా మలేరియా డెంగు చికెన్ చికెన్ గున్య, మెదడు వాపు బోధవ్యాధి తదితరాలను నివారించేందుకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఇంటి పరిసరాలలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని చిన్న చిన్న నీటి నిల్వల గుంతలు లేకుండా చూసుకోవాలని మురికి కాలువలలో చెత్త వేయకుండా చూసుకోవాలని మన ఇంటి పరిసరాలలో తొట్లు డబ్బాలు టైర్లు కొబ్బరి చిప్పలు మొదలగు వాటిలో వర్షపు నీరు నిలిస్తే దోమలు ఉత్పత్తి జరుగుతుందని వాటిని తొలగించాలని ఆమె గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గద్దల మల్లయ్య, వైసిపి నాయకులు ఎస్ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

# సివిల్ జడ్జీల (జూనియర్ డివిజన్) బదిలీలు, నియామకాలు

**అమరావతి, ఏప్రిల్ 25 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలు జిల్లాలలోని సివిల్ జడ్జీలను (జూనియర్ డివిజన్) బదిలీ చేస్తూ, మరికొందరిని సివిల్ జడ్జీలు (జూనియర్ డివిజన్)గా నియమిస్తూ హైకోర్టు రిజిస్ట్రార్ (విజిలెన్స్) ఉత్తర్వులు జారీ చేశారు. అనంతపురంలో 1వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) మరియు 1వ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ (జువెనైల్ కోర్టు) గా పనిచేస్తున్న శ్రీమతి ఇ. ప్రతిమను కడప జిల్లా ప్రొద్దటూరులో ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా నియమించారు. అక్కడ పనిచేస్తున్న శ్రీమతి ఆర్. హారికను అనంతపురంలో 1వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) మరియు 1వ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ (జువెనైల్ కోర్టు) కోర్టుకు బదిలీ చేశారు. అనంతపురంలో పి.సి.ఆర్. యాక్ట్ క్రింద స్పెషల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ (మొబైల్) మరియు 2వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) గా పనిచేస్తున్న శ్రీ జె. సుజిన్ కుమార్ను గుంటూరు జిల్లా సత్తెనపల్లిలో 2వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా నియమించారు. అక్కడ పనిచేస్తున్న శ్రీ మొహ్మద్ గౌస్ను గుంటూరులో 6వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు (సిఐడి కోర్టుగా గుర్తింపు) జడ్జిగా బదిలీ చేశారు. అక్కడ పనిచేస్తున్న మిస్ కె. శృత విందను విశాఖపట్నంలో 7వ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ (ప్రత్యేక మొబైల్ కోర్టు) కోర్టు జడ్జిగా బదిలీ చేశారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న శ్రీమతి కె. లలిత దేవిని పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో 1వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా బదిలీ చేశారు. అక్కడ పనిచేస్తున్న శ్రీమతి డి. అరుంధతిని కృష్ణా జిల్లా గుడివాడలో 1వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) మరియు 1వ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు జడ్జిగా బదిలీ చేశారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న శ్రీమతి పి. గాయత్రిని కృష్ణా జిల్లా గుడివాడలోనే ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా నియమించారు. అనంతపురం జిల్లా ధర్మవరంలో ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) మరియు 1వ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్గా పనిచేస్తున్న మిస్ కె. రమ్య సాయిని చిత్తూరు జిల్లా పుత్తూరులో 1వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) మరియు 1వ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు జడ్జిగా నియమించారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న శ్రీ వి. గోపాల కృష్ణను తూర్పు గోదావరి జిల్లా తుని ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా బదిలీ చేశారు. శ్రీ వి. గోపాల కృష్ణ తదుపరి ఉత్తర్వులు వచ్చేంతవరకు తుని అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టుకు ఇన్ఛార్జి జడ్జిగా వ్యవహరిస్తారు. అక్కడ పనిచేస్తున్న శ్రీ కె. బాల కోటేశ్వరరావును అనంతపురంలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) మరియు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు (సిఐడి కోర్టుగా గుర్తింపు)గా నియమించారు. అనంతపురం జిల్లా హిందూపురంలో ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) మరియు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్గా పనిచేస్తున్న శ్రీమతి ఎస్. రాజ్యలక్ష్మిని పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురంలో అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా నియమించారు. అక్కడ పనిచేస్తున్న శ్రీ కంచి శ్రీనివాస్ను శ్రీకాకుళం జిల్లా సోంపేటలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా నియమించారు. శ్రీ కంచి శ్రీనివాస్ను శ్రీకాకుళం జిల్లా సోంపేటలో ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత తదుపరి ఉత్తర్వులు ఇచ్చేంతవరకు సోంపేటలోని అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టుకు కూడా ఇన్ఛార్జి జడ్జిగా బాధ్యతలు నిర్వహిస్తారు. అనంతపురం జిల్లా కదిరిలో ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) మరియు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్గా పనిచేస్తున్న మిస్ ఎస్. ప్రతిమను కర్నూలు జిల్లా బనగానపల్లెలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా నియమించారు. అనంతపురం జిల్లా కదిరిలో 1వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) మరియు 1వ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్గా పనిచేస్తున్న మిస్ పి. మీనాక్షి సుందరిని నెల్లూరు జిల్లా నాయుడుపేటలో సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) మరియు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్క్లాస్ కోర్టు జడ్జిగా నియమించారు. అక్కడ పనిచేస్తున్న మిస్ పి. సంయుక్తను నెల్లూరు జిల్లా సూళ్ళూరుపేటలో ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) మరియు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ కోర్టు మేజిస్ట్రేట్గా నియమించారు. సూళ్ళూరుపేటలో ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) మరియు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ కోర్టు మేజిస్ట్రేట్గా మిస్ పి. సంయుక్త బాధ్యతలు స్వీకరించిన తరువాత తదుపరి ఉత్తర్వులు వచ్చేంతవరకు సూళ్ళూరుపేటలోని అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టుకు కూడా ఇన్ఛార్జి జడ్జిగా బాధ్యతలు నిర్వహిస్తారు. అక్కడ పనిచేస్తున్న శ్రీ ఎస్. అనిల్ కుమార్ను కర్నూలులో స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ మరియు ఎక్సైజ్ కోర్టు జడ్జిగా బదిలీ చేశారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న శ్రీమతి ఎం. సరోజనమ్మను కర్నూలులోనే ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా నియమించారు. అక్కడ పనిచేస్తున్న శ్రీమతి టి. జ్యోత్స్న దేవిని కర్నూలు జిల్లా పత్తికొండలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) మరియు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు జడ్జిగా నియమించారు. అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంలో సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) మరియు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ కోర్టు జడ్జిగా పనిచేస్తున్న శ్రీ బి. సుభాన్ను చిత్తూరు జిల్లా మదనపల్లెలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా నియమించారు. అనంతపురం జిల్లా పెనుకొండలో 1వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) మరియు 1వ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్గా పనిచేస్తున్న శ్రీ ముజీబ్ పసపల సయ్యద్ను అనంతపురం జిల్లా పుట్టపర్తిలో సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) మరియు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ కోర్టు జడ్జిగా నియమించారు. అక్కడ పనిచేస్తున్న శ్రీ కె. రాకేష్ను అనంతపురం జిల్లా పెనుకొండలో 1వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) మరియు 1వ అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ కోర్టు జడ్జిగా బదిలీ చేశారు. చిత్తూరులో 3వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) మరియు 3వ అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ (జువెనైల్ కోర్టు) కోర్టు జడ్జిగా పనిచేస్తున్న శ్రీ ఎస్. శ్రీనివాస్ను చిత్తూరు జిల్లా పీలేరులో ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా నియమించారు. మరియు శ్రీ ఎస్. శ్రీనివాస్ తదుపరి ఉత్తర్వులు వచ్చేంతవరకు పీలేరులోని అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు ఇన్ఛార్జి జడ్జిగా విధులు నిర్వహిస్తారు. చిత్తూరు జిల్లా నగరిలో సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) మరియు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ కోర్టు జడ్జిగా పనిచేస్తున్న శ్రీ ఎస్. విష్ణు వర్మను నెల్లూరు జిల్లా వెంకటగిరిలో సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా నియమించారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న శ్రీమతి ఓ. అనూషను కృష్ణా జిల్లా నూజివీడులో 1వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) మరియు 1వ అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ కోర్టు జడ్జిగా నియమించారు. అక్కడ పనిచేస్తున్న శ్రీ వి. వెంకటేశ్వరరావును ప్రకాశం జిల్లా ఒంగోలులో స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ (మొబైల్) కోర్టు మరియు 4వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా బదిలీ చేశారు. అక్కడ పనిచేస్తున్న మిస్. ఎ. సలోమిని గుంటూరు జిల్లా నరసరావుపేటలో 1వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా బదిలీ చేశారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న మిస్. టి. ప్రవిలికను గుంటూరు జిల్లా పిడుగురాళ్ళలో సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా నియమించారు. అక్కడ పనిచేస్తున్న శ్రీ ఎం. మురళీ గంగాధర రావును తూర్పు గోదావరి జిల్లా రంపచోడవరంలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ కోర్టు జడ్జిగా నియమించారు. చిత్తూరు జిల్లా పీలేరులో 1వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) మరియు 1వ అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ జడ్జిగా పనిచేస్తున్న మిస్. ఎన్. గాయత్రిని కృష్ణా జిల్లా గన్నవరంలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) మరియు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ కోర్టు జడ్జిగా నియమించారు. మిస్. ఎన్. గాయత్రి ఛార్జి తీసుకున్న తరువాత తదుపరి ఉత్తర్వులు వచ్చేంతవరకు గన్నవరం 1వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టుకు ఇన్ఛార్జి జడ్జిగా వ్యవహరిస్తారు. చిత్తూరు జిల్లా తిరుపతిలో 5వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) మరియు 5వ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్గా విధులు నిర్వహిస్తున్న శ్రీమతి వై. సరితను కడప జిల్లా బద్వేల్లో ప్రస్తుతం ఖాళీగా ఉన్న ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా నియమించారు. తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో 1వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా పనిచేస్తున్న శ్రీమతి ఎం. జగదీశ్వరిని గుంటూరులో ప్రస్తుతం ఖాళీగా ఉన్న 1వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా నియమించారు. తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో 4వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా పనిచేస్తున్న శ్రీమతి పి. సాయి సుధను కృష్ణా జిల్లా మచిలీపట్నంలో ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా నియమించారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న శ్రీమతి వి. దేవి సాయి శ్రీవాణిని గుంటూరు జిల్లా రేపల్లెలో ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా బదిలీ చేశారు. అక్కడ పనిచేస్తున్న మిస్. బి. రూప శ్రీని ప్రకాశం జిల్లా కనిగిరిలో సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) మరియు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు జడ్జిగా బదిలీ చేశారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న శ్రీ కె. భరత్ చంద్రను ప్రకాశం జిల్లా గిద్దలూరులో 1వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) మరియు 1వ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు జడ్జిగా బదిలీ చేశారు. అక్కడ పనిచేస్తున్న శ్రీమతి బి. మేరీ సారా ధనమ్మను గుంటూరులో స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్, ఎక్సైజ్ కోర్టు మేజిస్ట్రేట్గా బదిలీ చేశారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న శ్రీమతి జి. స్పందనను విశాఖపట్నం జిల్లా యల్లమంచిలిలో ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా బదిలీ చేశారు. అక్కడ పనిచేస్తున్న శ్రీమతి పి. స్వాతి భవానిని విశాఖపట్నం జిల్లా భీమునిపట్నంలో 1వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) మరియు 15వ అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టు జడ్జిగా బదిలీ చేశారు.అక్కడ విధులు నిర్వహిస్తున్న మిస్. డి. సౌజన్యను విశాఖపట్నం జిల్లా భీమునిపట్నంలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) మరియు 4వ అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టు జడ్జిగా నియమించారు. తూర్పు గోదావరి జిల్లా అమలాపురంలో ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) గా పనిచేస్తున్న మిస్ ఎ. హిమబిందును కృష్ణా జిల్లా జగ్గయ్యపేటలో ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) మరియు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు జడ్జిగా నియమించారు. కృష్ణా జిల్లా జగ్గయ్యపేటలో ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) మరియు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు జడ్జిగా జాయిన్ అయిన తరువాత తదుపరి ఉత్తర్వులు వచ్చేంతవరకు జగ్గయ్యపేటలోని అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టుకు ఇన్ఛార్జి జడ్జిగా విధులు నిర్వహిస్తారు. అక్కడ పనిచేస్తున్న మిస్. కె. శ్రావణిని కృష్ణా జిల్లా నూజివీడులో 2వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా బదిలీ చేశారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న శ్రీమతి ఎం. శివ పార్వతిని కృష్ణా జిల్లా నూజివీడులోనే ప్రస్తుతం ఖాళీగా ఉన్న ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా నియమించారు. తూర్పు గోదావరి జిల్లా కాకినాడలో 2వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు ( సిఐడి కోర్డుగా గుర్తింపు) జడ్జిగా పనిచేస్తున్న మిస్. ఎం. ప్రసన్న లక్ష్మిని గుంటూరు జిల్లా మంగళగిరిలో అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా నియమించారు. అక్కడ పనిచేస్తున్న శ్రీ కె. సురేష్ బాబును గుంటూరు జిల్లా మంగళగిరిలోనే ప్రస్తుతం ఖాళీగా ఉన్న ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా నియమించారు. తూర్పు గోదావరి జిల్లా పెద్దాపురంలో ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా పనిచేస్తున్న శ్రీ జి. హర్షవర్ధన్ను విజయనగరం జిల్లా సాలూరులో సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా నియమించారు. అక్కడ పనిచేస్తున్న శ్రీ కె. రమేష్ను విశాఖపట్నం జిల్లా యల్లమంచిలో అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా బదిలీ చేశారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న శ్రీ టి. వీర రాఘవేంద్రను తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో 4వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా బదిలీ చేశారు. తూర్పు గోదావరి జిల్లా ప్రత్తిపాడులో సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా పనిచేస్తున్న శ్రీ కె. భానును అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంలో సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు జడ్జి మరియు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు జడ్జిగా నియమించారు. తూర్పు గోదావరి జిల్లా తునిలో అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా పనిచేస్తున్న శ్రీమతి స్వర్ణలత వోల్గా మార్కాను కృష్ణా జిల్లా అవనిగడ్డలో ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు జడ్జి మరియు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు జడ్జిగా నియమించారు. అక్కడ పనిచేస్తున్న శ్రీ ఎల్. గోపినాథ్ను తూర్పు గోదావరి జిల్లా ప్రత్తిపాడులో సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా బదిలీ చేశారు. గుంటూరు జిల్లా బాపట్లలో ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా పనిచేస్తున్న శ్రీమతి జి. రుక్మిణిని గుంటూరు జిల్లా పొన్నూరులో ప్రస్తుతం ఖాళీగా ఉన్న ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) మరియు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు జడ్జి నియమించారు. గుంటూరు జిల్లా పొన్నూరులో ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) మరియు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు జడ్జిగా శ్రీమతి జి. రుక్మిణి బాధ్యతలు స్వీకరించిన తరువాత తదుపరి ఉత్తర్వులు వచ్చేంతవరకు పొన్నూరులోని అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టుకు ఇన్ఛార్జి జడ్జిగా బాధ్యతలు వ్యవహరిస్తారు. కడపలో 1వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) మరియు 1వ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు జడ్జి (జువెనైల్ కోర్టు, సిఐడి కోర్టుగా గుర్తింపు) గా పనిచేస్తున్న శ్రీమతి జె. నందినిని అనంతపురం జిల్లా ధర్మవరంలో ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) మరియు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు జడ్జిగా నియమించారు. గుంటూరులో 4వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) (జువెనైల్ కోర్టు)గా పనిచేస్తున్న మిస్ వి. నవ్య శ్రీని ప్రకాశం జిల్లా 3వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) మరియు 3వ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు జడ్జిగా బదిలీ చేశారు. అక్కడ పనిచేస్తున్న మిస్ వి. శిల్పను చిత్తూరు లో ప్రస్తుతం ఖాళీగా ఉన్న స్పెషల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ప్రొహిబిషన్ & ఎక్సైజ్ మరియు 6వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా నియమించారు. కడపలో స్పెషల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్, ఎక్సైజ్ కోర్టు జడ్జిగా పనిచేస్తున్న శ్రీమతి హేమ స్రవంతి జానకీరామ్ను విజయనగరం జిల్లా బొబ్బిలిలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా నియమించారు. కడప జిల్లా ప్రొద్దటూరులో 2వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) గా పనిచేస్తున్న శ్రీ ఎం. అనిల్ కుమార్ను అనంతపురం జిల్లా తాడిపత్రిలో సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా నియమించారు.అక్కడ విధులు నిర్వహిస్తున్న శ్రీమతి కె. కృష్ణవేణిని పశ్చిమ గోదావరి జిల్లా తణుకులో 2వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా బదిలీ చేశారు. అక్కడ పనిచేస్తున్న శ్రీ ఎ. వెంకట నాగరాజును చిత్తూరు జిల్లా సత్యవీడులో ప్రస్తుతం ఖాళీగా ఉన్న సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా నియమించారు. కృష్ణా జిల్లా మచిలీపట్నంలో స్పెషల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ప్రొహిబిషన్ & ఎక్సైజ్ కోర్టు మరియు 3వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) గా పనిచేస్తున్న శ్రీమతి ఎన్. మేరీని పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరులో జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ స్పెషల్ మొబైల్ కోర్టు జడ్జిగా బదిలీ చేశారు. అక్కడ పనిచేస్తున్న శ్రీ మొహ్మద్ అబుతాలిబ్ పర్వీజ్ షేక్ను పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరులోనే ప్రస్తుతం ఖాళీగా ఉన్న ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా నియమించారు. కృష్ణా జిల్లా మచిలీపట్నంలో జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ స్పెషల్ మొబైల్ కోర్టు జడ్జిగా పనిచేస్తున్న శ్రీమతి ఎం. వెంకట వాహినిని ప్రకాశం జిల్లా చీరాలలో ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) మరియు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు జడ్జిగా నియమించారు. అక్కడ పనిచేస్తున్న శ్రీమతి షేక్ రెహ్నాను కృష్ణా జిల్లా విజయవాడలో 3వ అదనపు సివిల్ జడ్జి ( జూనియర్ డివిజన్) మరియు 3వ అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టు జడ్జిగా బదిలీ చేశారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న శ్రీమతి ఎన్. జ్యోతిని పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో 2వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా బదిలీ చేశారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న శ్రీ డి. ధన రాజును గుంటూరులో 2వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా బదిలీ చేశారు. అక్కడ పనిచేస్తున్న శ్రీమతి వి. దీప్తిని గుంటూరులోనే ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా నియమించారు. కృష్ణా జిల్లా మొవ్వలో సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)గా పనిచేస్తున్న శ్రీ పి. రాజన్ ఉదయ్ ప్రకాష్ను కడప జిల్లా రాజంపేటలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా నియమించారు. కృష్ణా జిల్లా గన్నవరంలో అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) మరియు 8వ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్గా పనిచేస్తున్న కుమారి. బి. శిరీషను చిత్తూరులో 3వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) (జువెనైల్ కోర్టు) కోర్టు జడ్జిగా నియమించారు. కృష్ణా జిల్లా జగ్గయ్యపేటలో 1వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) మరియు 1వ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ గా పనిచేస్తున్న శ్రీమతి మైలాబత్తుల శోభా రాణిని గుంటూరులో 4వ అదనపు సివిల్ జడ్జి (జువైనల్ కోర్టు) జడ్జిగా నియమించారు. కర్నూలులో 2వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) మరియు 2వ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్గా పనిచేస్తున్న శ్రీమతి జి. వందనను కృష్ణా జిల్లా నందిగామలో అదనపు సివిల్ జడ్జి ( జూనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా నియమించారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న మిస్. మెల్లెం రేష్మను కడపలో 1వ అదనపు సివిల్ జడ్జి ( జూనియర్ డివిజన్) మరియు 1వ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ (జువెనైలె కోర్టు, సిఐడి కోర్టుగా గుర్తింపు) కోర్టు జడ్జిగా బదిలీ చేశారు. కర్నూలులో స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ (మొబైల్) కోర్టు మరియు 3వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) పనిచేస్తున్న శ్రీమతి ఎం. కల్యాణిని గుంటూరు జిల్లా బాపట్లలో ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా నియమించారు. కర్నూలు జిల్లా కోయిలకుంట్లలో సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) మరియు స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ కోర్టు జడ్జిగా పనిచేస్తున్న శ్రీ అబ్దుల్ రహమాన్ షేక్ను నెల్లూరులో 3వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) మరియు 3వ అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ కోర్టు జడ్జిగా నియమించారు. అక్కడ పనిచేస్తున్న మిస్. బి. అకిలను ప్రకాశం జిల్లా అద్దంకిలో అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) మరియు అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ కోర్టు జడ్జిగా నియమించారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న మిస్. ఎస్. ప్రియదర్శిని నూతక్కిని పశ్చిమ గోదావరి జిల్లా భీమడోలు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా బదిలీ చేశారు. అక్కడ పనిచేస్తున్న శ్రీ టి. అంజని ఎస్.ఎస్. రామ ఆదిత్య రిషిక్ను కృష్ణా జిల్లా విజయవాడలో రెంట్ కంట్రోలర్ మరియు 4వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా బదిలీ చేశారు. అక్కడ పనిచేస్తున్న డా. సిహెచ్. శ్రీనివాస బాబును కృష్ణా జిల్లా విజయవాడలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) మరియు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్గా నియమించారు. నెల్లూరులో 4వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) మరియు 4వ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు జడ్జిగా పనిచేస్తున్న శ్రీ టి. భాస్కర్ను కర్నూలు జిల్లా ఆళ్ళగడ్డలో సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా నియమించారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న శ్రీ మదిర ఈశ్వర్ వెంకట ప్రసాద్ను కడపలో 2వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా బదిలీ చేశారు. అక్కడ పనిచేస్తున్న శ్రీమతి కె. భార్గవిని కడపలోనే ప్రస్తుతం ఖాళీగా ఉన్న ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా నియమించారు. నెల్లూరులో 5వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) మరియు 5వ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్గా పనిచేస్తున్న శ్రీమతి జి. దేవికను కృష్ణా జిల్లా విజయవాడలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న 1వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) మరియు 1వ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు జడ్జిగా నియమించారు. నెల్లూరులో స్పెషల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ (మొబైల్) కోర్టు మరియు 6వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) గా పనిచేస్తున్న శ్రీమతి నల్లబోలు లావణ్యను విశాఖపట్నం జిల్లా మాడుగులలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా నియమించారు. నెల్లూరులో స్పెషల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ప్రొహిబిషన్ & ఎక్సైజ్ కోర్టు మరియు 8వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) గా పనిచేస్తున్న శ్రీ టి. సుయోధన్ను కడప జిల్లా రాయచోటిలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా నియమించారు. నెల్లూరు జిల్లా గూడూరులో 1వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) మరియు 1వ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు జడ్జిగా పనిచేస్తున్న శ్రీ పి. లోకనాథంను అనంతపురం జిల్లా కదిరిలో ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) మరియు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు జడ్జిగా నియమించారు. అనంతపురం జిల్లా కదిరిలో ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) మరియు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు జడ్జిగా శ్రీ పి. లోకనాథం బాధ్యతలు స్వీకరించిన తరువాత తదుపరి ఉత్తర్వులు వచ్చేంతవరకు కదిరి అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు ఇన్ఛార్జి జడ్జిగా కూడా బాధ్యతలు నిర్వహిస్తారు. నెల్లూరు జిల్లా కోటలో సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) మరియు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు జడ్జిగా పనిచేస్తున్న శ్రీ సిహెచ్. భరత్ కమల్ను కడప జిల్లా లక్కిరెడ్డిపల్లెలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా నియమించారు. నెల్లూరు జిల్లా కోవూరులో ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) మరియు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు జడ్జిగా పనిచేస్తున్న శ్రీమతి జె. కాత్యాయినిని ప్రకాశం జిల్లా చీరాలలో 1వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా నియమించారు. అక్కడ పనిచేస్తున్న మిస్ నిషాద్ నాజ్ షేక్ను నెల్లూరులో 4వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) మరియు 4వ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు జడ్జిగా నియమించారు. శ్రీకాకుళంలో స్పెషల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎక్సైజ్ కోర్టు జడ్జిగా పనిచేస్తున్న శ్రీమతి డి. శ్రీ భరణిని నర్సీపట్నంలో ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా బదిలీ చేశారు. అక్కడ పనిచేస్తున్న శ్రీ ఎస్. మధుసూధన్ రావును కడప జిల్లా కమలాపురంలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా నియమించారు. శ్రీకాకుళం జిల్లా ఆముదాలవలసలో సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా పనిచేస్తున్న శ్రీమతి ఎస్. మణిని తూర్పు గోదావరి జిల్లా కాకినాడలో 2వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) (సిఐడి కోర్టుగా గుర్తింపు) కోర్టు జడ్జిగా నియమించారు. శ్రీకాకుళం జిల్లా నరసన్నపేటలో సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా పనిచేస్తున్న శ్రీమతి సి. హరి ప్రియను శ్రీకాకుళం జిల్లా పాలకొండలో సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా నియమించారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న శ్రీ ఎ. అజయ్ రాజ్ కుమార్ను విజయనగరం జిల్లా గజపతినగరంలో సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా బదిలీ చేశారు. అక్కడ పనిచేస్తున్న మిస్. బి. కనక లక్ష్మిని విజయనగరం జిల్లా శృంగవరపుకోటలో సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా బదిలీ చేశారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న మిస్. ఎస్. వాణిని శ్రీకాకుళం జిల్లా నరసన్నపేటలో సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా బదిలీ చేశారు. శ్రీకాకుళం జిల్లా సోంపేటలో అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా పనిచేస్తున్న శ్రీ ఎ. రామును విశాఖపట్నం జిల్లా పాడేరులో ప్రస్తుతం ఖాళీగా ఉన్న జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు జడ్జిగా నియమించారు. శ్రీకాకుళం జిల్లా టెక్కలిలో సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా పనిచేస్తున్న శ్రీ ఎం.ఎస్.హెచ్.ఆర్. తేజ చక్రవర్తిని విజయనగరం లో అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) (జువెనైల్ కోర్టు) (సిఐడి కోర్టుగా గుర్తింపు) జడ్జిగా నియమించారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న శ్రీమతి బి. రమ్యను శ్రీకాకుళం జిల్లా ఆముదాలవలసలో సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా బదిలీ చేశారు. విశాఖపట్నంలో రెంట్ కంట్రోలర్ మరియు 4వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) మరియు 10వ అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్గా పనిచేస్తున్న శ్రీమతి నికిత సెంజర్ను విశాఖపట్నం జిల్లా అనకాపల్లిలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న 3వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) మరియు 13వ అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్గా నియమించారు. విజయనగరంలో ప్రిన్సిపల్ సివిల్ జడ్జి ( జూనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా పనిచేస్తున్న శ్రీమతి ఎల్. దేవి రత్న కుమారిని తూర్పు గోదావరి జిల్లా పెద్దాపురంలో ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా నియమించారు. పశ్చిమ గోదావరి జిల్లా కొవ్వూరులో 1వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా పనిచేస్తున్న శ్రీమతి జె.బి.టి.ఎస్. దేవిని కృష్ణా జిల్లా మచిలీపట్నంలో స్పెషల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ (మొబైల్) కోర్టు మరియు 4వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా నియమించారు. విశాఖపట్నంలో స్పెషల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్, ఎక్సైజ్ కోర్టు జడ్జిగా పనిచేస్తున్న డా. కె. శారదను విశాఖపట్నంలోనే ప్రస్తుతం ఖాళీగా ఉన్న ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) మరియు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టు జడ్జిగా నియమించారు. డా. కె. శారద గారు విశాఖపట్నంలో ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) మరియు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టు జడ్జిగా బాధ్యతలు స్వీకరించిన పిమ్మట తదుపరి ఉత్తర్వులు వచ్చేంతవరకు విశాఖపట్నం స్పెషల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్, ఎక్సైజ్ కోర్టు ఇన్ఛార్జి జడ్జిగా బాధ్యతలు నిర్వహిస్తారు. శ్రీకాకుళంలో జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్, స్పెషల్ మొబైల్ కోర్టు జడ్జిగా పనిచేస్తున్న శ్రీమతి సిహెచ్. శ్రీవిద్యను విజయనగరం స్పెషల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్, ఎక్సైజ్ కోర్టు జడ్జిగా బదిలీ చేశారు. అక్కడ పనిచేస్తున్న శ్రీ ఎం. శ్రీనివాసరావును విజయనగరంలోనే ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా నియమించారు. నెల్లూరు జిల్లా సూళ్ళూరుపేటలో అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్గా పనిచేస్తున్న శ్రీమతి ఎస్. అనూషను కర్నూలులో స్పెషల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ (మొబైల్) కోర్టు మరియు 3వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా బదిలీ చేశారు. విజయనగరం జిల్లా చీపురుపల్లిలో సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు జడ్జిగా పనిచేస్తున్న శ్రీమతి వై. ప్రేమలతను విశాఖపట్నంలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న 2వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) మరియు 8వ అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టు జడ్జిగా నియమిస్తూ హైకోర్టు రిజిస్ట్రార్ (విజిలెన్స్) ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీ కాబడిన న్యాయమూర్తులు మే 2వ తేదీలోగా తమ పోస్టుల నుండి రిలీవ్ అయ్యి కొత్త పోస్టులలో జాయిన్ అవ్వాలని రిజిస్ట్రార్ (విజిలెన్స్) తమ ఉత్తర్వులలో పేర్కొన్నారు.

# మాదకద్రవ్యాల కు అలవాటు పడి యువత తమ బంగారు భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారు -ప్రొఫెసర్ డాక్టర్ సందీప్ రాయ్

**జి.కొండూరు(విజయవాడ),ఏప్రిల్ 25 (వార్తాప్రభ) :** మాదకద్రవ్యాల కు అలవాటు పడి యువత తమ బంగారు భవిష్యత్ ను పాడు చేసుకుంటున్నారని ఎంజిఎం ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్ సైన్స్ పోస్టుగ్రాడ్యుయేట్ డిపార్ట్మెంట్ ఆఫ్ మెడిసిన్ హెడ్, ప్రొఫెసర్, సీనియర్ కల్సల్టెంట్ ఫిజిషియన్ అపోలో ఆసుపత్రి (నవీ ముంబై) డాక్టర్ సందీప్రాయ్ అన్నారు.విజయవాడ గాంధీనగర్లోని చాంబర్ ఆఫ్ కామర్స్ హాలులో శుక్రవారం జరిగిన మెడికల్ సెమినార్లో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.ప్రతిఒక్కరూ సహజయోగ ధ్యాన పద్ధతులను ఆచరించటం ద్వారా శారీరక, మానసిక రుగ్మతలు దూరమవుతాయని పేర్కొన్నా రు.సామాజిక శారీరక, మానసిక, భావోద్వేగ అనారోగ్య సమస్యలకు, రుగ్మతలకు చక్కటి, సులభమైన పరిష్కారంగా సహజయోగం ఉందన్నారు. ముఖ్యంగా శరీరంలో రోగ నిరోధక శక్తి మెరుగవుతుందని తెలిపారు.పొగ త్రాగడం, మాదకద్రవ్యాల సేవనం, మద్యపానం లాంటి ఎన్నో దుర్వసనాలకు అలవాటు పడి తమ బంగారు భవిష్యత్తును నిర్వీర్యం చేసుకుంటున్న యువత కు వాటి బారి నుంచి బయట పడటానికి సరైన పరిష్కార మార్గంగా ఉపయోగపడుతుందన్నారు. కుటుంబ సభ్యుల మధ్య కలతలు, అపార్థాలు లేని ఆరోగ్యవంతమైన, సుఖమయమైన, ప్రశాంత మైన, ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడుతుంద ని వివరించారు.ఎంజిఎం మెడికల్ కాలేజీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ మాధుర్ రాయ్ మాట్లాడుతూ విద్యార్థుల్లో జ్ఞాపకశక్తి, సృజనాత్మక శక్తి, చురుకుతనం, చదువు, లలిత కళలపై ఆసక్తి, వాక్చాతుర్యం, మెదడు వికాసం మెరుగుపడతాయ న్నారు.మానసిక, ఆధ్యాత్మిక వికాసం వస్తుందన్నారు. ఎవరైనా వయస్సుతో నిమిత్తం లేకుండా, కుల, మత, ప్రాంత బేధాలు లేకుండా ఎక్కడైనా,ఎప్పుడైనా సునాయాసంగా, సులభంగా సహజయోగ సాధన చేసుకోవచ్చునని వివరించారు.ఆరోగ్యవంతమైన, ప్రశాంతమైన జీవితం కోసం, సమాజ స్థాపన కోసం సహజయోగం దోహదపడుతుందన్నారు. ప్రతి మనిషిలోను నిద్రాణ స్థితిలో ఉన్న భగవంతుని శక్తిని జాగృతం చేసి మన చుట్టూ ఉన్న పరమ చైతన్య శక్తితో అనుసంధానం చేస్తే మనిషిలో అనూహ్యమైన పరివర్తన తీసుకురావచ్చుననే మహత్తర సత్యాన్ని పరమ పూజ్య శ్రీ మాతాజీ నిర్మలాదేవి కనుగొన్నారన్నారు.సహజయోగ ను ప్రపంచానికి తెలియజేసేందుకు 'వసుధైవ కుటుంబకం' అనే భారతీయ జీవన విధానాన్ని 'ద్వేషరహిత, ప్రేమపూరిత సమాజ' నిర్మాణానికి ఆమె నడుం బిగించారన్నారు.సమస్త మానవాళి లో పరస్పర ప్రేమానురాగాలతో, ఆప్యాయత, సౌభ్రాతత్వం వంటివి అవసరమని ఇందుకోసం శాంతి, సామరస్యంతో కూడిన సమాజం అవసరమని, అందుకు సహజయోగమే శరణ్యమని మనసా, వాచా, కర్మణా, చేసి చూపించిన ఆదర్శ గురువుగా నిలిచారని వివరించారు. సహజయోగ సాధన ద్వారా ఎంతోమంది, నేటి స్వార్థపూరిత, నేరమయ, కలుషిత సమాజాన్ని ప్రక్షాళన చేసి, ఖండాలను ఏకం చేసి పరిశుద్ధమైన, సౌశీల్యమైన, ఉన్నతమైన కరుణామయ, 'ప్రేమమయ, ఆనందమయమైన జీవితాలుగా పరివర్తన చెందుతున్నారన్నారు. మత్తుమందు, మద్యపానం, అనైతిక చేష్టలు, దుర్వ్యసనాల భారి నుండి విముక్తి పొందుతున్నారని వివరించారు. క్రమం తప్పని సహజ యోగ ధ్యాన సాధన ద్వారా భయంకర దీర్ఘకాలిక వ్యాధులు, ఎన్నో మానసిక భావోద్వేగ వ్యాధులు, సమస్యలను దూరం చేసుకోవచ్చునని వివరించారు. ఆస్తమా, హైపర్టెన్షన్, బ్రాంకైటిస్ లాంటి ఎన్నో వ్యాధుల నివారణలో సహజయోగ ధ్యానంప్రభావాన్ని గుర్తించుట ద్వారా ఢిల్లీ యూనివర్సిటీలో ఎండి పట్టా పొందిన వారున్నారని వివరించారు. తొలుత సెమినార్ను సహజయోగ ట్రస్ట్ మహిళా విభాగం రాష్ట్ర కోఆర్డినేటర్ సుగ్గుల సుధారాణి ప్రారంభించి మాట్లాడారు. ఎన్టీఆర్ జిల్లా కోఆర్డినేటర్ యర్రంశెట్టి గాంధీ, విజయవాడ సిటీ కోఆర్డిరేటర్ తుమ్మలగుంట రవీంద్రబాబు ఏర్పాట్లు పర్యవేక్షించారు. దేసు జయశంకర్ వక్తలను వేదికపైకి ఆహ్వానించారు.

**Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188**

# 6 గురు బాలురు పబ్లిక్ పదవ తరగతి పరీక్షలు రాయిగా 6 గురు ఫెయిల్

- నిద్ర అవస్థలో ఉన్న కోడూరు మండల విద్యాశాఖ
- 10లో ఫెయిల్ అయిన బడేవారిపాలెం జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు.
- మాతృభాష తెలుగులో కూడా ఆరుగురు విద్యార్థులు ఫెయిల్
- ఇదే పాఠశాలలో 9 మంది ఉపాధ్యాయులు

**కోడూరు,ఏప్రిల్ 25 (వార్తాప్రభ) :** పదో తరగతి పరీక్ష ఫలితాలలో బడేవారిపాలెం జిల్లా పరిషత్ హై స్కూల్ ఫెయిల్ అయింది. ఆ పాఠశాలలో మొత్తం 15 మంది విద్యార్థులు పరీక్షలు రాయిగా వీరిలో 9 మంది బాలికలు, 6 గురు బాలురు ఉన్నారు. 9 మంది బాలికల్లో 8 మంది బాలికలు పరీక్షలు ఉత్తీర్ణత సాధించారు . కానీ 6 గురు బాలురు కూడా ఫెయిల్ అయ్యారు. ఒకే పాఠశాలలో 6 గురు బాలురు ఫెయిల్ ఏ పాఠశాలలో కూడా లేదని గ్రామ ప్రజలు బాహాటంగా మాట్లాడుకుంటున్నారు. బడేవారిపాలెం జిల్లా పరిషత్ హై స్కూల్ లో మొత్తం ఆరో తరగతి నుండి పదో తరగతి వరకు 72 మంది విద్యార్థులు ఉండగా, ఒకటో తరగతి నుండి ఐదో తరగతి వరకు మరొక 28 మంది విద్యార్థులు ఉంటారు. ఈ పాఠశాల మొత్తం 9 మంది ఉపాధ్యాయులు ఉన్నారు. కానీ ఇంతమంది ఉపాధ్యాయులు ఉన్నా, కొన్ని సబ్జెక్టులకు ఇద్దరు ఉపాధ్యాయులు కూడా ఉన్న మూడు సబ్జెక్టుల్లో 6 గురు విద్యార్థులు ఫెయిల్ అవ్వడం గమనార్హం. ముఖ్యంగా తెలుగులో కూడా ఈ ఆరుగురు ఫెయిల్ అవ్వడం ఇప్పుడు తీవ్ర చర్చనీయా అంశమైంది. ఈ మార్కులు బట్టే పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుల యొక్క పనితీరు తెలుస్తుంది. తల్లిదండ్రులు వారి పిల్లలను హైస్కూల్ కి పంపిస్తే పదో తరగతిలో మంచి మార్కులు వస్తాయని ఆశిస్తే ఫెయిల్ అవ్వడం పై తల్లిదండ్రులు కూడా



ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా తెలుగులో కూడా 6గురు విద్యార్థులు ఫెయిల్ అవ్వడం పట్ల అసలు ఈ పాఠశాల ఏం జరుగుతుంది అనేది ఇప్పుడు 1000 డాలర్ల ప్రశ్నగా మిగిలిపోయింది . బడేవారిపాలెం జిల్లా పరిషత్ ఉన్న పాఠశాల జరుగుతున్న విద్యా విధానాలపై కోడూరు మండలం లో ఉన్న విద్యాశాఖ అధికారులు యొక్క పర్యవేక్షణ ఉందా లేదా ఒకవేళ ఉంటే ఈ విధంగా ఎందుకు జరుగుతుంది అన్నది తెలియాల్సిన పరిస్థితి. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారుల ఈ పాఠశాలపై దృష్టి సారించి వచ్చే సంవత్సరమైనా సరే పదో తరగతి పరీక్షల్లో సత్తా చాటే విధంగా కృషి చేయాలని పలువురు కోరుతున్నారు.

## పర్యాటకులపై ఉగ్రవాద దాడి హేయమైన చర్య



**కిర్లంపూడి,ఏప్రిల్ 25 (వార్తాప్రభ) :** జమ్మూ కాశ్మీర్ పెహల్గామ్ లో ఉగ్రవాదులు కాల్పులు జరిపి 28 మంది పర్యాటకులను హతమార్చడం హేయమైన చర్య అని కిర్లంపూడి మండలం భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు శరకణం రాజబాబు అన్నారు. ఉగ్రవాద చర్యలపై భారతీయ జనతా పార్టీ దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమానికి ఇచ్చిన పిలుపుమేరకు ఉగ్రవాద దాడుల్లో మరణించిన వారికి కన్నీటి నివాళులు అర్పిస్తూ, మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరుస్తూ మూడు రోజులపాటు కార్యక్రమాలు చేపట్టింది. దీనిలో భాగంగా మండల బిజెపి అధ్యక్షుడు శరణం రాజుబాబు ఆధ్వర్యంలో జగపతినగరంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి మృతులకు ఘన నివాళులు అర్పించడమే కాకుండా, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రపంచ మలేరియా దినోత్సవ అవగాహన ర్యాలీ



**పెనుగంచిప్రోలు,ఏప్రిల్ 25 (వార్తాప్రభ) :** ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా దోమల పుట్టకుండా, కుట్టకుండా నిర్మూలిద్దాం మలేరియా వ్యాధి సోకకుండా కట్టడి చేద్దాం అంటూ మండలంలోని పలు గ్రామాల్లోని పంచాయతీ పంచాయతీ అధికారులు, ఆశ వర్కర్లు ఇంటింటికి తిరుగుతూ మలేరియా పై అవగాహన పాంప్లేటును పంపిణీ చేశారు. స్థానిక సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి శ్యామ్ కుమార్ గ్రామంలోని ప్రధాన వీధుల్లో ఉన్న డ్రైనేజీల్లో దోమల నివారణ మందులను పిచికారి చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు సర్పంచులు ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## పినపాక గ్రామంలో ముమ్మరంగా పారిశుధ్య పనులు



**జి.కొండూరు,ఏప్రిల్ 25 (వార్తాప్రభ) :** ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో భాగంగా మండలంలోని పినపాక గ్రామంలో ఆ గ్రామ సర్పంచ్ వేములకొండ వెంకటేశ్వరమ్మ ఆధ్వర్యం లో గ్రామ పంచాయితీ కార్యదర్శి పజ్జూరు వీరబాబు పర్యవేక్షణలో గ్రామంలో పారిశుధ్య పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి.ముఖ్యం గా గ్రామంలో డ్రైనేజీలలో చెత్తను, మురుగు ను తొలగిస్తున్నారు.రోడ్లపై చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా పారిశుధ్యం పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.ప్రతి ఇంటి నుంచి తడి చెత్త –పొడి చెత్తను పారిశుధ్య కార్మికులు సేకరిస్తున్నారు.మండల ఈవో పి ఆర్ అండ్ ఆర్.డి శ్రీనివాసరావు పారిశుధ్య పనులను పర్యవేక్షించారు.

## కాశ్మీర్ పహల్గాంలో ఉగ్రవాదులు దాడి కి నిరసనగా మానవహారం



**కంకిపాడు,ఏప్రిల్ 25 (వార్తాప్రభ) :** మండల కేంద్రమైన కంకిపాడులో కాశ్మీర్ లో పహల్గాంలో ఉగ్రవాదులు జరిపిన హింస ఖాండ ను ఖండిస్తూ జనసేనాని పిలుపు మేరకు శుక్రవారం కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో గన్నవరం రోడ్డు నాలుగు సింహాల బొమ్మల దగ్గర మానవ హారం గా మారి నిరసన తెలియచేసి చనిపోయిన వారి ఆత్మ శాంతి చేకూరాలని మౌనం పాటించారు. ఈ కార్య క్రమంలో జనసేన పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షులు బోయిన నాగరాజు, మండల ఉపాధ్యక్షుడు దారం రమేష్, ప్రధాన కార్యదర్శి సుంకర శివ, తంబళ్ళ వీర స్వామి, నెప్పలి గ్రామ అధ్యక్షులు జోజీ బాబు, మేకల నాగేశ్వరరావు, కొలుసు మురళీ,పిచ్చుక రవి, సుంకర సురేష్, గుడివాడ మల్లిబాబు, చెన్న హరి కృష్ణ, పచ్చిపాల శేఖర్,అదపా మహేష్, జగదీష్, ప్రకాష్, శ్రీను,సోహేల్, కగ్గ సాయి,పులి వేణు,శ్రీకాంత్, మహిదర్ కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు.

## భీమా పథకాలపై ఉపాధి హామీ సిబ్బందికి అవగాహన





**జి.కొండూరు,ఏప్రిల్ 25 (వార్తాప్రభ) :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఉపాధి కూలీలకు ప్రభుత్వం వర్తింపజేస్తున్న బీమా (ఇన్సూరెన్స్) పథకాలపై స్థానిక మండల పరిషత్ కమ్యూనిటీ హాలులో ఎంపీడీవో బి.వి.రామకృష్ణ నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం విజయవాడ క్లస్టర్ ఉపాధి హామీ సిబ్బందికి హార్టికల్చర్, ఇన్సూరెన్స్ పథకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సు కు ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎ. రాము హాజరయ్యారు. ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న ప్రతి ఒక్క కూలీ కి ఇన్సూరెన్స్ వర్తించేలా చర్యలు తీసుకోవాలని పిడి సిబ్బందికి సూచించారు.అనంతరం రాష్ట్రస్థాయిలో బెస్ట్ ఫీల్డ్ అసిస్టెంట్ అవార్డు పొందిన కె.పద్మ ను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో మైలవరం మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి.అనురాధ, ఏ పి డి వీరమల్లు వెంకటేశ్వరరావు, ప్లాంటేషన్ మేనేజర్ ఉష జి.కొండూరు, మైలవరం, ఇబ్రహీంపట్నం, విజయవాడ రూరల్ మండలాల ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదిత్య పీజీ ఎంసిఎ విద్యార్థులచే ఘనంగా ప్రాజెక్ట్ ఎక్స్ పో కోడెక్స్- 2.0 టెక్నికల్ ఈవెంట్




**కాకినాడ,ఏప్రిల్ 25 (వార్తాప్రభ) :** ఆదిత్య డిగ్రీ కళాశాల అనుబంధ సంస్థ ఆదిత్య స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ ఆధ్వర్యంలో ఎంసిఎ విద్యార్థులచే ఘనంగా ప్రాజెక్ట్ ఎక్స్ పో కోడెక్స్ – 2.0 టెక్నికల్ ఈవెంట్ నిర్వహించామని కళాశాల ప్రిన్సిపాల్ డి. బ్యూలా తెలియజేశారు. ముఖ్య అతిథులుగా ఆదిత్య కళాశాల ఎంసిఎ పూర్వ విద్యార్థి ఏ. ఎల్. కుమార్, మేనేజింగ్ డైరెక్టర్ ఇన్వెంట్ ఇన్ఫో సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ కాకినాడ. ఆదిత్య విద్యా సంస్థల సెక్రటరీ డాక్టర్ ఎన్.సుగుణ రెడ్డి, ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఈ.వి.ఎల్. నాయుడు, కళాశాల ప్రిన్సిపాల్ డి. బ్యూలా, వైస్ ప్రిన్సిపల్ జి.సత్య పాల్గొన్నారు. చీఫ్ గెస్ట్ ఏ.ఎల్.కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న ఈ పోటీ ప్రపంచంలో విద్యార్థిని విద్యార్థులు ఒక టెక్నాలజీ పైన ఆధారపడకుండా అనేక టెక్నాలజీలపై నేర్చుకుని పట్టు సాధించినప్పుడే ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, పూర్వ రోజుల్లో అయితే డెవలప్మెంట్, డిజైనింగ్, ఇంటిగ్రేషన్, టెస్టింగ్, డిప్లమెంట్ వంటి రకరకాల ఉద్యోగ అవకాశాలు కల్పించేవారని కానీ ప్రస్తుత పరిస్థితుల్లో కంపెనీలు అనేక టెక్నాలజీలపై పట్టుకున్న విద్యార్థులను ఎంపిక చేసుకుంటున్నాయి. దానితోపాటు ప్రస్తుత పరిస్థితుల్లో కంపెనీలు కాస్ట్ కటింగ్ టెక్నిక్స్ పాలవుతున్నాయని విద్యార్థిని విద్యార్థులకు తెలిపారు. అకాడమిక్ డైరెక్టర్ నాయుడు మాట్లాడుతూ విద్యార్థులు అకాడమిక్స్ పాటుగా సర్టిఫికేషన్ కోర్సెస్ కూడా చేయాలని విద్యార్థులకు సూచించారు. తద్వారా విద్యార్థులకు ఎక్కువగా ఉద్యోగ అవకాశాలు ఉంటాయని తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డి. బ్యూలా మాట్లాడుతూ గతకొన్ని సంవత్సరాలుగా విద్యార్థులను కళాశాలలోనే ప్రాజెక్టు చేయడానికి ప్రోత్సహిస్తూ అధ్యాపకులచే విద్యార్థులకు ప్రాజెక్టు చేయడానికి కావలసిన ట్రైనింగ్ ఇస్తున్నామని, తద్వారా ప్రాజెక్ట్ ఎక్స్పో ద్వారా మంచి ప్రాజెక్టులను విద్యార్థితో ప్రదర్శిస్తున్నామని తెలియజేశారు.అనంతరం మంచి ప్రాజెక్టులు ప్రదర్శించిన విద్యార్థిని విద్యార్థులను ఎంపిక చేసి గెలుపొందిన విద్యార్థులకు అకడమిక్ డైరెక్టర్ నాయుడు ప్రిన్సిపల్ డి. బ్యూలా చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ ఈవెంట్లో అధ్యాపకులు యు.ఎల్.ఎన్.కుమార్, కె.సి. ప్రదీప్, ఏ.శామ్యూల్, బి.వి.రమణ, ఎన్.వాని, బాబూజీ, రాంబాబు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజల నివాస ప్రాంతాలలో నీటి నిల్వలు లేకుండా చూడండి-డిపివొ లావణ్య కుమారి

- పుల్లూరు లో ప్రపంచ మలేరియా దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న డిపివొ





**మైలవరం,ఏప్రిల్ 25 (వార్తాప్రభ) :** ప్రజల నివాస ప్రాంతాలలో నీటి నిల్వలు లేకుండా చూడాలని, దోమల వ్యాప్తిని అరికట్టాలని జిల్లా పంచాయతీరాజ్ అధికారి లావణ్య కుమారి సంబంధిత అధికారులకు సూచించారు.ఫ్రైడే డ్రై డే, ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరిం చుకొని శుక్రవారం మండలంలోని చంద్రాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,పుల్లూరు గ్రామ పంచాయితీ సంయుక్త అధ్వర్యంలో శుక్రవారం మలేరియా నివారణ అవగాహన ర్యాలీ నిర్వహించారు.స్థానిక ఎంపిడివో పి.అనురాధ, చంద్రాల పిహెచ్ సి వైద్య అధికారి గొల్లపల్లి ప్రియాంక గ్రామ సర్పంచ్ కొనకాల నాగమల్లేశ్వరి లతో కలిసి అవగాహన ర్యాలీ ప్రారంభించారు.ఈ సందర్భంగా లావణ్య కుమారి మాట్లాడుతూ మలేరియా, డెంగ్యూ వ్యాధులకు మూలమైన దోమల నిర్మూలనపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించాలని డి పి వొ అన్నారు.ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా జాగ్రత్త వహించాలన్నారు.ఇంటి కిటికీలు, తలుపు లకు దోమతెరలు వాడడం ద్వారా దోమకాటు నుంచి రక్షణ పొందవచ్చని అలాగే తాగి వదిలేసిన కొబ్బరి బొండాలు ,పాత టైర్లు, ఖాళీ డబ్బాలలో నీరు నిలువ ఉండకుండా చూసుకోవాని ర్యాలీలో ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం లో డిప్యూటీ ఎంపిడివో జయప్రకాశ్,గ్రామ పంచాయితీ కార్యదర్శి కె పి వి అంకబాబు,గ్రామ సచివాలయం సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు, ఏ ఎన్ ఎం లు, ఆశా కార్యకర్తలు,గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా 35వ డివిజన్‌లో అవగాహన ర్యాలీ



**విజయవాడ, ఏప్రిల్ 25 (వార్తాప్రభ) :** ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా శుక్రవారం 35వ డివిజన్‌లో మలేరియా వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా కార్పొరేటర్ బలసాని మణెమ్మ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఏ ఎం ఓ హెచ్ డాక్టర్ అన్నపూర్ణ హాజరై మలేరియా వ్యాధి గురించి ప్రజలకు విలువైన సమాచారం అందించారు. ఆమె మాట్లాడుతూ, "మలేరియా అనేది ఆడ అనోఫిలిస్ దోమ కాటు ద్వారా వ్యాపించే వ్యాధి. ఇంటి చుట్టూ నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్త పడాలి. కొబ్బరి బోండాలు, వాడని ప్లాస్టిక్ వస్తువులు, ట్యూబులు, బాటిళ్లు వంటివి నీటితో నిండినట్లయితే దోమలు పెరిగే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఇది అనేక రోగాలకు కారణమవుతుంది" అని హెచ్చరించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మణెమ్మ మాట్లాడుతూ, "మన ఆరోగ్యం మనమే కాపాడుకోవాలి. ఇంట్లో వాడని వస్తువులు, వ్యర్థాలను ఒకచోటే వదిలేయకుండా శుభ్రంగా నిర్వహించాలి. ఇవి మురికి పెరగడానికి, దోమలు పెరగడానికి కారణమవుతాయి. ప్రతి కుటుంబం తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం చాలా అవసరం" అని ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో 35వ డివిజన్ స్పెషల్ ఆఫీసర్ ఆర్. ఒబేస్వరరావు, శానిటరీ ఇన్స్పెక్టర్ ప్రతాప్, వన్ ఎర్త్ వన్ లైఫ్ టెర్రస్ గార్డెన్స్ గ్రూప్ నుండి మద్దిరాల కమలాకరరావు, మలేరియా విభాగ సిబ్బంది, ప్రజా ఆరోగ్య శాఖ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, సచివాలయ సిబ్బంది, స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు. అంతిమంగా, అధికారులు ప్రజలను మలేరియాపై జాగ్రత్తలు పాటించి ఆరోగ్యంగా ఉండాలని పిలుపునిచ్చారు.మలేరియా మనతో అంతం" అనే నినాదంతో కార్యక్రమం ముగిసింది.

# డి ఎస్ సి అర్హత మార్కుల శాతాన్ని తొలగించాలి

- డీఎస్సీ 2025 పరీక్ష అర్హతకి గరిష్ట వయో పరిమితి 47 సం.ల కు పెంచాలి
- డి.ఎస్.సి. దరఖాస్తులో తప్పుల సవరణకు ఎడిట్ ఆప్షన్ కల్పించాలి
- ప్రభుత్వానికి నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ విజ్ఞప్తి

**విజయవాడ, ఏప్రిల్ 25 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో ఉపాధ్యాయ పోస్టులకు అర్హత కలిగిన డిగ్రీలు పూర్తిచేసి టెట్ పరీక్షలో ఉత్తీర్ణత పొందిన ఉద్యోగార్థులకు తత్సమన పరీక్షలో మును పెన్నడూ లేని విధంగా కనిష్ట ఉత్తీర్ణత శాతాన్ని విధించటం వలన రాష్ట్రంలో దాదాపు రెండు లక్ష మంది పైగా నిరుద్యోగులు నష్టపోతున్నారు అనీ డిగ్రీ మరియు ప్రొఫెషనల్ డిగ్రీ టెట్ పూర్తి చేయడానికి గల ముఖ్య ఉద్దేశం ప్రభుత్వ ఉద్యోగులుగా స్థిరపడాలని మాత్రమేనని కానీ డైట్ లేదా బీఈడీ చదవటానికి లేని విద్యార్హత కేవలం ఉపాధ్యాయ పోస్టులలో నియామకానికి మాత్రమే విధించడం వలన అనేకమంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులు నష్టపోయే అవకాశం ఉందని డీఎస్సీ కి గతంలో ఇచ్చిన నోటిఫికేషన్ లో వలే కేవలం సంబంధిత విద్యార్హతల కు సంబంధించి ఉత్తీర్ణత మాత్రమే ప్రాతిపదికగా తీసుకోవాలని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ ని కలిసి విజ్ఞప్తి చేసినట్లు నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కరణం హరికృష్ణ మరియు మాగంటి శ్రీనివాస రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉపాధ్యాయుల నియామక ప్రక్రియ నోటిఫికేషన్ దాదాపు 7 సంవత్సరాల తర్వాత విడుదల చేస్తుందనున 2018 డీఎస్సీ నోటిఫికేషన్ లో ఉన్న గరిష్ట వయోపరిమితి 44 సంవత్సరాల నుండి కనీసం మూడు సంవత్సరాలు అదనంగా జనరల్ కేటగిరీకి వారికి పెంచాలని ,జూలై 2025 నాటికి 47 సం.లు గరిష్ట వయో పరిమితి గా మార్చాలని విజ్ఞప్తి చేశామఉద్యోగులుగా ఉండి ఈ డీఎస్సీ పరీక్ష రాస్తున్న అభ్యర్థులకు రిజర్వేషన్ కేటగిరీ తో పాటు జనరల్ అభ్యర్థులకు వయో పరిమితి సడలించాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. సిస్టం ఎర్రర్స్ వల్ల గాని టైపింగ్ మిస్టేక్ వల్ల గాని అనుకోకుండా ఏవైనా పొరపాట్లు డీఎస్సీ కి దరఖాస్తు చేసేటప్పుడు చేసినట్లయితే వాటిని సవరించడానికి ఎడిట్ ఆప్షన్ ను ఇవ్వాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.

# క్రీస్తు సంగీతంలో నిస్వార్థమైన సేవలందించినందుకే గిన్నిస్ రికార్డ్

- గిన్నిస్ వరల్డ్ రికార్డు తనపై మరింత బాధ్యత పెంచిందని వెల్లడి
- ఎషువ బెత్ హాలెల్ మినిస్ట్రీస్ ఫౌండర్ దండిగి అగస్టిన్ వెల్లడి







**విజయవాడ,ఏప్రిల్ 25 (వార్తాప్రభ) :** వాయిద్యకారులు అనేక మందిని తయారు చేయాలనే లక్ష్యంతో హల్లెల్ మ్యూజిక్ స్కూల్ ను ప్రారంభించినట్లు ఎషువ బెత్ హాలెల్ మినిస్ట్రీస్ ఫౌండర్ తెలిపారు. శుక్రవారం విజయవాడ ఏలూరు రోడ్ లోనే గుణదలం మెట్రోపాలిటన్ చర్చి నందు సంగీతంలో గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించిన సందర్భంగా సంగీతములో ప్రావీణ్యం సాధించిన విద్యార్థులకు ప్రశంస పత్రాలను అందించారు. అనంతరం దండిగి ఆగస్టిన్ మాట్లాడుతూ దాదాపు 18 దేశాల్లో ఉన్న 7,500 మంది విద్యార్థులకు ఉచితంగా సంగీత విద్యను నేర్పించామని అన్నారు. ఆన్లైన్ లో వెయ్యి 90 మంది విద్యార్థులు మ్యూజిక్ ప్లే చేసి, కొన్ని వీడియోలు పంపించడం జరిగిందన్నారు. గిన్నెస్ వారు 1046 మంది విద్యార్థులను గుర్తించి పార్టీసిపెంట్స్ కి, స్కూల్ కు గిన్నిస్ రికార్డు ఇచ్చారని తెలిపారు. విజయవాడ గుణదలలోని హల్లెల్ మ్యూజిక్ స్కూల్ ఈ గిన్నిస్ రికార్డును పొందిందన్నారు. హల్లెల్ మ్యూజిక్ స్కూల్ 2020 డిసెంబర్ ఒకటైన ప్రారంభించామని, ఆన్లైన్ లో మ్యూజిక్ క్లాసులు ఉచితంగా ఇస్తున్నామని చెప్పారు. ఏడు సంవత్సరాల నుంచి 80 సంవత్సరాల వయస్సు ఉన్నవారు ఎవరైనా నేర్చుకోవచ్చని తెలిపారు. ఈ కోర్స్ పూర్తిగా ఉచితమని, ఎటువంటి ఫీజు లేదన్నారు. దాదాపు 18 దేశాల్లో ఉన్న 7,500 మంది విద్యార్థులకు ఉచితంగా సంగీత విద్యను నేర్పించామని తెలిపారు. తమ ఫోన్ నెంబర్ కు సంప్రదిస్తే అందరికి ఉచిత విద్యను అందిస్తామని అన్నారు. విద్యార్థులకు ప్రోత్సాహకంగా ఉండేందుకు అనేక అంతర్జాతీయ అవార్డులు తీసుకున్నామన్నారు. గిన్నీస్ వరల్డ్ రికార్డు కోసం రెండు సంవత్సరాల నుంచి ప్రయత్నించి, మూడో ప్రయత్నంగా దీన్ని సాధించామన్నారు. ఆన్లైన్ లో వెయ్యి 90 మంది విద్యార్థులు కొన్ని ప్లే చేసి, వీడియోలు పంపించడం జరిగిందన్నారు. గిన్నెస్ వారు 1046 మందిని గుర్తించి పార్టీసిపెంట్స్, స్కూల్ కు గిన్నిస్ రికార్డు ఇచ్చారని తెలిపారు. డిసెంబర్ 9 న రిచెర్స్ట స్నింగ్ ఆన్లైన్ లో ఇచ్చారని, భౌతికంగా దీనికి సంబంధించి విజయవాడలో ఈ రికార్డు లు అందజేశారని చెప్పారు. గతంలో కూడా అనేక రికార్డులు సాధించారన్నారు. తన సేవలను గుర్తించి ఇంజినియస్ చాం వరల్డ్ రికార్డు వారు గోల్డెన్ ఐకానిక్ అవార్డును తనకు ప్రత్యేకంగా ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆగస్టిన్ కుటుంబ సభ్యులతో పాటు హల్లెల్ మ్యూజిక్ స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రమాదం జరిగే వరకు పట్టించుకోరా...???



**కంకిపాడు,ఏప్రిల్ 25 (వార్తాప్రభ) :** ప్రమాదం జరిగి ప్రాణాలు పోయి కుటుంబం రోడ్డును పడే వరకు అధికారులు పాలకవర్గం పట్టించుకోరా అని ప్రయాణికులు ఆవేదనతో ప్రశ్నిస్తున్నారు???. వివరాల్లోకి వెళితే మండలంలోని కోలవెన్ను శివారు మాదాసు వారి పాలెం ,గొల్లగూడెం గ్రామాలకు సరిహద్దులో సుమారు రెండు ఎకరాల్లో చాపల చెరువు ఉంది. ఈ చెరువుకు అనుకొని ప్రధాన రహదారి, డొంక రోడ్డుకి రహదారులు ఉన్నాయి ఈ రహదారులు అనుకొని ఉన్న చెరువు కార్నర్ వద్ద కోతకు గురైంది, గొల్లగూడెం గ్రామం నుంచి తూము ద్వారా వచ్చే డ్రైనేజీ వాటర్ కానీ, వ్యర్థాలవలగాని, పశువులు సేద తీరడానికి చెరువులో దిగేటప్పుడు, ఎక్కేటప్పుడు డొంక రోడ్డు, ప్రధాన రహదారి రోడ్డు మార్జిన్లు కొట్టుకుపోయి కోతకు గురి అయ్యాయి. డొంక రోడ్డు రహదారి వెంబడి వేల ఎకరాలు సాగు చేసే రైతులు నిత్యం పొలం పనులకి, ధాన్యం తరలింపుకి డొంక రోడ్డు వెంబడి రావాలి, ప్రధాన రహదారి వెంబడి మాదాసివారిపాలెం, కుందేరు, కోలవెన్ను వివిధ గ్రామాల నుంచి కంకిపాడు, విజయవాడ, వివిధ ప్రాంతాలకు ఉద్యోగము, ఉపాధి, విద్య అవసరాల కోసం ఈ రహదారి వెంబడి రోజు వేల సంఖ్యలో ద్విచక్ర వాహనాలు, కార్లు, ఆటోలు, లారీలు వెళుతుంటాయి మార్జిన్ కోతకు గురవడంతో ఎదురు, ఎదురుగా వచ్చే వాహనాలు తప్పుకునే వెళ్లే అవకాశం లేక, భారీ వాహనాలను క్రాస్ చేసే సమయంలో మార్జిన్ ఉందని వెళ్లి ప్రమాదాలు గురవటం, రాత్రి సమయంలో మార్జిన్ ఉందని వెళ్లిన ద్విచక్ర వాహనదారులు రోజుకి ఒక ద్విచక్ర వాహనదారుడన యాక్సిడెంట్ కి గురై గాయాల పాలవుతున్నారు. కార్లు, ఆటోలు అదుపుతప్పి సందర్భాలు చాలా జరిగాయి. ఇన్ని ప్రమాదాలు జరుగుతుంటే పంచాయతీ పాలకవర్గం, ప్రజాప్రతినిధులు, అధికారులు, చెరువు నిర్వహణ చూసే సొసైటీ వారు రోడ్డుపై వెళ్తున్నప్పుడు కనబడటం లేదా??. ఎందుకు పట్టించుకోవటం లేదని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే, సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని ప్రమాదాల నుంచి కాపాడాలని ప్రయాణికులు విజ్ఞప్తి చేస్తున్నారు.


**దస్తావేజు పోయినది**

విజయవాడ టౌన్, పాయకాపురం, ప్రకాష్‌నగర్, వాటర్‌ట్యాంకు రోడ్డు, డోరు నెం.77-8/1-12 కాపురస్తురాలు మిరియాల శివ గారి భార్య మిరియాల తిరుమలదేవి అనే నేను నా తల్లిగారైన పూల శివకుమారి గారికి చెందిన గుంటూరు జిల్లా, సత్తెనపల్లి సబ్‌రిజిస్ట్రారు కార్యాలయంలో రిజిష్టరు కాబడిన ఒరిజినల్ విక్రయ దస్తావేజు నెం.676/2015గా గల దస్తావేజు మరికొన్ని పేపర్లు కలిగిన బ్యాగ్‌లో ఉంచి మా ఇంట్లో పెట్టగా, లోగడ వచ్చిన బుడమేరు వరదలలో కొట్టుకుపోయినవి. వెంటనే పరిసర ప్రాంతములో వెతకగా ఎక్కడా కనపడలేదు. కావున ఎవరికైనా దస్తావేజు కనపడిన యెడల నాకు తెలియ పరచినచో తగిన పారితోషికం అందజేయబడును. వాటిని ఎవ్వరైనా దుర్వినియోగపరచినచో చట్టప్రకారం చర్యలు తీసుకొందునని, సదరు దస్తావేజును ఎవరికినీ తాకట్టు పెట్టుట గానీ, అన్యాక్రాంతములు చేయుటగానీ జరిగియుండలేదని యిందుమూలముగా తెలియజేయుచున్నాను.

సెల్ నెం.7287092133